LGTV

RNI NO. APBIL/2013/50718

LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy

లోకల్ గైడ్

ద్విభాషా దినపత్రిక

ఎడిటర్: చిలకమర్రి రెంరెడ్డి

www.localguidenews.com

లోకల్ గైడ్ తెలంగాణ www.localguidenews.com

విలేకరులు కావలెను

సరికొత్త హంగులతో నూతన ఒరవడితో వెలువడుతున్న లోకల్ గైడ్ జాతీయ తెలుగు దినపత్రికలో పని చేయుటకు తెలంగాణ మరియు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో జిల్లా ఇన్చార్జీలు, స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గాల ఆర్సీలు,మరియుమండలాల వారిగా రిపోర్టర్లు కావలెను.

ADVERTISEMENT మేనేజర్లు కావలెను అనుభవము ఉన్నవారికి ప్రాధాన్యత ఇవ్వబడును సంప్రదించండి

8977761499/9110308094

ప్రచురణ : , తెలంగాణ | సంపుటి 13, | సంచిక ,291 | పేజీలు -12 | ఆదివారం - 15 - నవంబర్ - 2026 | వెల రూ.2/-



ఏపీకి 303 ప్రాజెక్టులు.. రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

- విశాఖలో రెండు రోజుల పాటు ఘనంగా జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు
- రాష్ట్రానికి భారీ స్థాయిలో పెట్టుబడులు
- కేవలం ఐదు రోజుల్లో 13 లైసెన్సులతో అనుమతులు ఇచ్చే విధానం అమలు
- పెట్టుబడుల సంరక్షణ కోసం ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్ తీసుకువస్తామన్న సీఎం

తిరుమలలో భక్తుల రద్దీ.. ఒక్కరోజే రూ.4.92 కోట్ల హుండీ ఆదాయం

2లో





ఓట్లు తీసేసి ఎన్నికలు జరిపితే అవి ఎన్నికలు అవుతాయా?

ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం గొప్పది, పెద్దది

ప్రజాస్వామ్య స్ట్రక్చర్ కూలిపోతోందని ఆందోళన వ్యక్తం

★ లోక్‌సభ ఎన్నికల్లో ఏం జరిగిందో మహారాష్ట్ర ఎన్నికల్లో అదే జరిగింది

★ భారత ప్రజాస్వామ్యంపై నాకు నమ్మకం ఉంది

★ ప్రతిపక్షంగా పోరాడడానికి కనీస మద్దతు ఉండడం లేదు

హైదరాబాద్: ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం గొప్పది, పెద్దది అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే, ప్రజాస్వామ్య స్ట్రక్చర్ కూలిపోతోందని ఆందోళన వ్యక్తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ మిగతా 2 లో



అమరావతి మెగా రైల్వేస్టేషన్

రూట్ ఖరారు

కృష్ణా నదిపై 4.5 కిలోమీటర్ల మేర


భారీ ఐకానిక్ వంతెన



- . గంటకు 160 కి.మీ వేగంతో వెళ్లేలా ట్రాక్!
- తాడికొండ సమీపంలో అమరావతి ప్రధాన రైల్వే స్టేషన్
- కొప్పర్రవూరు వద్ద 230 ఎకరాల్లో భారీ రైల్వే టెర్మినల్
- ఎర్రుపాలెం నుంచి నంబూరు వరకు 58.1 కిలోమీటర్ల మేర కొత్త రైల్వే లైన్

అమరావతి: ఆంధ్రప్రదేశ్ రాజధాని అమరావతికి రైల్వే కనెక్టివిటీ కల్పించే ప్రతిష్ఠాత్మక ప్రాజెక్టులో కీలక ముందడుగు పడింది. అమరావతి మీదుగా వెళ్లే రైల్వే లైన్ రూట్, రాజధాని ప్రధాన రైల్వే స్టేషన్ ఏర్పాటు చేసే ప్రదేశం, భారీ టెర్మినల్ ప్రాంతాన్ని రైల్వే శాఖ దాదాపు ఖరారు మిగతా 2 లో

ఎన్విడియా తదుపరి సీఈఓగా ఆర్మ్ అధినేత రెనే హాస్?



- వివాదాల కారణంగా ఎన్విడియా సీఈఓ జెన్సన్ హువాంగ్ ఆకస్మిక రాజీనామా
- కొత్త సీఈఓ కోసం అన్వేషణ..
- ఆర్మ్ సీఈఓ రెనే హాస్‌ను సంప్రదించిన ఎన్విడియా బోర్డు
- హువాంగ్‌ను తిరిగి నియమించాలని కంపెనీలో ఉద్యోగుల నుంచి పెరుగుతున్న డిమాండ్

2లో

అభివృద్ధి పనుల విషయంలో కేంద్రంతో కలిసి పనిచేస్తాం రాజకీయాల్లో పోటీ.. అభివృద్ధిలో సహకారం

మోదీతో సాన్నిహిత్యంపై డీకే శివకుమార్




- మోదీతో తనకు సత్సంబంధాలు ఉన్నాయంటూ జరుగుతున్న చర్చలపై స్పందన
- రాజకీయాలను, అభివృద్ధిని వేర్వేరుగా చూడాలని వ్యాఖ్య

2లో

గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

- ఇచ్చిన మాట ప్రకారం గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ చట్టాన్ని ప్రజలకు అంకితం చేశాం
- గిగ్ వర్కర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు లభిస్తుంది
- సామాజిక కార్యకర్త నిఖిల్ డే గారు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఎంతో సహకారం అందించారు





హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారితో కలిసి ఆవిష్కరించారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల నమోదుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ మిగతా 2 లో

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే: బండి సంజయ్

- గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామనడం పెద్ద జోక్ అంటూ బండి సంజయ్ ఎద్దేవా
- కాంగ్రెస్ ప్రకటించిన 6 గ్యారంటీలు గాలి మూటలుగా మిగిలిపోయాయని విమర్శ



2లో



గిగ్ వర్కర్లకు అండగా ఉంటాం..

ప్రతి డెలివరీపై 1 శాతం నగదు జమ

తెలంగాణ గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరించిన రాహుల్ గాంధీ

హైదరాబాద్: గిగ్ వర్కర్ల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా, వారి హక్కులు, సంక్షేమానికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

కంపెనీలకే అనుకూలంగా కేంద్ర విధానాలు

గిగ్ వర్కర్లకు సంబంధించిన సమగ్ర సమాచారం ఇప్పటివరకు అందుబాటులో లేదని, తమ శ్రమకు మిగతా 2 లో

- ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని కార్మికుల ఖాతాల్లో జమ చేస్తామని వెల్లడి
- రూ.5 లక్షల ప్రమాద బీమా, పింఛన్, సామాజిక భద్రత కల్పిస్తామని హామీ
- పని, ఆదాయ వివరాలు మొబైల్ ఫోన్లలో అందుబాటులో ఉంటాయని వెల్లడి



తెలంగాణ గిగ్ వర్కర్లకు గుడ్‌న్యూస్.. రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం

సంక్షేమ పథకాన్ని రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి కలిసి ప్రారంభం

ఈ పథకం కింద రూ.5 లక్షల జీవిత బీమా

రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ.10 లక్షల వరకు ఉచిత వైద్యం

హైదరాబాద్‌లో జరిగిన సభకు ముందు గిగ్ వర్కర్ల భారీ బైక్ ర్యాలీ

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు

- దేశంలో ప్రజాస్వామ్యం లేకపోతే రాహుల్ పాదయాత్ర ఎలా సాధ్యమైందన్న ఈటల
- ఎన్నికల మేనిఫెస్టో హామీలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం విస్మరించిందని విమర్శ
- రైతుల రుణమాఫీ, విద్యార్థుల ఫీజు రీయింబర్స్‌మెంట్‌ను తక్షణమే అమలు చేయాలని డిమాండ్

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మిగతా 2 లో

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రమౌళి రంగిశెట్టి
www.localguidenews.com

ఏపీకి 303 ప్రాజెక్టులు.. రూ.9.89 లక్షల కోట్ల పెట్టుబడులు

అమరావతి: విశాఖపట్నంలో రెండు రోజుల పాటు జరిగిన 31వ సీఐఐ భాగస్వామ్య సదస్సు-2026 విజయవంతంగా ముగిసింది. ఈ సదస్సు ద్వారా ఆంధ్రప్రదేశ్‌కు మొత్తం 303 ప్రాజెక్టుల ద్వారా రూ.9.89 లక్షల కోట్ల విలువైన పెట్టుబడుల ప్రతిపాదనలు వచ్చినట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు వెల్లడించారు. సదస్సు ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న సీఎం మాట్లాడుతూ, కేవలం పెట్టుబడులను ఆకర్షించడమే కాకుండా, వాటిని నిర్దేశిత గడువులోగా గ్రౌండింగ్ చేసి వాస్తవ రూపంలోకి తీసుకురావడమే తమ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని స్పష్టం చేశారు. పరిశ్రమలకు త్వరితగతిన అనుమతులు ఇచ్చేందుకు 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానాన్ని పకడ్బందీగా అమలు చేస్తున్నామని ముఖ్యమంత్రి తెలిపారు. ఇందులో భాగంగా నాలా చట్టాన్ని రద్దు చేశామని, కేవలం 13 లైసెన్సులతో ఐదు రోజుల్లోనే అన్ని అనుమతులు మంజూరు చేసే వ్యవస్థను అందుబాటులోకి తెచ్చామని వివరించారు. పరిశ్రమలకు ఇచ్చే ప్రోత్సాహకాల కోసం ప్రవేశపెట్టిన ఎస్క్రో ఖాతా విధానం దేశంలోనే ట్రెండ్ సెట్టర్‌గా నిలుస్తుందన్నారు. పెట్టుబడులకు చట్టబద్ధమైన భద్రత కల్పించేందుకు త్వరలోనే 'ఇన్వెస్ట్‌మెంట్ ప్రొటెక్షన్ యాక్ట్'ను తీసుకువస్తున్నామని ప్రకటించారు. ఈ సదస్సులో భాగంగా రిలయన్స్ సంస్థ రూ.2.43 లక్షల కోట్ల పెట్టుబడులకు ఒప్పందం చేసుకోగా, కియా సంస్థ అదనంగా 2 లక్షల కార్ల తయారీ కోసం రూ.18,878 కోట్ల విస్తరణ ప్రణాళికతో ముందుకు వచ్చిందని సీఎం పేర్కొన్నారు. భవిష్యత్తు సాంకేతికతను అందిపుచ్చుకోవడంలో భాగంగా రాష్ట్రంలో 'వన్ ఫ్యామిలీ వన్ ఏఐ' విధానాన్ని అమలు చేస్తామని ముఖ్యమంత్రి చెప్పారు. గ్రీన్ ఎనర్జీ రంగంలో దేశం 500 గిగావాట్ల లక్ష్యాన్ని నిర్దేశించుకోగా, ఒక్క ఆంధ్రప్రదేశ్‌లోనే 160 గిగావాట్ల ఉత్పత్తిని లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. అలాగే పేదరిక నిర్మూలనకు 'పీ4' విధానం ద్వారా ఇప్పటికే లక్ష మంది మార్గదర్శులు 11 లక్షల కుటుంబాలను దత్తత తీసుకున్నారని వివరించారు. దక్షిణాది రాష్ట్రాల్లో నీటి సమస్యల పరిష్కారానికి గోదావరి-కావేరి నదుల అనుసంధానమే సరైన మార్గమని, ప్రాంతీయ విభేదాలు వీడి అందరూ కలిసికట్టుగా ముందుకు సాగాలని చంద్రబాబు పిలుపునిచ్చారు.

గిగ్ వర్కర్ల సమస్యలను పరిష్కరిస్తాం

హైదరాబాద్: తెలంగాణ రాష్ట్రంలో గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ విధానాన్ని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి లోక్‌సభ ప్రతిపక్ష నాయకుడు రాహుల్ గాంధీ గారితో కలిసి ఆవిష్కరించారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల నమోదుకు ఆన్‌లైన్ విధానాన్ని ప్రారంభించారు. దేశ తొలి ప్రధానమంత్రి పండిత్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా హైదరాబాద్ హైటెక్ సిటీ సమీపంలోని జయభేరీ గ్రౌండ్స్‌లో ఏర్పాటు చేసిన సభా వేదిక నుంచి గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్ల సంక్షేమానికి సంబంధించిన చట్టాన్ని అంకితం చేశారు. తెలంగాణ ప్లాట్‌ఫామ్ బేస్డ్ గిగ్ వర్కర్స్ నిబంధనల పుస్తకాన్ని ఆవిష్కరించారు. కార్యక్రమం ప్రారంభంలో దేశ తొలి ప్రధానమంత్రి జవహర్‌లాల్ నెహ్రూ గారి జయంతిని పురస్కరించుకుని ఆ మహనీయుని చిత్రపటానికి పుష్పాంజలి ఘటించారు. అంతకుముందు శిల్పారామం నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు చేపట్టిన భారీ బైక్ ర్యాలీలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి గారు, లోక్‌సభ విపక్ష నేత రాహుల్ గాంధీ గారితో కలిసి పాల్గొన్నారు. ప్లాట్‌ఫామ్ కార్యకర్తల బైకులపై రేవంత్ రెడ్డి గారు, రాహుల్ గాంధీ గారు, పలువురు మంత్రులు, గిగ్ వర్కర్లతో కలిసి బైక్ ర్యాలీగా జయభేరీ గ్రౌండ్స్‌కు చేరుకున్నారు. ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, ఇచ్చిన మాట ప్రకారం నెహ్రూ గారి జన్మదినం రోజున గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ చట్టాన్ని ప్రజలకు అంకితం చేశామని చెప్పారు. ఈ చట్టం నేటి నుంచి అమలులోకి వస్తుందన్నారు. ఈ చట్టం వల్ల ప్రతి గిగ్ వర్కర్‌కు రూ. 5 లక్షల జీవిత బీమా సౌకర్యం లభిస్తుందని, ఆరోగ్య భద్రత కోసం రాజీవ్ ఆరోగ్యశ్రీ ద్వారా రూ. 10 లక్షల ఆరోగ్య బీమా సౌకర్యం కల్పిస్తున్నట్లు తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం ప్రత్యేకంగా బోర్డు ఏర్పాటు చేయడమే కాకుండా వర్కర్లకు ప్రత్యేకంగా గుర్తింపు కార్డు లభిస్తుందని చెప్పారు. గిగ్, ప్లాట్‌ఫామ్ వర్కర్స్ కోసం చట్టం రూపొందించడానికి ఐఐటీ లాంటి సంస్థలతో పాటు సామాజిక కార్యకర్త నిఖిల్ డే గారు ఎలాంటి ప్రతిఫలం ఆశించకుండా ఎంతో సహకారం అందించారని చెప్పారు. గిగ్ వర్కర్ల నాయకులు, నిపుణులతో అనేక సంప్రదింపులు జరిపిన తర్వాత ఈ చట్టం రూపొందించామని తెలిపారు. గిగ్ వర్కర్ల సంక్షేమం కోసం తెలంగాణ ప్రభుత్వం అన్ని విధాలుగా సహకరిస్తుందని ముఖ్యమంత్రి భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క , మంత్రులు దామోదర రాజనర్సింహ, కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొన్నం ప్రభాకర్ , పొంగులేటి శ్రీనివాస రెడ్డి , వివేక్ వెంకటస్వామి, పలువురు ఎంపీలు, ఎమ్మెల్సీలు, ఎమ్మెల్యేలు, అధికారులు, గిగ్ అండ్ ప్లాట్‌ఫామ్ వర్కర్లు పాల్గొన్నారు.

ఓట్లు తీసేసి ఎన్నికలు జరిపితే అవి ఎన్నికలు అవుతాయా?: రాహుల్

హైదరాబాద్: ప్రపంచంలోనే భారత ప్రజాస్వామ్యం గొప్పది, పెద్దది అని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ అన్నారు. అయితే, ప్రజాస్వామ్య స్ట్రక్చర్ కూలిపోతోందని ఆందోళన వ్య??తం చేశారు. హైదరాబాద్‌లో నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్‌లో రాహుల్ గాంధీ పాల్గొని మాట్లాడారు. "ఓట్లు తినేసి ఎన్నిక జరిపితే అవి ఎన్నికలు అవుతాయా? లోక్‌సభ ఎన్నికల్లో ఏం జరిగిందో మహారాష్ట్ర ఎన్నిక?ల్లో అదే జరిగింది. భారత ?ప్రజాస్వామ్యంపై నాకు నమ్మకం ఉంది. ప్రతిపక్షంగా పోరాడడానికి కనీస మద్దతు ఉండడం లేదు. చాలా వ్యవస్థలు పాసిస్ట్ శక్తుల చేతుల్లోకి వెళ్లాయి. దేశంలో లిక్విడిటీ కారణంగానే ప్రజాస్వామ్యం భ్రష్టుపట్టింది. కన్యాకుమారి నుంచి కశ్మీర్ వరకు పాదయాత్రలో ?ప్రజలతో కలిసి, మాట్లాడాను. ప్రజలు చెప్పేది వినడమే కాదు.. మమ్మల్ని మేం తెలుసుకున్నాం. ఓట్లు తీసేసి ఎన్నికలు జరిపితే అవి ఎన్నికలు అవుతాయా?" అని రాహుల్ గాంధీ విమర్శించారు. వ్యాపార సంస్థల అధిపతులుగా, విద్యారంగంలోనూ అన్నీ తమకే తెలుసన్నట్లు వ్యవహరించే వ్యక్తులు కనిపిస్తారని రాహుల్ గాంధీ అన్నారు. రాజకీయాల్లో అలాంటి వారిని ఫాసిస్టులుగా పిలుస్తామని చెప్పారు. "ఫాసిస్టులు సాధారణంగా గట్టిగా అరుస్తుంటారు. కేకలు వేస్తారు. అరుస్తూ ఉంటారు కానీ, ఇతరులు చెప్పేది వినరు. మెజారిటీ ప్రజలు వింటారు, విషయాలను శ్రద్ధగా గమనిస్తారు, వినయంగా ఉంటారు. అందుకే ఫాసిస్టుల గొంతు ఎక్కువగా వినిపిస్తుంది. వ్యవస్థలు కుప్పకూలినప్పుడు చరిత్రలో ఫాసిస్టులు తెరపైకి వస్తుంటారు. గత దశాబ్ద కాలంగా ఫాసిస్టులు స్వేచ్ఛగా చెలరేగిపోతూ, ఎగిరిపడుతూ, అరుస్తూ, కేకలు వేస్తూ ఉన్నారు" అని రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు.

2014లో ప్రజాస్వామ్యం ధ్వంసమైంది

దేశంలో 2014లో పూర్తిగా కొత్త తరహా ఎన్నికలను చూశామని రాహుల్ గాంధీ చెప్పారు. "ఇంతకుముందెన్నడూ చూడని విధంగా ఆ ఎన్నికలు జరిగాయి. రాజకీయ వ్యవస్థలోకి లక్షలాది, కోట్లాది డాలర్ల డబ్బు ప్రవహించింది. స్వల్ప తేడాలతో జరిగే ఎన్నికల్లో సంకీర్ణ ప్రభుత్వాలు ఏర్పడేందుకు ఉపయోగపడిన ఎన్నికల వ్యవస్థ ఒక్కసారిగా తలకిందులైంది. ఈ పరిణామంతో ప్రతిపక్షం దిగ్భ్రాంతికి గురైందని చెప్పకపోతే అది అబద్ధమే అవుతుంది. దశాబ్ద కాలంగా భారత రాజకీయాల్లో ఈ సంక్షోభం కొనసాగింది. ఆ తర్వాత ఒక్కసారిగా అసలు ఏం జరుగుతుందో మాకు అర్థమైంది. ఏం జరిగిందో మేం గుర్తించాం. 2014లో భారతదేశంలో ప్రజాస్వామ్యం ధ్వంసమైందని ఎలాంటి సందేహానికీ తావులేకుండా నిరూపించాం" అని రాహుల్ గాంధీ అన్నారు.

ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి ఉరితాడు బిగించింది మీరే

అమరావతి: టీడీపీ కూటమి ప్రభుత్వం ఫీజు రీయింబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయకపోవడం వల్ల చిత్తూరులోని ప్రైవేటు కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నం చేసిన ఘటనపై వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ పరిస్థితికి సీఎం చంద్రబాబు, విద్యా శాఖ మంత్రి లోకేశ్ వైఖరే కారణమని ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబు, లోకేశ్‌లు ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి ఉరితాడు బిగించారని, అది ఇప్పుడు అమాయక విద్యార్థుల ప్రాణం మీదకు వస్తోందని ఆవేదన వ్యక్తం చేశారు.

పేద పిల్లల చదువులతో, భవిష్యత్తుతో, చివరకు వారి ప్రాణాలతో ఆడుకునే హక్కు మీకెవరిచ్చారు? అంటూ సీఎం చంద్రబాబును ప్రశ్నించారు. విద్యార్థి ని ఆత్మహత్యాయత్నాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మానాలని హితవు పలికారు. విద్యా దీవెన, వసతి దీవెన కింద బాకీ పడిన రూ.9,600 కోట్లను తక్షణమే చెల్లించాలని చంద్రబాబును డిమాండ్ చేశారు. ఈ మేరకు శుక్రవారం ఆయన సామాజిక మాధ్యమం 'ఎక్స్'లో పోస్టు చేశారు. ఆ పోస్టులో వైఎస్ జగన్ ఏమన్నారంటే..

ఇంత దుర్మార్గమైన పాలన ఎప్పుడూ చూడలేదు

'నారా చంద్రబాబునాయుడు గారూ.. చిత్తూరులోని ప్రైవేట్ ఇంజినీరింగ్ కాలేజీలో విద్యార్థిని ఆత్మహత్యాయత్నానికి మీరు, ప్రస్తుత విద్యాశాఖ మంత్రి, మీ సుపుత్రుడు లోకేశ్ కారణం కాదా? ఫీజు రీయింబర్స్‌మెంట్ పథకానికి మీరిద్దరూ మీ చేతులతో ఉరితాడు బిగిస్తే, అదే ఉరితాడు ఇప్పుడు అమాయక విద్యార్థుల ప్రాణాల మీదకు వస్తోంది. ఈ దారుణమైన పరిస్థితికి ముమ్మాటికీ మీరే బాధ్యులు. ప్రభుత్వం ఫీజులు కట్టక పోవడంతో తమకు ఈ దుస్థితి వచ్చిందని, ఇదే కాలేజీలో గతంలో కూడా విద్యార్థులు ఆత్మహత్యలకు పాల్పడ్డారంటూ విద్యార్థులు రోడ్డెక్కి తమ ఆవేదనను, ఆగ్రహాన్ని వెళ్లగక్కినా అసలు ఏమీ పట్టనట్టే ఉన్నారు. పైగా టాపిక్ డైవర్ట్ చేసే ప్రయత్నం కూడా చేస్తున్నారు. మీరు, మీ కుమారుడు బాధ్యతలను పూర్తిగా వదిలేయడం అత్యంత దారుణం. ఇంత దుర్మార్గమైన పాలన గతంలో ఎప్పుడూ చూడలేదు.

పేద పిల్లల ప్రాణాలతో ఆడుకునే హక్కు మీకెవరిచ్చారు?

పేదవాళ్లకు గొప్ప చదువులే లక్ష్యంగా అమ్మ ఒడి నుంచి విద్యా దీవెన, వసతి దీవెన పథకాలతో దేశంలో ఎక్కడా లేని విధంగా గొప్పగా మేం ప్రారంభించి అమలు చేస్తే, మీరు అధికారంలోకి వచ్చిన తొలి క్షణం నుంచే పేదలను ఉన్నత చదువులకు దూరం చేసే కుట్రలో భాగంగా, ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన పథకాలను నిర్వీర్యం చేశారు. బంగారం లాంటి పేద పిల్లల భవిష్యత్తును నాశనం చేసి, వారి చదువుల ఉసురు పోసుకుంటున్నారు. ఈ విద్యా సంవత్సరం చివరి వరకు చూసుకుంటే 13 త్రైమాసికాలకుగాను, ప్రతి త్రైమాసికానికి రూ.700 కోట్ల చొప్పున విద్యా దీవెన కింద ఇవ్వాల్సిన మొత్తం రూ.9,100 కోట్లు.

ఇది కాకుండా 2024 ఏప్రిల్, 2025 ఏప్రిల్, 2026 ఏప్రిల్‌కు గానూ ఒక్కో ఏడాదికి రూ.1,100 కోట్ల చొప్పున మూడేళ్లకు ఇవ్వాల్సిన వసతి దీవెన బకాయిలు రూ.3,300 కోట్లు. మొత్తంగా ఈ రెండు పథకాలకు ఖర్చు చేయాల్సింది రూ.12,400 కోట్లు. అయితే ఇప్పటి వరకు ఇచ్చింది ఎంత అని చూస్తే, ఒకసారి రూ.1,700 కోట్లు, ఒకసారి రూ.1,100 కోట్లు. ఇంకా రూ.9,600 కోట్లకుపైగా బాకీ. ఇంత బకాయిలు పెడితే ఇక పేద పిల్లలకు భరోసా ఎక్కడిది? వాళ్లు ఎలా చదువుకోవాలి? వారి చదువులతో, భవిష్యత్తుతో, చివరకు వారి ప్రాణాలతో ఆడుకునే హక్కు మీకెవరిచ్చారు చంద్రబాబు గారూ?

తక్షణమే బకాయిలు చెల్లించాలి

ప్రభుత్వం ఫీజులు చెల్లించక పోవడంతో కాలేజీ యాజమాన్యాలు ఆ భారాన్ని పిల్లలు, వారి తల్లిదండ్రుల మీద మోపుతున్నాయి. తమ ఫీజులను వసూలు చేయడానికి, విద్యార్థులపై ఒత్తిడితెచ్చి, ఫీజులు కట్టకపోతే పరీక్షలు రాయనివ్వమని, సర్టిఫికెట్లు ఇవ్వమని చెబుతున్నాయి. ఇలాంటి పరిస్థితుల్లో చదువులు కొనసాగించలేక కొందరు పనులకు వెళ్తుంటే, ఈ ఒత్తిళ్లు భరించలేక ఇలా ఆత్మహత్యాయత్నానికి పాల్పడుతున్న వారు ఇంకొందరు.

చంద్రబాబు గారూ.. విద్యా శాఖను సర్వం భ్రష్ట పట్టించిన మీ సుపుత్రుడిని వెంటనే బాధ్యతల నుంచి తప్పించండి. ఫీజు రీయింబర్స్‌మెంట్, వసతి దీవెన బకాయిలను తక్షణమే చెల్లించాలి. కాలేజీల్లో విద్యార్థులపై ఒత్తిళ్లను వెంటనే ఆపాలి. విద్యార్థి ఆత్మహత్యాయత్నాన్ని తప్పుదోవ పట్టించే ప్రయత్నాలు మాని, విద్యా దీవెన, వసతి దీవెన బకాయిలు వెంటనే చెల్లించాలి' అని వైఎస్ జగన్ డిమాండ్ చేశారు.

రాహుల్ గాంధీ హామీలన్నీ గాలి మాటలే

హైదరాబాద్: హైదరాబాద్‌లో కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ ప్రకటించిన గిగ్ వర్కర్ల సంక్షేమ పథకంపై కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ తీవ్రస్థాయిలో ధ్వజమెత్తారు. రాహుల్ గాంధీ నోట పలికేవన్నీ గాలి మాటలేనని ఆయన విమర్శించారు. గిగ్ వర్కర్లకు ఆరోగ్య భద్రత కల్పిస్తామని రాహుల్ గాంధీ చెప్పడం పెద్ద జోక్ అని ఎద్దేవా చేశారు. శనివారం హైదరాబాద్‌లో మీడియాతో మాట్లాడిన బండి సంజయ్, కాంగ్రెస్ పార్టీ తీరుపై నిప్పులు చెరిగారు. ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన 6 గ్యారంటీలు ఇప్పటివరకు గాలి మూటలుగానే మిగిలిపోయిన మాట వాస్తవం కాదా? అని బండి సంజయ్ ప్రశ్నించారు. గతంలో కాంగ్రెస్ ఇచ్చిన వరంగల్, కామారెడ్డి డిక్లరేషన్‌ల అమలు ఏమైందో ప్రజలకు సమాధానం చెప్పాలని డిమాండ్ చేశారు. గత హామీలను నెరవేర్చకుండా పక్కనపెట్టేసి, ఇప్పుడు కొత్తగా మరో హామీ ఇవ్వడం ప్రజలను తప్పుదోవ పట్టించడమేనని ఆరోపించారు. రాష్ట్రంలో ఇప్పటికే ఉన్న ఆరోగ్యశ్రీ పథకానికి నిధులు సరిగ్గా కేటాయించకుండా నిర్లక్ష్యం చేస్తున్నారని బండి సంజయ్ ఆరోపించారు. ప్రభుత్వ, కాంట్రాక్ట్, ఔట్‌సోర్సింగ్ ఉద్యోగులతో పాటు జర్నలిస్టులకు ఇచ్చిన హెల్త్ కార్డులు కూడా ఆసుఎ త్రులలో సరిగ్గా పనిచేయడం లేదని ఆయన గుర్తుచేశారు. ఉన్న పథకాలకే దిక్కులేకుండా చేసి, కొత్తగా గిగ్ వర్కర్లకు బీమా, ఆరోగ్య భద్రత కల్పిస్తామంటే ఎవరూ నమ్మే పరిస్థితుల్లో లేరని సంజయ్ స్పష్టం చేశారు.

కాకినాడ మేయర్ పీఠంపై ఉత్కంఠ.. వైసీపీ అభ్యర్థి ఖరారు.. కూటమిలో కసరత్తు!

అమరావతి: రాష్ట్రంలో స్థానిక ఎన్నికల సందడి కొనసాగుతుండగా, అందరి దృష్టి ఇప్పుడు కాకినాడ కార్పొరేషన్‌పై కేంద్రీకృతమైంది. ఈ నెల 26న పోలింగ్ జరగనున్న ఈ ఎన్నికలు అధికార, ప్రతిపక్షాలకు ప్రతిష్ఠాత్మకంగా మారాయి. ఓవైపు వైసీపీ వ్యూహాత్మకంగా తమ మేయర్ అభ్యర్థిని ప్రకటించి ప్రచారంలోకి దూకాలని చూస్తుండగా, మరోవైపు కూటమిలో భాగమైన జనసేన పార్టీలో అభ్యర్థి ఎంపికపై తీవ్ర కసరత్తు జరుగుతోంది. ఈ పరిణామాలు కాకినాడ రాజకీయాల్లో తీవ్ర ఉత్కంఠను రేపుతున్నాయి. కాకినాడ మేయర్ పీఠాన్ని ఎలాగైనా కైవసం చేసుకోవాలని లక్ష్యంగా పెట్టుకున్న వైసీపీ, ఆ దిశగా వేగంగా పావులు కదిపింది. నగరానికి చెందిన ప్రముఖ వైద్య నిపుణుడు డాక్టర్ కాద వెంకటరమణ తన కుటుంబంతో సహా మాజీ ముఖ్యమంత్రి జగన్ సమక్షంలో పార్టీలో చేరారు. ఇదే అదనుగా, ఆయన కుటుంబానికి చెందిన కాద సత్యశ్రీని కాకినాడ వైసీపీ మేయర్ అభ్యర్థిగా జగన్ ప్రకటించారు. నగరంలో మంచి పేరున్న వైద్యుల కుటుంబం కావడం, సామాజిక సమీకరణాల్లో భాగంగా బలమైన శెట్టి బలిజ వర్గానికి చెందిన వ్యక్తికి అవకాశం ఇవ్వడంతో వైసీపీ కొత్త రాజకీయ లెక్కలకు తెరతీసింది. దీంతో వార్డు అభ్యర్థులు కూడా నామినేషన్లకు సిద్ధమవుతున్నారు. మరోవైపు, కూటమి పొత్తుల్లో భాగంగా కాకినాడ మేయర్ స్థానం జనసేన పార్టీకి దక్కింది. అయితే, పార్టీ నుంచి ఎవరు బరిలోకి దిగుతారనే దానిపై ఇంకా స్పష్టత రాలేదు. ప్రస్తుతం జనసేన తరపున గుత్తుల వెంకట శుభ, చొల్లంగి సుబ్బలక్ష్మి, కడలి ఈశ్వరి పేర్లు ప్రధానంగా వినిపిస్తున్నాయి. అయితే, కాకినాడ మేయర్ పదవిని తీసుకోవాలా? లేక దానికి బదులుగా తూర్పు గోదావరి జిల్లా పరిషత్ చైర్మన్ పదవికి మారాలా? అనే దానిపై జనసేన పార్టీలో అంతర్గతంగా చర్చ జరుగుతున్నట్లు సమాచారం. కాకినాడను తమ కంచుకోటగా భావించే జనసేన, ఈ ఎన్నికల్లో గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తోంది. తొలి విడత మున్సిపల్ ఎన్నికల్లో కూటమి ప్రభంజనం సృష్టించిన నేపథ్యంలో, కాకినాడ కార్పొరేషన్‌ను గెలవడం వైసీపీకి అత్యంత కీలకంగా మారింది. అదే సమయంలో తమ పట్టు నిలుపుకోవాలని కూటమి భావిస్తోంది. ఇటీవల కార్పొరేషన్‌లో విలీనమైన ఆరు కొత్త పంచాయతీల ఓటర్లు ఈ ఎన్నికల్లో నిర్ణయాత్మక పాత్ర పోషించనున్నారు. ఈ నేపథ్యంలో ఇరుపక్షాల వ్యూహ ప్రతివ్యూహాలతో కాకినాడ మేయర్ ఎన్నికల పోరు రసవత్తరంగా మారింది.

గిగ్ వర్కర్లకు అండగా ఉంటాం..

ప్రతి డెలివరీపై 1 శాతం నగదు జమ: రాహుల్ గాంధీ

హైదరాబాద్: గిగ్ వర్కర్ల శ్రమకు తగిన ప్రతిఫలం దక్కేలా, వారి హక్కులు, సంక్షేమానికి భరోసా కల్పించడమే కాంగ్రెస్ పార్టీ లక్ష్యమని లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ తెలిపారు. ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని కార్మికుల బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా కొత్త విధానాన్ని తీసుకొచ్చామని వెల్లడించారు. హైదరాబాద్‌లో సీఎం రేవంత్ రెడ్డితో కలిసి తెలంగాణ గిగ్ వర్కర్స్ పాలసీని ఆవిష్కరించిన సందర్భంగా ఆయన మాట్లాడారు.

కంపెనీలకే అనుకూలంగా కేంద్ర విధానాలు

గిగ్ వర్కర్లకు సంబంధించిన సమగ్ర సమాచారం ఇప్పటివరకు అందుబాటులో లేదని, తమ శ్రమకు ఎంత ప్రతిఫలం వస్తోందనే విషయంలోనూ స్పష్టత లేదని రాహుల్ గాంధీ అన్నారు. గతంలో వారి సంక్షేమంపై జరిగిన సమావేశంలో ఇచ్చిన హామీని ఇప్పుడు నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. కేంద్ర ప్రభుత్వ విధానాలు కంపెనీలకు మాత్రమే ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని విమర్శించారు. గిగ్ వర్కర్లను మోదీ ప్రభుత్వం, ఆర్ఎస్ఎస్ వెట్టిచాకిరీ కార్మికులుగా మార్చాలని చూస్తున్నాయని ఆరోపించారు. వారిని బానిసలుగా మార్చి దోపిడీ చేయాలనుకుంటే సహించేది లేదని స్పష్టం చేశారు. కార్మికులను సేవకులుగా కాకుండా అభివృద్ధిలో భాగస్వాములుగా తీర్చిదిద్దుతామని చెప్పారు.

ఫోన్‌లోనే పని, ఆదాయ వివరాలు

గిగ్ వర్కర్లకు రక్షణ కల్పించడమే కొత్త చట్టం ప్రధాన ఉద్దేశమని రాహుల్ తెలిపారు. ప్రతి డెలివరీకి సంబంధించిన వివరాలు, చేసిన శ్రమ, దానికి లభించే ప్రతిఫలం నేరుగా వారి మొబైల్ ఫోన్లలోనే అందుబాటులో ఉంటాయని చెప్పారు. గిగ్ వర్కర్ల సౌకర్యార్థం వైజ్ వసతితో ప్రత్యేక విశ్రాంతి భవనాలు ఏర్పాటు చేస్తున్నట్లు వెల్లడించారు.

ప్రమాదాలు, తీవ్రమైన అనారోగ్య సమస్యలు ఎదురైనప్పుడు గిగ్ వర్కర్లు ఆర్థికంగా తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని రాహుల్ గాంధీ అన్నారు. ఈ పరిస్థితిని అధిగమించేందుకు కొత్త చట్టం ద్వారా రూ.5 లక్షల ప్రమాద బీమా కల్పిస్తున్నట్లు తెలిపారు. పింఛన్, సామాజిక భద్రత, పొదుపు కోసం ప్రత్యేక చర్యలు తీసుకున్నామని చెప్పారు. ప్రతి డెలివరీపై ఒక శాతం మొత్తాన్ని గిగ్ వర్కర్ల బోర్డు ద్వారా నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేసేలా ఏర్పాట్లు చేసినట్లు వివరించారు. కార్మికుల హక్కులు, వారి కుటుంబాల విద్య, వైద్యం, సంక్షేమానికి ప్రభుత్వం అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు.

విదేశాల్లో భారత ప్రతిష్టను రాహుల్ గాంధీ దెబ్బతీస్తున్నారు

హైదరాబాద్: కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ, తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిలపై మల్కాజిగిరి బీజేపీ ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర స్థాయిలో విమర్శలు గుప్పించారు. హైదరాబాద్‌లోని బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడుతూ... దేశ ప్రతిష్టను దిగజార్చేలా రాహుల్ గాంధీ వ్యవహరిస్తున్నారని, రాష్ట్రంలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం నియంతృత్వ పోకడలతో ప్రజల ఉసురు పోసుకుంటోందని మండిపడ్డారు. విదేశీ గడ్డపై భారత ఎన్నికల వ్యవస్థను, సుప్రీంకోర్టును రాహుల్ గాంధీ అపహాస్యం చేస్తున్నారని ఈటల ఆగ్రహం వ్యక్తం చేశారు. రాహుల్ గాంధీ మాటలు, తీరు బాధ్యతాయుతమైన ప్రతిపక్ష నేతలా లేవని ఎద్దేవా చేశారు. క్లిష్ట పరిస్థితుల్లో దేశాన్ని రక్షించే సైనికులను కూడా అవమానించేలా మాట్లాడుతున్నారని ఆరోపించారు. దేశంలో ప్రజాస్వామ్యమే లేకపోతే రాహుల్ గాంధీ దేశవ్యాప్తంగా పాదయాత్ర ఎలా చేయగలిగారని ఆయన నిలదీశారు. ఎన్నికల్లో ప్రజలకు ఇచ్చిన వాగ్దానాలను రేవంత్ రెడ్డి ప్రభుత్వం పూర్తిగా పక్కన పెట్టిందని ఆరోపించారు. "హైదరాబాద్‌కు వచ్చే ముందు ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీల గురించి రాహుల్ మాట్లాడారా. ఎన్నికల మేనిఫెస్టోను సీఎం రేవంత్ రెడ్డి తుంగలో తొక్కారు. విద్యార్థులకు ఫీజ్ రీయింబర్స్‌మెంట్, రైతులకు రుణమాఫీ లేదు" అని వ్యాఖ్యానించారు. ప్రజలకు ఇచ్చిన ప్రధాన హామీలను వెంటనే నెరవేర్చాలని ఆయన డిమాండ్ చేశారు.

తెలంగాణ గిగ్ వర్కర్లకు గుడ్‌న్యూస్..

రూ.5 లక్షల బీమా, రూ.10 లక్షల వైద్యం

హైదరాబాద్: తెలంగాణలో గిగ్ వర్కర్లకు సామాజిక భద్రత కల్పించే దిశగా రాష్ట్ర ప్రభుత్వం కీలక అడుగు వేసింది. వారికి రూ.5 లక్షల జీవిత బీమాతో పాటు రాజీవ్ ఆరోగ్యశ్రీ పథకం కింద రూ.10 లక్షల వరకు ఉచిత వైద్య సదుపాయం అందించనున్నట్లు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రకటించారు. హైదరాబాద్‌లోని జయభేరీ గ్రౌండ్స్‌లో శనివారం నిర్వహించిన సభలో లోక్‌సభ ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీతో కలిసి 'తెలంగాణ గిగ్ వర్కర్ల సామాజిక భద్రత, సంక్షేమ పథకం' విధివిధానాలను ఆయన ప్రారంభించారు.

గిగ్ వర్కర్లకు చట్టబద్ధమైన గుర్తింపు

ఈ సందర్భంగా రేవంత్ రెడ్డి మాట్లాడుతూ.. గిగ్ వర్కర్లు కష్టానికి తగిన ఆదాయం పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. గతంలో రాహుల్ గాంధీని కలిసిన గిగ్ వర్కర్లు తమకు చట్టపరమైన రక్షణ, గుర్తింపు లేదని సమస్యలు వివరించారని గుర్తుచేశారు. వారికి న్యాయం చేస్తామని అప్పట్లో రాహుల్ హామీ ఇచ్చారని, ఇప్పుడు ఆ మాట నిలబెట్టుకున్నారని పేర్కొన్నారు. వివిధ రంగాలకు చెందిన పలువురి అభిప్రాయాలు, సలహాలు తీసుకున్న తర్వాతే ఈ చట్టాన్ని రూపొందించినట్లు తెలిపారు. ఇచ్చిన మాటకు కట్టుబడి ఉండటమే కాంగ్రెస్ పార్టీ విధానమని రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

సభకు ముందు శిల్పకళా వేదిక నుంచి జయభేరీ గ్రౌండ్స్ వరకు గిగ్ వర్కర్లు భారీ బైక్ ర్యాలీ నిర్వహించారు. రాహుల్ గాంధీ, సీఎం రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేష్ కుమార్ గౌడ్, పలువురు మంత్రులు ఈ ర్యాలీలో పాల్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకృష్ణ తెండెర్తి

బాలలే రేపటి భారత భవిష్యత్తు.
మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్





లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 14: భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి సందర్భంగా నిర్వహించిన బాలల దినోత్సవంలో మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో నెహ్రూ విగ్రహానికి పూలమాల వేసి ఘన నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో డీసీసీ మాజీ అధ్యక్షుడు జన్నారెడ్డి భరత్ చందర్ రెడ్డి, మహబూబాబాద్ మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా నెహ్రూకు పిల్లల పట్ల ఉన్న అపారమైన ప్రేమను, బాలల సంక్షేమం, విద్యాభివృద్ధి పట్ల ఆయన చూపిన దార్శనికతను స్మరించుకున్నారు. బాల్యం ప్రతి మనిషి జీవితంలో అత్యంత విలువైన దశ అని, నేటి బాలలే రేపటి శాస్త్రవేత్తలు, ఉపాధ్యాయులు, వైద్యులు, నాయకులు, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దే పౌరులు అని తెలిపారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, ఆరోగ్యకరమైన వాతావరణం, సమాన అవకాశాలు కల్పించినప్పుడే బలమైన సమాజం, అభివృద్ధి చెందిన భారతదేశం నిర్మాణం సాధ్యమవుతుందని పేర్కొన్నారు. పిల్లలపై ప్రేమ చూపించడమే కాదు, వారి ప్రతిభను గుర్తించి ప్రోత్సహించడం, వారి హక్కులను కాపాడటం, పేదరికం, వివక్షకు దూరంగా ప్రతి చిన్నారికి ఉజ్వల భవిష్యత్తును అందించడం అందరి సామాజిక బాధ్యత అని తెలిపారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ పార్టీ నాయకులు, మండల అధ్యక్షులు, పట్టణ నాయకులు, వివిధ వార్డుల కౌన్సిలర్లు, ప్రజాప్రతినిధులు, కార్యకర్తలు, పాత్రికేయులు, మహిళలు పాల్గొన్నారు.

బెల్లం చంటి జన్మదిన వేడుకలు ఘనంగా



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 14: మహబూబాబాద్ జిల్లా కేంద్రంలోని నెహ్రూ సెంటర్‌లో చీఖ× జిల్లా అధ్యక్షుడు బెల్లం చంటి జన్మదిన వేడుకలు ఘనంగా నిర్వహించారు. మున్సిపల్ చైర్ పర్సన్ గుగులోత్ జ్యోతి రమేష్ నాయక్ ఆధ్వర్యంలో జరిగిన ఈ వేడుకల్లో కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, అభిమానులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బెల్లం చంటికి జన్మదిన శుభాకాంక్షలు తెలిపిన నాయకులు, విద్యార్థి దశ నుంచే కాంగ్రెస్ పార్టీ పట్ల అంకితభావంతో పనిచేస్తూ చీఖ× జిల్లా అధ్యక్షుడిగా ఎదగడం అభినందనీయమని కొనియాడారు. విద్యార్థుల హక్కుల కోసం పోరాడుతూ, యువతకు ఆదర్శంగా నిలుస్తూ, పార్టీ బలోపేతానికి కృషి చేయాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ సీనియర్ నాయకులు, మండల, పట్టణ నాయకులు, యూత్ కాంగ్రెస్ నాయకులు, కౌన్సిలర్లు, మహిళా నాయకులు, కార్యకర్తలు, పాత్రికేయులు పాల్గొన్నారు.

శోభాయమానంగా శ్రీవారి వసంతోత్సవం



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 14 (లోకల్ గైడ్) : యాదాద్రి భువనగిరి జిల్లా కేంద్రం శివారులోని స్వర్ణగిరి శ్రీ వెంకటేశ్వర స్వామి వారి దివ్య క్షేత్రంలో అష్టలక్ష్మి మండపంలో పద్మావతి ,గోదాదేవి సమేత శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి పంచామృతము లు పసుపు, సుగంధ ద్రవ్యాలతో వేద మంత్రోచ్ఛరణల తో వసంతోత్సవ సేవను శోభాయ మానంగా నిర్వహించారు. అనంతరం అర్చక స్వాములు కర్పూర, మంగళహారతులు సమర్పించారు, ఆలయంలోని అష్టలక్ష్మి మండపంలో కార్తీక దామోదర హవనము నిర్వహించారు. అనంతరం వైభవంగా సత్యనారాయణ వ్రతం ను నిర్వహించారు.

వంగూరి వాచకం-నవరత్నాలు

1.కాలానికి బద్ధశత్రువు
బద్ధకం
సాధనకు సరైన జోడి
సంకల్పం.

2.చేయాలంటే దొరికేవి
కాదు నాడు పనులు
చేసేవారు దొరకడం
లేదు నేడు పనులకు.

3.ప్రవహిస్తూ వచ్చిన నది
సముద్రంలో కలిసి పరవశించు
పరవశిస్తూ వచ్చిన మది
సమస్యల్లో కలిసి ప్రవహించు.

4.వగరైన మావిచిగురు తిన్న
కోయిలకంఠం మధురం
మధురమైన ఫలరాజం తిన్న
మనిషి మాటలేల కఠినం.

5.మూత్ర
పిండాలు
మాత్రలతో
గండాలు.


6. కసిరే కోపం
నిమిరే ప్రేమ నాన్న
పిల్లల భవితే
నిరంతరం తన తపన.

7.సరదాగా వేస్తాం
వాయిదా
పరాకుగా కోల్పోతాం
ఫాయిదా

8.చప్పట్లే మేటి మాటలకు
బొబ్బట్లు
చప్పట్లే సొల్లు మాటలకు
ఇక్కట్లు.

9.అనుదినం మనం
చేయాలి యోగ
ఆరోగ్యాన్ని అది
చూసుకొను బాగా.

వంగూరి గంగిరెడ్డి
షాద్ నగర్
9652286270



రైతుల సంక్షేమమే లక్ష్యంగా సహకార వారోత్సవాలు..

సింగిల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య.



లోకల్ గైడ్ బయ్యారం నవంబర్ 14 : మహబూబాబాద్ జిల్లా బయ్యారం మండలం బయ్యారం సహకార సంఘంలో ఘనంగా వారోత్సవ వేడుకలు.. సహకార జెండాను ఆవిష్కరించిన సింగిల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య... సహకార రంగంతోనే రైతుల అభ్యున్నతి... బండారి మల్లయ్య సింగిల్ విండో చైర్మన్ బయ్యారం.. బయ్యారం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం ఆధ్వర్యంలో సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సింగిల్ విండో చైర్మన్ బండారి మల్లయ్య సహకార జెండాను ఆవిష్కరించి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా చైర్మన్ మల్లయ్య మాట్లాడుతూ రైతుల సంక్షేమం, గ్రామీణ ఆర్థిక అభివృద్ధి, వ్యవసాయ రంగం బలోపేతంలో సహకార సంఘాలు కీలక పాత్ర పోషిస్తున్నాయని అన్నారు. రైతులకు అవసరమైన ఎరువులు, విత్తనాలు, వ్యవసాయ రుణాలు మరియు ఇతర సేవలను అందిస్తూ సహకార సంఘాలు రైతులకు అండగా నిలుస్తున్నాయని పేర్కొన్నారు. అలాగే సహకార వ్యవస్థ అభివృద్ధికి ప్రతి ఒక్కరూ తమ వంతు సహకారం అందించాలని, రైతుల అభ్యున్నతే సహకార సంఘాల ప్రధాన లక్ష్యమని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంఘ డైరెక్టర్ కసనబోయిన శ్రీనివాస్. కార్యదర్శి రేగళ్ల సురేందర్ , స్టాఫ్ అసిస్టెంట్ తుడుం రాజేష్, గట్ల అనూష, రేగళ్ల గణేష్, సిబ్బంది ఉప్పరపల్లి వెంకటేష్, మాలోత్ సురేష్, నీలారపు సతీష్, సంగీత స్థానిక రైతులు గుర్రం పూర్ణ, ధనుంజయ్యా, హమాలీ తదితరులు పాల్గొన్నారు....

సీఎస్ఈలో గీతం స్కాలర్‌కు పీహెచ్‌డీ

ప్రోస్టేట్ క్యాన్సర్ గుర్తింపు, గ్రేడింగ్‌లో 98.8 శాతం కచ్చితత్వం సాధించిన పరిశోధన



పఠాన్ చేరు, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి బిఎన్.చంద్ర) : గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ, కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ పరిశోధక విద్యార్థి హెచ్.వి.రమణారావు పీహెచ్‌డీ పట్టాకు అర్హత సాధించారు. 'డీప్ లెర్నింగ్ మోడళ్ల మూల్యాంకనం, ఏకీకరణ ద్వారా ప్రోస్టేట్ క్యాన్సర్ గ్రేడింగ్‌ను మెరుగుపరచడం' అనే అంశంపై ఆయన సిద్ధాంత వ్యాసాన్ని సమర్పించారు. హిస్టోపాథలాజికల్ చిత్రాల ఆధారంగా ప్రోస్టేట్ క్యాన్సర్‌ను స్వయంచాలకంగా గుర్తించి, గ్రేడింగ్ చేసే విధానాన్ని మెరుగుపరిచేందుకు అధునాతన డీప్ లెర్నింగ్ మోడళ్లను అభివృద్ధి చేశారు. కన్వల్యూషనల్ న్యూరల్ నెట్‌వర్కులు, విజన్ ట్రాన్స్‌ఫార్మర్లను ఏకీకృతం చేసి 98.8 శాతం వర్గీకరణ కచ్చితత్వాన్ని సాధించడం ఈ పరిశోధనలో విశేషం. ఈ పరిశోధనకు గీతం స్కూల్ ఆఫ్ టెక్నాలజీ కంప్యూటర్ సైన్స్ అండ్ సిస్టమ్స్ ఇంజనీరింగ్ విభాగ అసోసియేట్ ప్రొఫెసర్ డాక్టర్ వి. రవిశంకర్ మార్గదర్శకత్వం వహించారు. రమణారావు సాధించిన విజయంపై గీతం హైదరాబాద్ అదనపు ఉపకులపతి సయ్యద్ అక్బరుద్దీన్, రెసిడెంట్ డైరెక్టర్ డీవీవీఎస్ఆర్ వర్మ, విభాగాధిపతి డాక్టర్ ఎస్.మహబూబ్ బాషా, ఇతర విభాగాధిపతులు, అధ్యాపకులు, సిబ్బంది అభినందనలు తెలిపారు. ఆయన పరిశోధన రంగంలో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు.

స్కానింగ్ సెంటర్లను తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్.





లోకల్ గైడ్ మహబూబాబాద్,నవంబర్.14 : తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లలో తనిఖీలు నిర్వహించిన జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి శనివారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి. రవి రాథోడ్ ఆధ్వర్యంలో వైద్య బృందం తొర్రూరు పట్టణంలోని స్కానింగ్ సెంటర్లను తనిఖీ చేశారు. ఈ తనిఖీల సందర్భంగా గర్భిణీ స్త్రీలకు నిర్వహించిన అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షలకు సంబంధించిన ఫారం-ఎఫ్ రికార్డులు, ఆడిట్ వివరాలు, స్కానింగ్ యంత్రాలు మరియు ఇతర రికార్డులను అధికారులు క్షుణ్ణంగా పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి మాట్లాడుతూ, అల్ట్రాసౌండ్ స్కానింగ్ పరీక్షల ద్వారా లేదా ఇతర గర్భధారణకు సంబంధించిన వైద్య పరీక్షల ద్వారా గర్భస్థ శిశువు లింగాన్ని (ఆడ లేదా మగ) నిర్ధారించడం, తెలియజేయడం చట్టరీత్యా నేరమని తెలిపారు. పీసీపీఎన్‌డీటీ చట్టం-1994 నిబంధనలను ఉల్లంఘించి లింగ నిర్ధారణ చేసినా, లింగ వివరాలను వెల్లడించినా, తెలుసుకున్నా లేదా ఈ చర్యలకు సహకరించినా చట్టపరమైన చర్యలు తీసుకోవడం జరుగుతుందని హెచ్చరించారు. నిబంధనలను ఉల్లంఘించిన వారికి మూడు సంవత్సరాల వరకు జైలు శిక్షతో పాటు రూ.50,000 జరిమానా విధించే అవకాశం ఉందని స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులకు స్పష్టం చేశారు. స్కానింగ్ సెంటర్ల నిర్వాహకులు పీసీపీఎన్‌డీటీ చట్ట నిబంధనలను తప్పనిసరిగా పాటించాలని, ఫారం-ఎఫ్ రికార్డులను సక్రమంగా నిర్వహించాలని, లింగ నిర్ధారణకు సంబంధించిన ఎలాంటి చర్యలకు పాల్పడరాదని సూచించారు. ఈ తనిఖీల కార్యక్రమంలో తొర్రూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్ర వైద్యాధికారి డాక్టర్ జలిత, మనోహర్, ఇస్మాయిల్ తదితరులు పాల్గొన్నారు.

పోచంపల్లి టూరిజం పార్కును
సందర్శించిన హైదరాబాద్, సింగపూర్ పర్యాటకులు

చేనేత మగ్గాలు, ఇక్కత్ చీరల తయారీని చూసి ముగ్ధులయ్యారు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి పోచంపల్లి నవంబర్ 14 (లోకల్ గైడ్) : ప్రపంచ ప్రసిద్ధ పొందిన చేనేత గ్రామం, యునెస్కో గుర్తింపు పొందిన బెస్ట్ టూరిజం గ్రామం భూదాన్ పోచంపల్లి ని శనివారం హైదరాబాద్ , సింగపూర్ నుండి వచ్చిన పర్యాటకులు సందర్శించారు. ఫ్రేమ్ లూమ్ వద్ద చేనేత కార్మికులు చీరలు నేసే విధానాన్ని ఆసక్తిగా తిలకించారు. ఒక చీర తయారీకి ఎన్ని రోజులు పడుతుంది, దారం ఎలా తయారు చేస్తారు, రంగులు ఎలా అద్దుతారు, ఇక్కత్ డిజైన్ ఎలా వస్తుంది అనే విషయాలను నేత కార్మికులను అడిగి తెలుసుకున్నారు. పోచంపల్లి ఇక్కత్ చీరలకు ఉన్న ప్రత్యేకత, చేతితో నేసే విధానం, ఒక్కో చీర వెనుక ఉన్న కష్టం చూసి పర్యాటకులు ఆశ్చర్యపోయారు. చేనేత వస్త్రాలను కొనుగోలు చేసి, నేత కార్మికులతో కలిసి ఫోటోలు తీసుకున్నారు. పోచంపల్లి ఇక్కత్ కు ప్రపంచ ఖ్యాతి ఉందని, ఇక్కడి చేనేతను ప్రత్యక్షంగా చూడటం ఎంతో సంతోషంగా ఉందని పర్యాటకులు తెలిపారు. చేనేత కార్మికుల కళను, వారి జీవన విధానాన్ని చూసి తాము ఎంతో ప్రభావితులమయ్యామని చెప్పారు. భూదాన్ పోచంపల్లి పేరు ప్రపంచ పటంలో నిలిచిపోవడానికి ఇక్కడి చేనేత కార్మికులే కారణమని, వారి కళను కాపాడుకోవాల్సిన అవసరం ఉందని పర్యాటకులు అభిప్రాయపడ్డారు. గ్రామంలోని చేనేత వీధులు, మగ్గాల శబ్దం, సాంప్రదాయ వాతావరణం తమకు ఎంతో నచ్చిందని తెలిపారు. ఈ కార్యక్రమంలో టూరిజం పోలీసులు రాజశేఖర్, శశాంక్, పాపయ్య లావణ్య, జాహ్నవి తదితరులు పాల్గొన్నారు.

ఈనెల 19న ఎన్.జి. కళాశాలలో
చండి యాగం వరుణ హోమం సదరన్ సమ్మేళనం.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : నల్లగొండ జిల్లా యాదవ బలగం ఆధ్వర్యంలో..ఈ నెల 19 న.. నాగార్జున డిగ్రీ కళాశాల ఆవరణలో నిర్వహిస్తున్న చండీ యాగం , వరుణహోమం,సాయంత్రం జరిగే సదర్ వేడుకలకు ఆహ్వానిస్తూ నల్లగొండ మాజీ శాసనసభ్యులు కంచర్ల భూపాల్ రెడ్డి కి వారి క్యాంపు కార్యాలయం లో ఆహ్వాన పత్రిక ను యాదవ బలగం నాయకులు అందచేశారు.అలాగే నల్లగొండ మున్సిపల్ మాజీ చైర్మన్ మందడి సైదిరెడ్డి ని కూడా సదర్ కు ఆహ్వానించారు. కార్యనిర్వాహకులు దొంగరి శివకుమార్ యాదవ్, మేకల యాదన్న యాదవ్. ఇంకా యాదవ్ బలగం ముఖ్యులు చందు వంశీ యాదవ్ , కునుకుంట్ల రాజు యాదవ్, దాసరి సాయి,దోతి వంశీ కళ్యాణ్,మహేష్,తదితరులు వెంట ఉన్నారు..

స్వామియే శరణం అయ్యప్ప.

అయ్యప్ప దీక్షలో కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి





నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : చండూర్ మున్సిపల్ కేంద్రంలో శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో అయ్యప్ప దీక్ష(అయ్యప్ప మాల ధారణ) స్వీకరించారు గౌరవ మునుగోడు శాసనసభ్యులు కోమటిరెడ్డి రాజ్ గోపాల్ రెడ్డి తో పాటు తన అనుచరులు , కాంగ్రెస్ పార్టీ ముఖ్య నాయకులు 100 మందికి పైగా మాలధారణ తీసుకోవడం జరిగింది. చండూర్ అయ్యప్ప స్వామి ఆలయంలో ఈరోజు, రేపు, ఎల్లుండి 14,15,16, తేదీలలో విగ్రహ ప్రతిష్ట, ధ్వజస్తభం ప్రతిష్ట చేయడం జరుగుతుంది. ఈ సందర్భంగా చండూరు ఆలయం విగ్రహ ప్రతిష్ట సందర్భంగా చండూరు లో నూతనంగా నిర్మించిన శ్రీ హరిహరపుత్ర అయ్యప్ప దేవాలయాన్ని పరిశీలించి జరగబోయే ఉత్సవాల గురించి అడిగి తెలుసుకున్నారు .నూతన ఆలయ ప్రతిష్ట సందర్భంగా విగ్రహాల ఊరేగింపు క్రతువులో పాల్గొన్నారు.

జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 14 (లోకల్ గైడ్) : చౌటుప్పల పట్టణ కేంద్రంలోని రాజీవ్ ట్రస్ట్ భవనంలో శనివారం కాంగ్రెస్ పార్టీ నాయకులు భారతదేశ మొదటి ప్రధాని, భారతరత్న పండిట్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. నాయకులు మాట్లాడుతూ బాలల అభ్యున్నతి కోసం ఆయన చేసిన కృషి వల్లే నెహ్రూ జయంతి రోజున బాలల దినోత్సవం ను జరుపు కుంటున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో రాజీవ్ ట్రస్టు ప్రధాన కార్యదర్శి ఎండి. ఖాయుం, మాజీ మున్సిపల్ అధ్యక్షులు సుర్వి నర్సింహ గౌడ్, కోశాధికారి నల్ల నర్సింహ, ఆవుల ఏసు యాదవ్, సామకూర రాజయ్య, మాదాని గోపాల్, ఎండి. అజాస్, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కంచర్ల జంగయ్య, ఉదరి యాదయ్య, నిమ్మల ప్రభాకర్, సామాట్ల శ్రీనివాస్, తీర్పునోరి శ్రీకాంత్, ఆవుల రాజు, తదితరులు పాల్గొన్నారు.

బాలల చిరునవ్వుల్లోనే దేశ భవిష్యత్తు దాగి ఉంది

-చిన్నారుల కలలకు రెక్కలు తొడిగి ఉన్నత శిఖరాలకు చేర్చాలి

-కాంగ్రెస్ యువ నాయకుడు మిరియాల ప్రీతం

సైబరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని కాంగ్రెస్ పార్టీ యువ నాయకులు మిరియాల ప్రీతం చిన్నారులందరికీ హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేశారు. పిల్లల ముఖాల్లో కనిపించే కల్మషం లేని చిరునవ్వులే సమాజానికి నిజమైన ఆనందమని, నేటి బాలలే రేపటి సమాజానికి బంగారు భవిష్యత్తును అందించే పౌరులని ఆయన పేర్కొన్నారు. ఈ సందర్భంగా మిరియాల ప్రీతం మాట్లాడుతూ.. బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైన దశ అని, చిన్నారుల మనసుల్లో ఎన్నో ఆశలు, ఆశయాలు, కలలు ఉంటాయని అన్నారు. ఆ కలలకు రెక్కలు తొడిగి, వారు కోరుకున్న లక్ష్యాలను సాధించేలా తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు, సమాజంలోని ప్రతి ఒక్కరూ ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. పిల్లలకు నాణ్యమైన విద్య, మెరుగైన వైద్యం, పౌష్టికాహారం, సురక్షితమైన వాతావరణం కల్పించడం మనందరి బాధ్యత అని తెలిపారు. ప్రతి చిన్నారిలోనూ ప్రత్యేకమైన ప్రతిభ దాగి ఉంటుందని, ఆ ప్రతిభను గుర్తించి సరైన మార్గదర్శకత్వం అందిస్తే వారు ప్రపంచం మెచ్చే స్థాయికి ఎదుగుతారని అన్నారు. చదువుతో పాటు క్రీడలు, కళలు, విజ్ఞానం, సామాజిక విలువలపై ఆసక్తి పెంపొందించేలా ప్రోత్సహించాలని సూచించారు. పేద, ధనిక అనే తేడా లేకుండా ప్రతి బిడ్డకు సమాన అవకాశాలు కల్పించినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బాల కార్మికత్వం, బాల్యవివాహాలు, చిన్నారులపై వేధింపులు వంటి సమస్యలను సమాజం సమష్టిగా అరికట్టాలని కోరారు. చిన్నారుల నవ్వులు ఎప్పటికీ వాడిపోకుండా, వారి కలలు సాకారమై ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షిస్తూ మరోసారి బాలలందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకుర్తి రెండెడ్డి

మాటల్లో కాదు.. చేతల్లో అభివృద్ధి చూపిస్తున్న మాదారం సర్పంచ్ ఉమా నరేష్!

ఎంపీ రఘురాం రెడ్డి సహకారంతో మాదారం పాఠశాల ప్రహరీ గోడకు రూ.10 లక్షలు మంజూరు.. గ్రామంలో స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ



కారేపల్లి ,నవంబర్ 14(లోకల్ గైడ్ న్యూస్): గ్రామ అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా మాదారం గ్రామ సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ముందుకు సాగుతున్నారు. ప్రజల అవసరాలను గుర్తిస్తూ అభివృద్ధి పనులకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణానికి ఎంపీ రఘురాం రెడ్డి సహకారంతో రూ. 10 లక్షల నిధులు మంజూరు చేయించడంతో పాటు, గ్రామంలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను పంపిణీ చేశారు. మాదారం ప్రభుత్వ పాఠశాలకు ప్రహరీ గోడ లేకపోవడంతో విద్యార్థుల భద్రతకు ఇబ్బందులు ఎదురయ్యే పరిస్థితిని గుర్తించిన సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ ఈ సమస్య పరిష్కారానికి ప్రత్యేక చొరవ తీసుకున్నారు. పాఠశాల ప్రహరీ గోడ నిర్మాణ ఆవశ్యకతను ఎంపీ రఘురాం రెడ్డి దృష్టికి తీసుకెళ్లి, నిధుల మంజూరుకు కృషి చేశారు. ఆమె నిరంతర ప్రయత్నాలకు ఎంపీ సహకారం తోడవడంతో రూ.10 లక్షలు మంజూరయ్యాయి. త్వరలో నిర్మాణం పూర్తయితే విద్యార్థులకు మరింత సురక్షితమైన వాతావరణం కలగనుంది. అదేవిధంగా గ్రామపంచాయతీ పరిధిలో అర్హులైన లబ్ధిదారులకు స్మార్ట్ రేషన్ కార్డులను సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ పంపిణీ చేశారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజలకు చేరువయ్యేలా స్థానిక ప్రజాప్రతినిధులు, సిబ్బందితో సమన్వయం చేసుకుంటూ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో జీపీ కార్యదర్శి ఇస్తారి, రేషన్ డీలర్ మంగతాయి, వీఓఏ కుర్ర శీను, వార్డు సభ్యులు, మల్టీపర్పస్ కార్మికులు, వెంకన్న, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో విద్యా సదుపాయాల మెరుగుదలకు కృషి చేయడంతో పాటు ప్రజలకు సంక్షేమ ఫలాలు అందించడంలో సర్పంచ్ అజ్మీర ఉమా నరేష్ చూపుతున్న చొరవపై గ్రామస్థుల హర్షం వ్యక్తం చేస్తున్నారు. ప్రజా సమస్యల పరిష్కారమే లక్ష్యంగా, మాదారం సమగ్ర అభివృద్ధే ధ్యేయంగా ఆమె చేస్తున్న కృషి గ్రామానికి మరో ముందడుగుగా నిలుస్తోంది.

సంక్షేమమే ధ్యేయం.. అభివృద్ధే లక్ష్యం!సర్పంచ్ హిరలాల్

భాగ్యనగర్ తండాలో హీరాలాల్ ఆధ్వర్యంలో లబ్ధిదారులకు పథకాల పత్రాల పంపిణీ.. పిల్లలను ప్రేమతో పెంచాలి: ఎంపీడీవో పద్మ, తహసీల్దార్ వెంకటేశ్వర్లు





కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): గ్రామంలోని ప్రతి అర్హ కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలు అందించడమే లక్ష్యంగా పనిచేస్తున్నామని భాగ్యనగర్ తండా సర్పంచ్ బానోత్ హీరాలాల్ అన్నారు. శనివారం గ్రామంలో నిర్వహించిన కార్యక్రమంలో చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులకు సంబంధించిన మంజూరు పత్రాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ హీరాలాల్ మాట్లాడుతూ రాజకీయాలు, వ్యక్తిగత భేదాలకు అతీతంగా అర్హతే ప్రామాణికంగా ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందేలా కృషి చేస్తానని తెలిపారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో భాగ్యనగర్ తండాను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ గ్రామంగా తీర్చిదిద్దుతానని పేర్కొన్నారు. గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తానన్నారు. అనంతరం సర్పంచ్ హీరాలాల్ అధ్యక్షతన నిర్వహించిన ప్రత్యేక బాలల గ్రామసభలో ఎంపీడీవో బి. పద్మ, తహసీల్దార్ వి. వెంకటేశ్వర్లు ముఖ్య అతిథులుగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పిల్లలను ప్రేమతో దగ్గరకు తీసుకోవాలని, దండించి వారి మనసులో తల్లిదండ్రుల పట్ల భయాన్ని పెంచవద్దని సూచించారు. నేటి కాలంలో పిల్లలు సెల్‌ఫోన్లకు అధికంగా ఆకర్షితులవుతున్నారని, తల్లిదండ్రులు వారితో స్నేహపూర్వకంగా మెలుగుతూ మంచి అలవాట్లు, విద్యాభివృద్ధిపై దృష్టి సారించాలని కోరారు. బాలల హక్కులను కాపాడుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు ప్రతి ఒక్కరూ తోడ్పడాలని పిలుపునిచ్చారు. బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి పెండ్రా అనిల్ కుమార్, జీపీవో బి. సుమతి, ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, మహేష్, నాగేశ్వరరావు, కిషన్, అంకి, నాయకులు గుగులోత్ భీముడు, హర్ష, భగవాన్ దాస్, దల్సింగ్, కళ్యాణ్, పంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

మహిళా హామీల అమలులో ప్రభుత్వ నిర్లక్ష్యం!

విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు తక్షణమే అందించాలి..

ముచ్చర్ల సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ డిమాండ్



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): మహిళా సాధికారతే లక్ష్య మంటూ అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం మహిళలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో పూర్తిగా విఫలమైందని జిల్లా బీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకురాలు, కామేపల్లి మండలం ముచ్చర్ల గ్రామ సర్పంచ్ జాటోత్ జాయ్ లూసీ విమర్శించారు. మహిళా డిక్లరేషన్‌లో ప్రకటించిన హామీలను తక్షణమే అమలు చేయాలని ఆమె ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం కారేపల్లి మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ.. విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు అందిస్తామని ప్రకటించిన ప్రభుత్వం ఇప్పటివరకు వాటి అమలుపై ఎలాంటి స్పష్టమైన చర్యలు తీసుకోకపోవడం విచారకరమన్నారు. ఉన్నత విద్యను అభ్యసించే విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, రవాణా సౌకర్యం కోసం స్కూటీలు అందిస్తే వారి విద్యాభ్యాసానికి ఎంతో తోడ్పాటు లభిస్తుందని పేర్కొన్నారు. ప్రతి మహిళకు నెలకు రూ.2,500 ఆర్థిక సహాయం అందిస్తామని ఇచ్చిన హామీ ఏమైందని ప్రశ్నించారు. మహిళా సంఘాలకు వడ్డీలేని రుణాలు అందిస్తామని చెప్పి, నేటికీ గ్రామీణ మహిళలు అధిక వడ్డీలకు అప్పులు చేయాల్సిన పరిస్థితి ఎందుకు కొనసాగుతోందని నిలదీశారు. మహిళలను లక్షాధికారులుగా తీర్చిదిద్దుతామన్న ప్రభుత్వం వారికి అవసరమైన ఆర్థిక చేయూత అందించాలని కోరారు. కల్యాణలక్ష్మి, తులం బంగారం వంటి హామీల అమలుపైనా ప్రభుత్వం స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. మహిళా డిక్లరేషన్‌లో ఇచ్చిన హామీల అమలుకు రాష్ట్ర బడ్జెట్‌లో తగిన నిధులు కేటాయించి, విద్యార్థినులకు ల్యాప్‌టాప్‌లు, స్కూటీలు సహా మహిళలకు ఇచ్చిన అన్ని హామీలను వెంటనే నెరవేర్చాలని జాటోత్ జాయ్ లూసీ ప్రభుత్వాన్ని కోరారు. ఈ సమావేశంలో బీఆర్ఎస్ మండల నాయకులు, కార్యకర్తలు, ప్రజాప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు చిన్నక్కని రాహుల్ గాంధీ ఢిల్లీకి పోవాలే ...

నిరుద్యోగులకు మోసం చేయడమే రాహుల్ గాంధీ మాటమీద నిలబడమా? రేవంత్ రెడ్డి.

బి ఆర్ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నిరుద్యోగ యువతకు ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలు ఇచ్చినాకనే, హైదరాబాద్ వచ్చిన నాగార్జున రాహుల్ గాంధీ డిల్లీకి పోవాలే అని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ డిమాండ్ చేశారు . శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిరుద్యోగులను మోసం చేయడం రాహుల్ గాంధీ మాటమీద నిలబడమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ప్రశ్నించారు.భారత్ సమ్మిట్ పేరుమీద వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాహుల్ గాంధీని హైదరాబాద్ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.గతంలో 2023 ఎన్నికల సమయంలో ఇదే రాహుల్ గాంధీ చిక్కడపల్లి, అశోక్ నగర్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల అమలుకోరుతూ నిరుద్యోగులు ప్రశ్నిస్తే లాఠీచార్జి చేసి కేసులు పెట్టారని.. ఇపుడు ఏ ముఖం పెట్టుకోని తెలంగాణకు వచ్చారని ప్రశ్నించారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మాట తప్పడని, ఆయన మొట్లాడితే చరిత్రలో లిఖించబడినట్లే అని పొగుడుతున్నాడని నిరుద్యోగులను మోసం చేయడమే రాహుల్ మాట మీద ఉండడమా అని ఎద్దేవా చేశారు.వందలకోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ కాంగ్రెస్ సమ్మిట్ పెట్టుకుంటారు. కానీ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ గురుకుల విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించడానికి ముఖ్యమంత్రికి మనసు రాదని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పాలనను దారిలో పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శిక్షణ ఇచ్చి పోవాలని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, కొండేటి మురళి, కన్నెబోయిన వంశీ, కాడింగు శ్రీకాంత్, ప్రశాంత్, వెంకన్న, మనోజ్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

పేదల జీవితాల్లో వెలుగులు నింపుతున్న సర్పంచ్ హేమలత బాలాజీ!

పొలంపల్లిలో ఘనంగా నెహ్రూ జయంతి వేడుకలు.. ఇందిరమ్మ ఇళ్ల పట్టాలు, నూతన పెన్షన్ పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డుల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): ఎన్నో ఏళ్లుగా ప్రభుత్వ సంక్షేమ పథకాల కోసం ఎదురుచూస్తున్న నిరుపేద కుటుంబాల ఆశలను నెరవేరుస్తూ పొలంపల్లి గ్రామ సర్పంచ్, ఖమ్మం జిల్లా దిశా కమిటీ సభ్యురాలు ధరావత్ హేమలత బాలాజీ ప్రత్యేక చొరవ చూపుతున్నారు. అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందించాలనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నారు. సింగరేణి మండలం పొలంపల్లి గ్రామ పంచాయతీలో డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్, సర్పంచ్ ధరావత్ హేమలత బాలాజీ ఆధ్వర్యంలో శుక్రవారం నెహ్రూ జయంతి వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గ్రామంలోని అర్హులైన లబ్ధిదారులకు ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, నూతన పెన్షన్ మంజూరు పత్రాలు, స్మార్ట్ రేషన్ కార్డులు, ఉపాధి హామీ జాబ్ కార్డులను పంపిణీ చేశారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న తమకు ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందడంతో లబ్ధిదారుల కుటుంబాల్లో ఆనందోత్సాహాలు వెల్లివిరిశాయి. ఈ సందర్భంగా సర్పంచ్ హేమలత బాలాజీ మాట్లాడుతూ గ్రామంలోని నిరుపేదలు, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే తన ప్రధాన లక్ష్యమని తెలిపారు. ప్రజల సమస్యలను ఎప్పటికప్పుడు తెలుసుకుంటూ, వారి అవసరాలకు అనుగుణంగా గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తానన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో పొలంపల్లి గ్రామాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేందుకు నిరంతరం కృషి చేస్తానని హామీ ఇచ్చారు. అర్హులైన ఏ ఒక్కరూ సంక్షేమ పథకాలకు దూరం కాకుండా సంబంధిత అధికారుల దృష్టికి సమస్యలను తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తానని పేర్కొన్నారు. ఈ సందర్భంగా లబ్ధిదారులు కాంగ్రెస్ ప్రభుత్వానికి, వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్‌కు, డీసీసీ కార్యదర్శి ధరావత్ భద్రు నాయక్‌కు, సర్పంచ్ హేమలత బాలాజీకి, గ్రామ కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. సంక్షేమ పథకాల పంపిణీతో పాటు నెహ్రూ జయంతి వేడుకలు నిర్వహించడంతో గ్రామంలో పండుగ వాతావరణం నెలకొంది.

కారేపల్లిలో బాలల సందడి.. చిన్నారులే రేపటి భవిత!

అంగన్వాడీ కేంద్రాల్లో జాతీయ బాలల దినోత్సవ వేడుకలు..

జిల్లా సంక్షేమ అధికారి ప్రమీల



కారేపల్లి,నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): మండల కేంద్రంలోని కారేపల్లి-3, 4 అంగన్వాడీ కేంద్రాల్లో శనివారం జాతీయ బాలల దినోత్సవ వేడుకలు ఉత్సాహభరిత వాతావరణంలో నిర్వహించారు. ఈ కార్యక్రమానికి జిల్లా సంక్షేమ అధికారి ఏ. ప్రమీల ముఖ్య అతిథిగా హాజరై చిన్నారులతో కలిసి వేడుకల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రమీల మాట్లాడుతూ.. నేటి చిన్నారులే రేపటి దేశ భవిష్యత్తుకు పునాదులని అన్నారు. ప్రతి బాలుడికి నాణ్యమైన విద్య, పౌష్టికాహారం, మంచి ఆరోగ్యం, సురక్షితమైన బాల్యాన్ని అందించడం సమాజంలోని ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. పిల్లల్లో దాగి ఉన్న ప్రతిభను గుర్తించి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా ప్రోత్సహించాలని సూచించారు. ఆధునిక విజ్ఞానం, సాంకేతిక పరిజ్ఞానంతో పాటు మన సంస్కృతి, సంప్రదాయాలు, నైతిక విలువలను చిన్నారులకు అలవర్చాలని తెలిపారు. బాలల అభ్యున్నతితోనే రాష్ట్రం, దేశం సమగ్రంగా అభివృద్ధి చెందుతాయని పేర్కొన్నారు. ప్రతి చిన్నారి కలలను సాకారం చేసే దిశగా ప్రభుత్వం కృషి చేస్తోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో కామేపల్లి ఐసీడీఎస్ ప్రాజెక్ట్ సీడీపీవో కె. ఉమా, విశ్వనాథపల్లి సెక్టార్ సూపర్వైజర్ కె. కృష్ణకుమారి, అంగన్వాడీ టీచర్లు ఎస్. బేబీ, రజిని, టీ. విజయకుమారి, రఘుపతి, చిన్నారుల తల్లిదండ్రులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

21 ఏళ్లుగా నిరంతర సేవా కార్యక్రమాలు

-మదర్ సేవా సమితి ఆధ్వర్యంలో ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు

-విద్యా సామగ్రి, స్వీట్లు పంపిణీ



శేరిలింగంపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సమాజ సేవే లక్ష్యంగా మదర్ సేవా సమితి సోషల్ వెల్ఫేర్ చారిటబుల్ ట్రస్ట్ గత 21 సంవత్సరాలుగా పలు సేవా కార్యక్రమాలను నిరంతరంగా నిర్వహిస్తోందని ట్రస్ట్ చైర్మన్ బద్దం కొండల్ రెడ్డి తెలిపారు. 2005వ సంవత్సరంలో స్థాపించబడిన ఈ సంస్థ నేటి వరకు విద్య, పర్యావరణ పరిరక్షణ, సామాజిక సేవ వంటి వివిధ రంగాల్లో తన వంతు కృషి చేస్తోందని పేర్కొన్నారు. ట్రస్ట్ స్థాపించిన నాటి నుంచి ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న పేద విద్యార్థులకు ఉచితంగా నోట్‌బుక్స్, స్కూల్ బ్యాగులు, ఆటవస్తువులు తదితర విద్యా సామగ్రిని పంపిణీ చేస్తూ విద్యార్థులను ప్రోత్సహిస్తున్నామని తెలిపారు. అదేవిధంగా పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్లాస్టిక్ వినియోగాన్ని నివారించేందుకు ప్రత్యేకంగా 18 వేల గోనె సంచులను తయారు చేయించి వివిధ కూరగాయల మార్కెట్లు, బస్తీలలో ప్రజలకు ఉచితంగా పంపిణీ చేసినట్లు వివరించారు. అంతేకాకుండా పలు హోటళ్లకు స్టీల్ జగ్‌లు, వాటర్ గ్లాసులు, టీ గ్లాసులను అందజేసి ప్లాస్టిక్ వస్తువుల వినియోగాన్ని తగ్గించేందుకు అవగాహన కల్పించామని తెలిపారు. ప్రజల్లో పర్యావరణ పరిరక్షణపై చైతన్యం తీసుకురావడమే తమ ప్రధాన ఉద్దేశమని పేర్కొన్నారు. “విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ.. ఉపాధ్యాయులకు ఘన సన్మానం” ట్రస్ట్ 21వ వార్షికోత్సవాన్ని పురస్కరించుకుని శనివారం పాపిరెడ్డినగర్ ప్రాథమిక ప్రభుత్వ పాఠశాలలో ప్రత్యేక కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో కేక్ కట్ చేసి వార్షికోత్సవ వేడుకలను ఘనంగా జరుపుకున్నారు. అనంతరం పాఠశాల ప్రధానోపాధ్యాయుడు కూర్మారావుతో పాటు ఉపాధ్యాయులు వెంకట్ రెడ్డి, హరీష్ రెడ్డి, విమల, అనిత తదితరులను శాలువాలతో ఘనంగా సన్మానించారు. విద్యార్థులకు స్వీట్లు, బిస్కెట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా బద్దం కొండల్ రెడ్డి మాట్లాడుతూ..గత 21 సంవత్సరాలుగా ప్రజల సహకారంతో ఎన్నో సేవా కార్యక్రమాలు నిర్వహించామని, భవిష్యత్తులోనూ పేద విద్యార్థులకు అండగా నిలుస్తూ, పర్యావరణ పరిరక్షణతో పాటు సమాజానికి ఉపయోగపడే కార్యక్రమాలను మరింత విస్తృతంగా కొనసాగిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో బస్తీ వాసులు ఎం.రమేష్, పి. రాంబాబు, ఎస్.పి.రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

పేదల సంక్షేమానికి పెద్దపీట వేస్తున్న గుంపెల్లగూడెం సర్పంచ్ క్రిష్ణవేణి!

అర్హులకు పెన్షన్లు, ఐటీడీఏ ఇంటి పట్టాల పంపిణీ..

సంక్షేమ పథకాల అమలుకు సర్పంచ్ ప్రత్యేక చొరవ



కారేపల్లి,నవంబర్ 14(లోకల్ గైడ్ న్యూస్) : గ్రామంలోని పేద, బడుగు, బలహీన వర్గాల సంక్షేమమే ప్రధాన ధ్యేయంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ పథకాలు అందించేందుకు కృషి చేస్తున్నామని గుంపెల్లగూడెం గ్రామ సర్పంచ్ గుగులోత్ క్రిష్ణవేణి–-వీరబాబు తెలిపారు. ప్రజా సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ గ్రామ అభివృద్ధికి నిరంతరం కృషి చేస్తానని ఆమె పేర్కొన్నారు. గుంపెల్లగూడెం గ్రామ పంచాయతీ పరిధిలో సర్పంచ్ గుగులోత్ క్రిష్ణవేణి ఆధ్వర్యంలో ప్రభుత్వ సంక్షేమ పథకాల పంపిణీ కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా అర్హులైన లబ్ధిదారులకు వితంతు, ఒంటరి మహిళలు, దివ్యాంగుల పెన్షన్లను అందజేశారు. అదేవిధంగా ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇంటి పట్టాలను లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా సర్పంచ్ క్రిష్ణవేణి మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా బాధ్యతతో పనిచేస్తామని అన్నారు. గ్రామంలో ఏ ఒక్క నిరుపేద కుటుంబం సంక్షేమ ఫలాలకు దూరం కాకుండా ప్రత్యేక శ్రద్ధ తీసుకుంటామని తెలిపారు. ప్రజల సమస్యలను పరిష్కరిస్తూ, గ్రామంలో మౌలిక సదుపాయాల కల్పనతో పాటు అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకెళ్తామని హామీ ఇచ్చారు. సంక్షేమ పథకాల ద్వారా లబ్ధి పొందిన వారు సంతోషం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ భూక్య శంకర్ నాయక్, వార్డు సభ్యులు మాలకు, నాగమణి, ఇందిరా కమిటీ సభ్యులు చక్రం, రామారావు, గ్రామ పెద్దలు సైదులు, సోమ్లా, రామకృష్ణ, కిషన్, అశోక్ తదితరులు పాల్గొన్నారు.

గీసుకొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం తనిఖీ

జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజా రెడ్డి...వెల్లడి





వరంగల్ జిల్లా ప్రతినిధి, నవంబర్14(లోకల్ గైడ్ న్యూస్) : శనివారం రోజున వరంగల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ బి.రాజా రెడ్డి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం గీసుకొండను సందర్శించి వైద్య సేవలను,ఆరోగ్య కార్యక్రమాల అమలును క్షేత్రస్థాయిలో పర్యవేక్షించారు.ఈ సందర్భంగా ఆసుపత్రిలోని ఫార్మసీ స్టోర్, మందులనిల్వలు, ఐఎల్ఆర్ సందలి వ్యాక్సిన్ నిల్వల,వివిధ రికార్డులను పరిశీలించారు.మందుల నిర్వహణ, వ్యాక్సిన్ల నిల్వలో నిర్దేశిత ప్రమాణాలు పాటించాలని, అన్ని ఆరోగ్య సూచికల్లో మెరుగైన ప్రగతి సాధించేలా వైద్యాధికారి, సిబ్బందికి తగిన సూచనలు చేశారు. అనంతరం పి ఎచ్ సి గీసుకొండ పరిధిలోని గీసుకొండ సబ్ సెంటర్‌లో నిర్వహిస్తున్న వ్యాక్సినేషన్ కార్యక్రమాన్ని పరిశీలించారు. టీకాల పంపిణీ రికార్డులను, ఇమ్యునైజేషన్ సంబంధిత రిజిస్టర్లను తనిఖీ చేసి, అర్హులైన చిన్నారులు గర్భిణీ స్త్రీలందరికీ నిర్దిష్ట షెడ్యూల్ ప్రకారం టీకాలు అందించాలని సూచించారు.ప్రతి ఇమ్యునైజేషన్ సెషన్‌ను నాణ్యతా ప్రమాణాలతో నిర్వహిస్తూ, టీకాల కవరేజీని పెంచాలని, ఏ ఒక్క అర్హ లబ్ధిదారుడు కూడా టీకా సేవలకు దూరం కాకుండా చూడాలని సంబంధిత సిబ్బందికి ఆదేశించారు. ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించడంతో పాటు, అన్ని జాతీయ ఆరోగ్య కార్యక్రమాల అమలులో నిర్దేశించిన లక్ష్యాలను సాధించేందుకు వైద్యాధికారులు, సిబ్బంది సమన్వయంతో పనిచేయాలని డీఎంహెచ్ఓ సూచించారు.ఈ కార్యక్రమంలో స్థానిక వైద్య అధికారులు డా . శౌర్య శరణ్య, డా. అరుణ్ కుమార్ ఆరోగ్య సిబ్బంది పాల్గొన్నారు.

పోలీసుల అర్ధరాత్రి అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నాం

ప్రజాస్వామ్యంలో నిరసన తెలిపే హక్కును కాలరాయొద్దు

పోలీసుల తీరుపై బీజేవైఎం నాయకుల ఆగ్రహం



హైదరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : భారత్ సమ్మిట్ నేపథ్యంలో తెలంగాణకు కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ విచ్చేసిన సందర్భంగా నిర్వహించిన నిరసన కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడాన్ని తీవ్రంగా ఖండిస్తున్నామని బీజేవైఎం నాయకులు పేర్కొన్నారు. 2026 నవంబర్ 14న ఉదయం 10:30 గంటలకు హైటెక్స్ సిటీ వద్ద నిర్వహించిన ధర్నా కార్యక్రమంలో పాల్గొన్న బీజేవైఎం నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేశారు. అయితే అదే రోజు అర్ధరాత్రి 12:30 గంటల సమయంలో సైతం పలువురు నాయకులు, కార్యకర్తలను పోలీసులు అరెస్టు చేయడం అప్రజాస్వామికమని వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ప్రజాస్వామ్య వ్యవస్థలో నిరసన తెలిపే హక్కు ప్రతి పౌరుడికి రాజ్యాంగం కల్పించిందని, శాంతియుతంగా తమ అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్న నాయకులు, కార్యకర్తలను అర్ధరాత్రి వేళ అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ప్రజల గొంతుకను అణచివేసే విధంగా పోలీసుల చర్యలు ఉండకూడదని స్పష్టం చేశారు. పోలీసులు చట్ట ప్రకారం విధులు నిర్వహిస్తున్నారా? లేక కాంగ్రెస్ పార్టీకి అనుకూలంగా వ్యవహరిస్తున్నారా? అనే అనుమానాలు తలెత్తుతున్నాయని పేర్కొన్నారు. పోలీసు వ్యవస్థ రాజకీయ ఒత్తిళ్లకు అతీతంగా, ఎలాంటి పక్షపాతం లేకుండా నిష్పక్షపాతంగా వ్యవహరించాలని డిమాండ్ చేశారు. ప్రజాస్వామ్య హక్కులను గౌరవిస్తూ, శాంతియుత నిరసనలు తెలిపే పౌరుల హక్కులను కాపాడాలని పోలీసు ఉన్నతాధికారులను కోరారు. ప్రజాస్వామ్య హక్కుల పరిరక్షణ కోసం తమ పోరాటం నిరంతరం కొనసాగుతుందని పీజేవైఎం నాయకులు స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాకటపల్లి రెండెప్ప

కృష్ణవేణి పాఠశాలలో స్వపరిపాలన దినోత్సవ సందడి



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి చౌటుప్పల్ నవంబర్ 14 (లోకల్ గైడ్) : చౌటుప్పల్ మున్సిపాలిటీ కేంద్రంలోని కృష్ణవేణి పాఠశాలలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని స్వపరిపాలన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు వివిధ హోదాలలో బాధ్యతలు చేపట్టి తమ ప్రతిభను చాటుకున్నారు. టీ. తేజశ్రీ ప్రధానో పాధ్యాయురాలిగా, ఈ. హరిణి ఎమ్మెల్యేగా, డి. దుర్గాప్రసాద్ ఎంపీగా, జి. అక్షర కలెక్టర్‌గా వ్యవహరించి ఆయా పాత్రలకు వన్నె తెచ్చారు. ఉపాధ్యాయులుగా మారిన విద్యార్థులు తరగతి గదుల లో తోటి విద్యార్థులకు పాఠాలు బోధిస్తూ ఆకట్టుకున్నారు. వివిధ అధికారులుగా బాధ్యతలు చేపట్టిన విద్యార్థులు పరిపాలనా విధానాలపై అవగాహన పెంపొందించు కున్నారు. ఈ సందర్భంగా పాఠశాల చైర్మన్ గుత్త గోపాల్ రెడ్డి మాట్లాడుతూ.. విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుతమైన ఆలోచనా విధానం పెంపొందించడ మే స్వపరిపాలన దినోత్సవం ముఖ్య ఉద్దేశమన్నారు. పుస్తక జ్ఞానంతో పాటు ఆచరణాత్మక అనుభవం కూడా విద్యార్థుల భవిష్యత్తుకు ఎంతో దోహదపడుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ రమేష్, అధ్యాపక బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

చిన్నారుల చిరునవ్వే నా ఆనందం : సర్పంచ్ మత్రు నాయక్!

దుబ్బతండా పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు..

విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్ల పంపిణీ



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): బాలలే దేశ భవిష్యత్తుకు పునాదులని, ప్రతి చిన్నారి ఉన్నత లక్ష్యాలతో ఎదిగి సమాజానికి ఆదర్శంగా నిలవాలని దుబ్బతండా గ్రామ సర్పంచ్ అంగోత్ మత్రు నాయక్ అన్నారు. కారేపల్లి మండలం దుబ్బతండా గ్రామంలోని ఎంపీపీఎస్ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను సర్పంచ్ మత్రు నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ.. పిల్లల ముఖాల్లో చిరునవ్వు చూడటమే నిజమైన ఆనందమని, బాల్యం ప్రతి ఒక్కరి జీవితంలో ఎంతో విలువైన దశ అని పేర్కొన్నారు. పిల్లలకు చదువుతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, మంచి నడవడిక అలవడాలని, తమ లక్ష్యాలను సాధించే దిశగా పట్టుదలతో ముందుకు సాగాలని సూచించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు కల్పించినప్పుడే బంగారు భవిష్యత్తుకు బాటలు పడతాయని అన్నారు. అనంతరం విద్యార్థులకు స్వీట్లు, చాక్లెట్లు పంపిణీ చేసి బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. చిన్నారులతో సంతోషంగా గడుపుతూ వారిని ఉత్సాహపరిచారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు కిషన్, పంచాయతీ కార్యదర్శి రఘు, సిబ్బంది హిట్లర్, మహేష్, రవి తదితరులు పాల్గొన్నారు.

తెలంగాణ నీటి హక్కుల కోసం జీవితాంతం పోరాడిన విద్యాసాగర్ రావు

ఆర్.విద్యాసాగర్ రావు సేవలు చిరస్మరణీయం

ఘనంగా నివాళులర్పించిన మారబోయిన..రవి యాదవ్





సైబరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : తెలంగాణ సాగునీటి రంగానికి విశేష సేవలందించి, రాష్ట్ర నీటి హక్కుల సాధన కోసం నిరంతరం కృషి చేసిన ప్రముఖ సాగునీటి రంగ నిపుణులు ఆర్. విద్యాసాగర్ రావు జయంతి సందర్భంగా గ్రేటర్ హైదరాబాద్ బీఆర్ఎస్ మాజీ యూత్ వైస్ ప్రెసిడెంట్, శేరిలింగంపల్లి నియోజకవర్గం ఉమ్మడి మూడు డివిజన్ల ఇన్‌చార్జ్ మారబోయిన రవి యాదవ్ ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సమైక్య ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో తెలంగాణ ప్రాంతానికి జరిగిన నీటి కేటాయింపుల అన్యాయాన్ని ఆధారాలతో సహా ప్రజలకు వివరించిన గొప్ప వ్యక్తి ఆర్. విద్యాసాగర్ రావు అని కొనియాడారు. తెలంగాణ ప్రాంతం కోల్పోయిన నీటి వాటాను బొట్టు బొట్టుగా లెక్కగట్టి, గణాంకాలు, వాస్తవాలు, సాంకేతిక అంశాలతో ప్రజలకు అర్థమయ్యేలా వివరించి తెలంగాణ సమాజంలో చైతన్యం తీసుకొచ్చారని పేర్కొన్నారు. తెలంగాణకు సాగునీటి రంగంలో జరుగుతున్న అన్యాయాలను వెలుగులోకి తీసుకురావడమే కాకుండా, నదీ జలాలపై రాష్ట్రానికి ఉన్న హక్కుల గురించి ప్రజల్లో అవగాహన కల్పించడంలో ఆయన కీలక పాత్ర పోషించారని అన్నారు. నీళ్లు, నిజాలు అనే అంశాలను ఆయుధాలుగా చేసుకుని తెలంగాణ ఉద్యమానికి మేధోపరమైన బలాన్ని అందించిన వ్యక్తిగా విద్యాసాగర్ రావు చిరస్థాయిగా నిలిచిపోతారని తెలిపారు. తెలంగాణ రాష్ట్ర సాధనలో నీటి హక్కుల ప్రాధాన్యతను ప్రజలకు తెలియజేసిన ఆయన ఆలోచనలు, పోరాట స్ఫూర్తి నేటి తరానికి మార్గదర్శకమని అన్నారు. తెలంగాణ సాగునీటి రంగ అభివృద్ధి, రైతుల ప్రయోజనాల పరిరక్షణ కోసం ఆయన చేసిన కృషిని ప్రతి ఒక్కరూ స్మరించుకోవాలని మారబోయిన రవి యాదవ్ పిలుపునిచ్చారు. ఆర్.విద్యాసాగర్ రావు ఆశయాలు, సేవలు తెలంగాణ ప్రజల హృదయాల్లో ఎప్పటికీ నిలిచిపోతాయని పేర్కొంటూ మరోసారి ఆయనకు ఘన నివాళులర్పించారు.

పేటలోఘనంగా గ్రంథాల యవారోత్సవాలుప్రారంభం



నారాయణపేట నవంబర్ 14: నారాయణపేట జిల్లా కేంద్రంలోని గ్రంథాలయంలో శనివారం గ్రంథాలయ వారో త్సవాలను ఘనంగా ప్రారం బించారు.ఈ సందర్భంగా సరస్వతీ దేవి,చాచా నెహ్రూ,గ్రంథాలయ పితామ హుడు ఎస్. రంగనాధన్ చిత్ర పటాలకు పూజలు నిర్వహించారు.వారం రోజు ల పాటు వివిధ కార్యక్ర మాలు నిర్వహిస్తున్నట్లు లైబ్రేరియన్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో లైబ్రేరియన్ లుశిల్ప,భారతి,రామ్మోహన్,సిబ్బందిమల్లికార్జున్,కృష్ణయ్య,అన్వర్,భారత్,రఘు,గోవర్ధన్,వెంకటేష్ పాఠకు లు పాల్గొన్నారు.

లైన్స్ క్లబ్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవ వేడుకలు



నారాయణపేట నవంబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో హాని హార్ట్ జాయ్ ప్లే స్కూల్ లో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమాని కి లయన్స్ క్లబ్ అధ్యక్షులు లయన్ రవికుమార్ గౌడ్ అధ్యక్షత వహించి, పాఠ శాల విద్యార్థులకు పండ్ల పంపిణీ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సంద ర్భంగా లయన్ రవికుమార్ గౌడ్ మాట్లాడుతూ, "నేటి బాలలే రేపటి భావి భారత పౌరులు" అని పేర్కొన్నారు. ప్రతి విద్యార్థి క్రమశిక్షణతో, పట్టుదలతో విద్యను అభ్య సించి, ఉన్నత లక్ష్యాలను ఏర్పరచుకొని భవిష్యత్తులో మంచి స్థాయికి చేరుకోవా లని బాలలకు సూచించా రు. విద్య ద్వారానే ఉజ్వల భవిష్యత్తును నిర్మించుకో వచ్చని తెలియజేస్తూ, చిన్నారులందరికీ బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేశారు.ఈ కార్య క్రమంలో మాజీ కౌన్సిలర్ సలీం, లయన్ చక్రవర్తి, అనిల్, పాఠశాల ప్రధానో పాధ్యాయులు, ఉపాధ్యా య బృందం పాల్గొన్నారు.

136 రోజులకు చేరిన లయన్స్ క్లబ్ నిత్య 'అన్న దానం'



నారాయణపేట నవంబర్ 14 : మానవ సేవే మాధవ సేవ అనే లక్ష్యంతో లయ న్స్ క్లబ్ ఆఫ్ నారాయణ పేట ఆధ్వ ర్యంలో ఏడాది పాటు నిర్వహిస్తున్న విల్స్ అండ్ మిల్స్ కార్యక్రమంలో భాగంగా నిర్వహిస్తున్న అన్నదానము కార్యక్రమ ములో భాగంగా శనివారం నాటికి 135వరోజులకు చేరింది. అన్నదాన కార్యక్రమాన్ని లయన్ సత్యనారాయణ దూత స్పాన్సర్ చేశారు.అన్నదాన కార్యక్రమం సత్యనారాయ ణ స్వామి చౌరస్తాలో నిర్వ హించారు.ఈ సందర్భంగా లైన్స్ క్లబ్ అధ్యక్షుడు రవికుమార్ గౌడ్ మాట్లాడు తూ సమా జంలో అవసర మైన వారికి అండగా నిల వడం, సామా జిక బాధ్యత గా భావి స్తూ,లయన్స్ క్లబ్ ద్వారా సేవా కార్య క్రమాలు కొన సాగిస్తున్నామని తెలి పారు.ఈ కార్యక్ర మంలో యులయన్స్ సరిత బట్టాడ్ , శ్రీనివాస్ లాహోటి, కన్నా జగదీష్, పుత్పాక్ రమేష్, డాక్టర్ సచిన్ , కృష్ణమూర్తి తదితరులు పాల్గొన్నారు.

లిటిల్ స్టార్ హైస్కూల్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

సివిల్ జడ్జి జనార్దన్ రెడ్డి



నారాయణపేట నవంబర్ 14:నారాయణపేట : పట్టణంలోని లిటిల్ స్టార్ హైస్కూల్‌లో శనివారం బాలల దినోత్సవ వేడుకల ను ఘనంగా నిర్వహిం చారు.ఈ సందర్భంగా పాఠశాల విద్యార్థులకు వివిధ రకాల ఆటల పోటీలు నిర్వహించగా, విద్యార్థినీ విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా పాల్గొన్నారు. పోటీల్లో ప్రతిభ కనబరిచి విజే తలుగా నిలిచిన విద్యా ర్థులకు పాఠశాల కరస్పాం డెంట్ పి. ఉమామనోహర్ గౌడ్, పాఠశాల అడ్వైజర్ న్యాయవాది పి. సతీష్ కుమార్ గౌడ్ బహుమ తులు అందజేసి అభినం దించారు.ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ పి. ఉమామనోహర్ గౌడ్ మాట్లాడుతూ బాలలే దేశ భవిష్యత్తు అని, ప్రతి విద్యార్థిలో ఏదో ఒక ప్రత్యేక ప్రతిభ దాగి ఉంటుందని, చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్ర మాల్లోనూ పాల్గొనడం ద్వారా విద్యార్థుల్లో ఆత్మవి శ్వాసం, నాయకత్వ లక్షణాలు పెంపొందు తాయని అన్నారు. విద్యా ర్థులు క్రమశిక్షణ, పట్టుదల, కష్టపడే తత్వాన్ని అలవ ర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులసర్వతోముఖాభివృద్ధికి పాఠశాల ఎల్లప్పు డూ ప్రాధాన్యత ఇస్తుందని పేర్కొన్నారు.ఇదే పాఠశా లలో విద్యనభ్యసించిన పూర్వ విద్యార్థి జనార్దన్ రెడ్డి సివిల్ జడ్జిగా ఎంపిక కావడం పాఠశాలకు ఎంతో గర్వకారణమని ఈ సంద ర్భంగా పేర్కొన్నారు. ఆయ న సాధించిన విజయం ప్రస్తుత విద్యార్థులకు గొప్ప స్ఫూర్తి అని కొనియాడారు. అనంతరం జనార్దన్ రెడ్డిని పాఠశాల కరస్పాండెంట్, అడ్వైజర్లు, ఉపాధ్యాయ బృందం శాలువాతో ఘనం గాసన్మానించారు.అనంతరం విద్యార్థుల్లోని సృజనా త్మకతను, కళాత్మక ప్రతిభ ను ప్రోత్సహించే ఉద్దేశంతో డ్యాన్స్ పోటీలు నిర్వహిం చారు. విద్యార్థులు తమ ప్రదర్శనలతో అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్య క్రమంలో పాఠశాల ప్రిన్సి పాల్ సాయిలు, వైస్ ప్రిన్సి పాల్ రేణుక, ఉపాధ్యా యురాలు రేణుక, విద్యా ర్థుల తల్లిదండ్రులు తది తరులు పాల్గొన్నారు.

దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు.. మహిళ మృతి

నాలుగు రోజుల పాటు మృత్యువుతో పోరాడి కన్నుమూత.. నల్లగండ్లలో విషాదం



సైబరాబాద్, నవంబర్ 14(లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ఇంటి కారిడార్‌లో దీపం వెలిగిస్తున్న సమయంలో ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని తీవ్రంగా గాయపడిన మహిళ చికిత్స పొందుతూ మృతి చెందిన ఘటన శేరిలింగంపల్లి మండలం లోని నల్లగండ్లలో చోటుచేసుకుంది. వివరాలు ఇలా ఉన్నాయి.. నల్లగండ్ల లోని త్రిశాల సాఫ్రాన్ నివాస ప్రాంతానికి చెందిన బి. లక్ష్మి (55), భర్త శేషాచార్యులు, సంగీత అధ్యాపకురాలి గా పనిచేస్తున్నారు. ఆమెకు ఒక కుమారుడు, ఒక కుమార్తె ఉన్నారు. నవంబర్ 9వ తేదీ సాయంత్రం సుమారు 6:45 గంటల సమయంలో ఆమె ఇంటి కారిడార్‌లో దీపం వెలిగిస్తుండగా ప్రమాదవశాత్తు మంటలు అంటుకుని తీవ్ర కాలిన గాయాలయ్యాయి. ఆ సమయంలో బెడ్‌రూమ్‌లో ఉన్న ఆమె కుమార్తె హరి చందన తల్లి కేకలు విని వెంటనే హాల్‌లోకి వెళ్లి చూడగా, తల్లి మంటల్లో కాలిన గాయాలతో కనిపించారు. వెంటనే స్పందించిన పొరుగువారు నీళ్లు పోసి, దుప్పటి కప్పి మంటలను ఆర్పారు. అనంతరం ఆమెను చికిత్స నిమిత్తం సిటిజన్స్ ఆసుపత్రికి తరలించారు. అక్కడ ప్రాథమిక చికిత్స అనంతరం మెరుగైన వైద్యం కోసం వెంటిలేటర్‌పై బంజారాహిల్స్‌లోని కేర్ ఆసుపత్రికి తరలించారు. అయితే, నాలుగు రోజుల పాటు చికిత్స పొందిన బి.లక్ష్మి నవంబర్ 13వ తేదీన తీవ్ర కాలిన గాయాల కారణంగా మృతి చెందారు. ఈ ఘటనపై పోలీసులు కేసు నమోదు చేసి తదుపరి దర్యాప్తు చేపట్టారు.

నిరుద్యోగ యువతకు ఇస్తామన్న రెండు లక్షల ఉద్యోగాలు ఇచ్చినాకనే రాహుల్ గాంధీ ఢిల్లీకి పోవాలే ...

నిరుద్యోగులకు మోసం చేయడమే రాహుల్ గాంధీ మాటమీద నిలబడమా రేవంత్ రెడ్డి.

బి ఆర్ ఎస్ పి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నిరుద్యోగ యువతకు ఇస్తామన్న 2లక్షల ఉద్యోగాలు ఇచ్చినాకనే, హైదరాబాద్ వచ్చిన నాగార్జున రాహుల్ గాంధీ ఢిల్లీకి పోవాలే అని బీఆర్ఎస్వి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బొమ్మరబోయిన నాగార్జున ముదిరాజ్ డిమాండ్ చేశారు . శనివారం స్థానిక జిల్లా పార్టీ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు.నిరుద్యోగులను మోసం చేయడం రాహుల్ గాంధీ మాటమీద నిలబడమా అని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నీ ప్రశ్నించారు.భారత్ సమ్మిట్ పేరుమీద వందల కోట్ల రూపాయలు ప్రజాధనాన్ని దుర్వినియోగం చేస్తూ రాహుల్ గాంధీని హైదరాబాద్ తీసుకురావడాన్ని తీవ్రంగా వ్యతిరేకించారు.గతంలో 2023 ఎన్నికల సమయంలో ఇదే రాహుల్ గాంధీ చిక్కడపల్లి, అశోక్ నగర్ లో మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వస్తే వంద రోజుల్లోనే 2లక్షల ఉద్యోగాలు భర్తీ చేస్తామని నిరుద్యోగులకు హామీ ఇచ్చారని రాహుల్ గాంధీ ఇచ్చిన హామీల అమలుకోరుతూ నిరుద్యోగులు ప్రశ్నిస్తే లాఠీచార్జి చేసి కేసులు పెట్టారని.. ఇపుడు ఏ ముఖం పెట్టుకోని తెలంగాణకు వచ్చారని ప్రశ్నించారు. నేడు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రాహుల్ గాంధీ మాట తప్పడని, ఆయన మొట్టాడితే చరిత్రలో లిఖించబడినట్లే అని పొగుడుతున్నాడని నిరుద్యోగులను మోసం చేయడమే రాహుల్ మాట మీద ఉండడమా అని ఎద్దేవా చేశారు.వందలకోట్ల రూపాయలు దుర్వినియోగం చేస్తూ కాంగ్రెస్ సమ్మిట్ పెట్టుకుంటారు. కానీ ఎస్సీ,ఎస్టీ,బీసీ, మైనారిటీ గురుకుల విద్యార్థులకు స్కాలర్ షిప్, ఫీజు రీయింబర్స్మెంట్ బకాయిలు చెల్లించడానికి ముఖ్యమంత్రికి మనసు రాదని పేర్కొన్నారు.ఇప్పటికైనా రాహుల్ గాంధీ తెలంగాణలో కాంగ్రెస్ పాలనను దారిలో పెట్టి ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే విధంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి శిక్షణ ఇచ్చి పోవాలని ఎద్దేవా చేశారు. ఈ విలేకరుల సమావేశంలో బీఆర్ఎస్వి రాష్ట్ర కార్యదర్శి చల్లా కోటేష్ యాదవ్, నాయకులు కోట్ల అశోక్ రెడ్డి, కొండేటి మురళి, కన్నెబోయిన వంశీ, కాడింగు శ్రీకాంత్, ప్రశాంత్, వెంకన్న, మనోజ్ కుమార్, లోకేష్ తదితరులు పాల్గొన్నారు.

ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా ఉచిత వైద్య పరీక్షలు

మధుమేహంపై అవగాహనతోనే వ్యాధి నియంత్రణ..

రామస్వామి యాదవ్




శేరిలింగంపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): ప్రపంచ మధుమేహ వ్యాధి దినోత్సవాన్ని పురస్కరించుకుని చందానగర్‌లోని పీజేఆర్ స్టేడియంలో శనివారం ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఉచిత వైద్య పరీక్షలు నిర్వహించారు. ఉదయం 6.15 నుంచి 9.45 గంటల వరకు ఓమెగా, పీఆర్‌కే ఆసుపత్రుల సౌజన్యంతో మధుమేహం, రక్తపోటు, పల్స్ పరీక్షలు చేపట్టారు. ఈ సందర్భంగా 109 మందికి వైద్య పరీక్షలు నిర్వహించారు. అసోసియేషన్ కన్వీనర్ తాడిబోయిన రామస్వామి యాదవ్ మాట్లాడుతూ.. ప్రపంచవ్యాప్తంగా సుమారు 58.9 కోట్ల మంది పెద్దలు మధుమేహంతో బాధపడుతున్నారని, మారుతున్న జీవనశైలి, ఆహారపు అలవాట్ల కారణంగా చిన్నా, పెద్దా తేడా లేకుండా ఈ వ్యాధి బారిన పడుతున్న వారి సంఖ్య పెరుగుతోందన్నారు. మధుమేహం ఒక దీర్ఘకాలిక వ్యాధి అని, గుండె, నరాలు, మూత్రపిండాలు, కంటి చూపుపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ఈ ఏడాది ప్రపంచ మధుమేహ దినోత్సవ నినాదం 'మధుమేహంపై ముందస్తు చర్య' అని పేర్కొన్నారు. మధుమేహం ప్రధానంగా టైప్-1, టైప్-2, గర్భధారణ సమయంలో వచ్చే జెస్టేషనల్ డయాబెటిస్ అనే మూడు రకాలుగా ఉంటుందని వివరించారు. తరచూ మూత్ర విసర్జన, అధిక దాహం, నీరసం, ఆకలి పెరగడం, ఆకస్మికంగా బరువు తగ్గడం, కంటి చూపు మందగించడం, చేతులు, కాళ్లలో స్పర్శ తగ్గడం వంటి లక్షణాలు కనిపిస్తే వైద్యులను సంప్రదించాలని సూచించారు. వ్యాధి నివారణ, నియంత్రణకు సమతుల్య పోషకాహారం, క్రమం తప్పని వ్యాయామం, యోగా, ధ్యానం, తృణధాన్యాలు, పీచు పదార్థాలు అధికంగా ఉండే ఆహారం తీసుకోవాలని, వైద్యుల సూచనల మేరకు మందులు వాడుతూ క్రమం తప్పకుండా రక్తంలో గ్లూకోజ్ స్థాయిలను పరీక్షించుకోవాలని కోరారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, ముందస్తు పరీక్షలు, అవగాహనతో మధుమేహ సమస్యలను నియంత్రించవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఫ్రెండ్స్ వెల్ఫేర్ అసోసియేషన్ సభ్యులు జనార్ధన్, ఎం.ఎస్.నారాయణ, పాలం శ్రీను, నారాయణరెడ్డి, కౌండిన్యశ్రీ నందూరి వెంకటేశ్వరరాజు, బాల్ రాజ్, ఆసుపత్రి ప్రతినిధులు జాకీర్ హుస్సేన్, సందీప్, తదితరులు పాల్గొన్నారు.

శేరిలింగంపల్లి జోన్‌లో ఇంజనీరింగ్ పనులపై జోనల్ కమిషనర్ సమీక్ష

-అభివృద్ధి పనులు వేగవంతం చేయాలి.. నాణ్యత ప్రమాణాలు

-తప్పనిసరిగా పాటించాలి.. నారాయణ్ అమిత్



సైబరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : శేరిలింగంపల్లి జోన్ పరిధిలో చేపడుతున్న వివిధ ఇంజనీరింగ్ అభివృద్ధి పనుల పురోగతిపై జోనల్ కమిషనర్ నారాయణ్ అమిత్ జోనల్ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఈ, అన్ని సర్కిళ్ల ఈఈలు, డీఈఈలు, ఏఈలు, హెచ్‌డి తదితర అధికారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా మోడల్ రోడ్లు, జంక్షన్ల అభివృద్ధి, క్రీడా ప్రాంగణాలు, 'వర్క్ ఫ్రమ్ పార్క్', 'వన్ వార్డ్ ఎవ్రీ డే' కార్యక్రమాల పురోగతిని సమీక్షించారు. పూర్తయిన పనులకు సంబంధించిన ఎం.బి. రికార్డులను వెంటనే నమోదు చేయాలని, ప్రతి పనికి సంబంధించిన వివరాలతో పూర్తిస్థాయి బోర్డులు ఏర్పాటు చేయాలని ఆదేశించారు. పనుల వీడియోలను చిత్రీకరించి ప్రాజెక్టు నిర్వహణ విభాగానికి పంపించాలని సూచించారు. మై క్యూర్ ఫిర్యాదులు, ఎక్స్ సామాజిక మాధ్యమం, పత్రికల్లో వచ్చే ప్రతికూల వార్తలు, ప్రజావాణి ఫిర్యాదులను సత్వరమే పరిష్కరించాలని స్పష్టం చేశారు. ఫుట్‌పాత్‌లు, శ్మశాన వాటికలు, జంక్షన్లు, ఫ్రీ లెఫ్ట్‌ల అభివృద్ధితో పాటు నీరు నిలిచే ప్రాంతాల సమస్యల పరిష్కారానికి ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. ప్రతి పనిలో నాణ్యత ప్రమాణాలు పాటించాలన్నారు. ఇటీవల మంజూరైన ఇంకుడు గుంతలు, విలీన ప్రాంతాల మురుగునీటి కాలువల నిర్మాణ పనులను వెంటనే ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలని అధికారులకు ఆదేశించారు.

ఉద్యమకారులు, ఆడెపు హనుమయ్య మృతి పట్ల బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ సంతాపం

హనుమయ్య మరణం తీరని లోటు



అదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 14 : 2001 నుండి టిఆర్ఎస్ (బిఆర్ఎస్) పార్టి ఆవిర్భావము నుండి తెలంగాణ ఉద్యమంలో క్రియశీలక పాత్ర పోషించిన బోథ్ నియోజకవర్గంలోని నెరడిగొండ మండలం కుమారి గ్రామనికి చెందిన తెలంగాణ ఉద్యమకారుడు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు ఆడెపు హనుమయ్య శుక్రవారం రాత్రి అనారోగ్యంతో కన్నుమూశారు. విషయం తెలుసుకున్న బోథ్ ఎమ్మెల్యే అనిల్ జాదవ్ తీవ్ర సంతాపం ప్రకటించారు. తెలంగాణ రాష్ట్ర సాధన ఉద్యమంలో ముందుండి నడిచిన ఆయన, ప్రజా సేవలోనూ తనదైన ముద్ర వేశారని తాను లేకపోవడంతో ఎంతో బాధకలిగిస్తుందని అన్నారు. నిబద్ధత గల ఒక గొప్ప నాయకుడిని కోల్పోవడం పార్టీకి, గ్రామానికి తీరని లోటని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఆయన ఆత్మకు శాంతి చేకూరాలని ప్రార్థిస్తూ, కుటుంబ సభ్యులకు తన ప్రగాఢ సానుభూతిని తెలిపారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌లో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం




ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఏఐ, డిజిటల్ మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం, ఏకాగ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మరిన్ని ఏసీలు ఏర్పాటు చేస్తామని, ఇతర మండలాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించేలా కృషి చేస్తామని తెలిఎ ారు. జీపీఓ, డీఎస్సీ పోస్టుల భర్తీ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు.అదనపు కలెక్టర్ చిత్రు మాట్లాడుతూ, గ్రంథాలయంలో కల్పించిన ఆధునిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఏకాగ్రత పెరుగుతాయని, విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, 12 మండల గ్రంథాలయాల పునరుద్ధరణతో పాటు ఏసీలు, కూలర్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 12 శాఖా గ్రంథాలయాలు, 13 పౌర పఠన మందిరాల ద్వారా సేవలు అందిస్తున్నామని, 1,36,680 పుస్తకాలు, 16,581 మంది సభ్యులు ఉన్నారని కార్యదర్శి వివరించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కవి సమ్మేళనం, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 20న ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రకాష్, శ్రీకాంత్, భండారి పోచన్న, జోగు రవి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, మీడియా ప్రతినిధులు పాల్గ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ర తెండెర్

ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ దుర్గం శేఖర్‌కు ఘన సన్మానం

సీనియర్ న్యూట్రిషన్ వరల్డ్ వెల్నెస్ కోచ్ దుర్గ భాస్కర్ రెడ్డి దంపతుల ఆధ్వర్యంలో అభినందనలులి



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 14 :ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్‌గా ఇటీవల నియమితులైన దుర్గం శేఖర్‌ను ఆయన నివాసంలో ఎస్.ఆర్. న్యూట్రిషన్ వరల్డ్, ఆదిలాబాద్ నిర్వాహకులు ఘనంగా సన్మానించారు. ఈ సంద ర్భంగా రాజమండ్రి, ఆంధ్రప్రదే ్‌కు చెందిన సీనియర్ న్యూట్రిషన్ వరల్డ్ వెల్నెస్ కోచ్ దుర్గ భాస్కర్ రెడ్డి దంపతులతో పాటు శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్ రెడ్డి, దుర్గ, సంజన కలిసి దుర్గం శేఖర్‌కు పూల బొకే అందించి, శాలువా కప్పి ఘనంగా అభినందనలు తెలియజేశారు. ఈ సందర్భంగా దుర్గం శేఖర్‌కు హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, రాజకీయంగా మరింత ఉన్నత స్థాయికి ఎదిగి, భవిష్యత్తులో మరిన్ని ఉన్నత పదవులు చేపట్టాలని ఆకాంక్షించారు.

అక్షరాల ఆలయం విజ్ఞానానికి నిలయం గ్రంథాలయాలు: తంగళ్లపల్లి శ్రీవాణి రవికుమార్

భువనగిరిలో 59 వ గ్రంథాలయ వార్షికోత్సవాలు



యాదాద్రి భువనగిరి జిల్లా ప్రతినిధి భువనగిరి నవంబర్ 14 (లోకల్ గైడ్) : భువనగి జిల్లా కేంద్రం లోని గ్రంథాలయంలో 59వ వార్షికోత్సవ వేడుకలను జిల్లా గ్రంథాలయ చైర్మన్ అవైస్ చిస్తీ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మున్సిపల్ చైర్మన్ తంగళ్ళపల్లి శ్రీవాణి రవికుమార్ ముఖ్య అతిథిగా హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ... గ్రంథాలయం అంటే అక్షరాల ఆలయం విజ్ఞానానికి నిలయం గ్రంథాలయాలు అని అన్నారు. ఫోన్ సమాచారం ఇస్తుంది, పుస్తకం సంస్కారం ఇస్తుందని అన్నారు. ప్రతి విద్యార్థి రోజూ 30 నిమిషాలు పుస్తకం చదవాలని, పుట్టినరోజుకు కేక్ కాదు పుస్తకం బహుమతిగా ఇవ్వాలని పిలుపునిచ్చారు. గ్రంథాలయ అభివృద్ధికి మున్సిపాలిటీ తరపున పూర్తి సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు, కాంగ్రెస్ నాయకులు, గ్రంథాలయ అధికారులు, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

మియాపూర్ సర్కిల్‌లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాలపై ప్రత్యేక దృష్టి.. బక్షి కుంట చెరువు పరిశుభ్రతపై అధికారుల సమీక్ష





సైబరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎంసీ) పరిధిలో కొనసాగుతున్న ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మియాపూర్ సర్కిల్-48 పరిధిలోని పారిశుధ్య సేవలు సక్రమంగా అందని, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల్లో అధికారులు ప్రత్యేక తనిఖీలు నిర్వహించారు. ఎస్ఎలపీజెడ్ డిప్యూటీ కమిషనర్ మహీధర మహీ అపర్ణ రోడ్డులోని పలు ప్రాంతాలను పరిశీలించారు. ఈ తనిఖీల్లో డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్, పారిశుధ్య వనరుల ప్రతినిధి, శానిటరీ ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు. రోడ్ల పరిశుభ్రత, చెత్త తొలగింపు, ఇంటింటి చెత్త సేకరణ పనితీరును సమీక్షించారు. ప్రతిరోజూ క్రమం తప్పకుండా పారిశుధ్య పనులు చేపట్టాలని, ఎక్కడా చెత్త పేరుకుపోకుండా నిరంతర పర్యవేక్షణ కొనసాగించాలని సిబ్బందిని ఆదేశించారు. అనంతరం దీప్తిశ్రీనగర్ వార్డులోని బక్షి కుంట చెరువును సందర్శించి, స్థానిక నివాస సంక్షేమ సంఘాల ప్రతినిధులతో సమావేశమయ్యారు. చెరువు పరిసరాల పరిశుభ్రత, చెత్త వేయకుండా నివారణ చర్యలు, పర్యావరణ పరిరక్షణలో స్థానిక ప్రజల భాగస్వామ్యంపై చర్చించారు. పారిశుధ్య సేవలు అందని ప్రాంతాలను గుర్తించి సమస్యలను తక్షణమే పరిష్కరించాలని, మియాపూర్ సర్కిల్ పరిధిలో నిరంతరం పరిశుభ్రతను కొనసాగించాలని డిప్యూటీ కమిషనర్ సంబంధిత అధికారులకు ఆదేశించారు.

గీతాంజలి స్కూల్లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

-- ఆకట్టుకున్న ఫైర్ రవి మ్యాజిక్ షో





లోకల్ గైడ్ న్యూస్: ముదిగొండ : ముదిగొండ మండలం గోకినేపల్లి గ్రామంలో బాలల దినోత్సవాన్ని సందర్భంగా గీతాంజలి స్కూల్లో వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన మ్యాజిక్ షో చిన్నారులను ఎంతగానో ఆకట్టుకుంది. మ్యాజిక్ ప్రదర్శనలతో విద్యార్థులు ఆనందోత్సాహాల్లో మునిగిపోయారు.ఈ కార్యక్రమంలో పాఠశాల కరస్పాండెంట్. నాసరయ్య, ప్రిన్సిపాల్ శోభారాణి మరియు ఉపాధ్యాయులు పాల్గొన్నారు విద్యార్థులతో కలిసి వేడుకలను ఉత్సాహంగా నిర్వహించారు. విద్యార్థులలో సృజనాత్మకతను, ఆనందాన్ని పెంపొందించేలా ఇలాంటి కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని ఉపాధ్యాయులు పేర్కొన్నారు. చిన్నారుల నవ్వుల మధ్య, ఆటపాటలతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఉపాధ్యాయులు శుభాకాంక్షలు తెలియజేశారు

రేగులగూడెం పేదల కల నెరవేర్చిన సర్పంచ్ వీసం మోతి వీరస్వామి..!

ఇందిరమ్మ ఇళ్లు, పింఛన్లు, రేషన్ కార్డుల మంజూరుతో లబ్ధిదారుల్లో ఆనందం

అడ్డగోడ ఐలయ్య చేతుల మీదుగా పథకాల పంపిణీ..

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న పేదల కలలు నెరవేరడంతో రేగులగూడెం గ్రామంలో ఆనందం వెల్లివిరిసింది. ఇందిరమ్మ ఇళ్లు, వృద్ధాప్య పింఛన్లు, నూతన రేషన్ కార్డులు, 100 రోజుల ఉపాధి హామీ జాబ్ కార్డులు మంజూరు కావడంతో లబ్ధిదారుల ముఖాల్లో సంతోషం కనిపించింది. శనివారం రేగులగూడెం గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన గ్రామసభలో లబ్ధిదారులకు ఆయా పథకాల పత్రాలను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీసం మోతి వీరస్వామి మాట్లాడుతూ.. గ్రామంలోని అర్హులైన ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా తన వంతు కృషి చేస్తున్నానని తెలిపారు. ఎన్నో సంవత్సరాలుగా ఎదురుచూస్తున్న పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్ల మంజూరు పత్రాలు, కొత్త రేషన్ కార్డులతో పాటు ఉపాధి హామీ జాబ్ కార్డులను అందించడం సంతోషంగా ఉందన్నారు. గ్రామ అభివృద్ధితో పాటు ప్రజా సమస్యల పరిష్కారానికి నిరంతరం కృషి చేస్తానని పేర్కొన్నారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన జిల్లా కాంగ్రెస్ నాయకులు, దేవస్థానం మాజీ చైర్మన్ అడ్డగోడ ఐలయ్య మాట్లాడుతూ.. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి పేద కుటుంబానికి చేరేలా పంచాయతీ పాలకవర్గ సభ్యులు కృషి చేయాలని సూచించారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ప్రభుత్వం మంజూరు చేసిన రూ.5 లక్షల ఆర్థిక సహాయాన్ని సద్వినియోగం చేసుకొని ఇళ్ల నిర్మాణాలు చేపట్టాలని కోరారు. గ్రామంలో తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక చర్యలు తీసుకోవాలని సూచించారు. స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నాయకత్వంలో అర్హులైన ప్రతి పేదవారికి ఇళ్లు, పింఛన్లు మంజూరయ్యేలా కృషి చేస్తామని తెలిపారు. అలాగే గేటు కారేపల్లి మొండి గేటు నుంచి అనంతారం వరకు రహదారి మంజూరైందని, త్వరలోనే ఎమ్మెల్యే చేతుల మీదుగా పనులు ప్రారంభం కానున్నాయని వెల్లడించారు.

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు

రేగులగూడెం ఎంపీపీఎస్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ వీసం మోతి వీరస్వామి ముఖ్య అతిథిగా హాజరై తన చేతుల మీదుగా వేడుకలను ప్రారంభించారు. భారత తొలి ప్రధాని పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకొని బాలల దినోత్సవ ప్రాముఖ్యతను వివరించారు. పిల్లలు చదువుతో పాటు క్రమశిక్షణ, మంచి నడవడిక అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. విద్యార్థులతో ఆప్యాయంగా ముచ్చటించి వారికి బాలల దినోత్సవ శు భాకాంక్షలు తెలిపారు. విద్యార్థుల ఆనందోత్సాహాల మధ్య వేడుకలు సందడిగా సాగాయి. ఈ కార్యక్రమాల్లో ఉప సర్పంచ్ ఆవుల సత్యనారాయణ, పాలకవర్గ సభ్యులు, గేటు కారేపల్లి జీపీఓ వెంకటేశ్వరరావు, పంచాయతీ కార్యదర్శి ఈసం రవికుమార్, ఆరోగ్య సిబ్బంది, అంగన్‌వాడీ కార్యకర్తలు, పాఠశాల ఉపాధ్యాయులు, గ్రామ పెద్దలు, లబ్ధిదారులు, గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

నేర సమీక్షా సమావేశం నిర్వహించిన జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

పెండింగ్ కేసుల దర్యాప్తును వేగవంతం చేయాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి. లోకల్ గైడ్ : జిల్లాలో నేర నియంత్రణ, పెండింగ్ కేసుల దర్యాప్తు పురోగతి, నేరాల నివారణకు చేపడుతున్న చర్యలు, సాంకేతిక పరిజ్ఞానం వినియోగం తదితర అంశాలపై జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్ పోలీసు అధికారులతో నేర సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లాలో నమోదవుతున్న నేరాల తీరును, కేసుల దర్యాప్తు పురోగతిని సమగ్రంగా సమీక్షించిన ఎస్పీ గారు, ప్రతి కేసులో నాణ్యమైన దర్యాప్తు చేపట్టి, నిందితులకు శిక్ష పడే విధంగా పక్కా ఆధారాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు.పెండింగ్‌లో ఉన్న కేసుల దర్యాప్తును వేగవంతం చేసి, కేసుల పరిష్కారంలో నాణ్యతతో పాటు నిర్దిష్ట కాలపరిమితిని తప్పనిసరిగా పాటించాలని సూచించారు.కేసుల దర్యాప్తును మరింత శాస్త్రీయంగా, పారదర్శకంగా, సమర్థవంతంగా చేపట్టేందుకు 'ఈ-సాక్ష్య' యాప్‌ను ప్రతి దర్యాప్తు అధికారి తప్పనిసరిగా సద్వినియోగం చేసుకోవాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ ఆదేశించారు.కేసు దర్యాప్తులో భవిష్యత్‌లో ఎలాంటి సందేహాలకు తావులేకుండా ఆధారాలను పద్ధతిగా భద్రపరచడంతో పాటు, కోర్టులో నిందితులకు శిక్ష పడే విధంగా దర్యాప్తు ప్రక్రియను శాస్త్రీయ ఆధారాలతో బలోపేతం చేయాలని ఎస్పీ గారు సూచించారు. పోలీస్ స్టేషన్లలో రికార్డుల నిర్వహణ, కేసుల వివరాల నమోదు, దర్యాప్తు పురోగతి, సి సి టి ఎన్ ఎస్, ఈ సాక్ష్య వంటి సాంకేతిక వ్యవస్థల వినియోగంపై అధికారులకు పలు సూచనలు చేశారు. కేసులకు సంబంధించిన వివరాలను ఎప్పటికప్పుడు సక్రమంగా నమోదు చేసి, అందుబాటులో ఉన్న సాంకేతిక పరిజ్ఞానాన్ని పూర్తి స్థాయిలో వినియోగించుకోవాలని తెలిపారు. నేరాల నియంత్రణతో పాటు ముందస్తు నేర నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ఎస్పీ గారు ఆదేశించారు. పాత నేరస్తులు, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిరంతరం నిఘా కొనసాగించాలని, అనుమానాస్పద కార్యకలాపాలపై తక్షణమే స్పందించాలని సూచించారు. నేరాలు జరిగిన తర్వాత స్పందించడంతో పాటు నేరాలు జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టడమే పోలీసుల ప్రధాన బాధ్యత అని పేర్కొన్నారు. బీట్ పోలీసింగ్‌ను మరింత బలోపేతం చేసి, స్థానికంగా సమస్యాత్మక ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రాంతాలను గుర్తించి నిరంతర పర్యవేక్షణ చేపట్టాలని ఆదేశించారు.నేరాల నియంత్రణ, నేరస్తుల కదలికలను గుర్తించడం, నేరాల ఛేదనలో సీసీ కెమెరాలు కీలక పాత్ర పోషిస్తున్నందున పట్టణాలు, ప్రధాన కూడళ్లు, రద్దీ ప్రాంతాలు, నేరాలు జరిగే అవకాశం ఉన్న ప్రదేశాలు, ముఖ్యమైన రహదారుల వద్ద సీసీ కెమెరాల ఏర్పాటును మరింత విస్తరించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. ప్రజలు, వ్యాపార సంస్థలు, స్థానిక సంస్థల సహకారంతో మరిన్ని ప్రాంతాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసేలా చర్యలు తీసుకోవాలని తెలిపారు. ఇప్పటికే ఏర్పాటు చేసిన కెమెరాలు నిరంతరం పనిచేసేలా వాటి పనితీరును ఎప్పటికప్పుడు పరిశీలించాలని, సాంకేతిక లోపాలు ఉంటే వెంటనే సరిచేయించాలని అధికారులను ఆదేశించారు.ప్రస్తుతం పెరుగుతున్న సైబర్ నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక దృష్టి సారించాలని ఎస్పీ గారు అధికారులను ఆదేశించారు. సైబర్ మోసాల పట్ల ప్రజలను అప్రమత్తం చేయాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం, వినియోగంపై నిరంతర నిఘా కొనసాగించాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు.మాదకద్రవ్యాల సరఫరా గొలుసును గుర్తించి, అక్రమ రవాణాకు పాల్పడుతున్న వ్యక్తులపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. యువత మాదకద్రవ్యాలకు బానిస కాకుండా పాఠశాలలు, కళాశాలలు, గ్రామాలు, పట్టణ ప్రాంతాల్లో అవగాహన కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించాలని సూచించారు. అక్రమ రవాణా, ఇసుక అక్రమ మైనింగ్, పీడీఎస్ బియ్యం మరియు ఇతర నిత్యావసర వస్తువుల అక్రమ తరలింపులు జరగకుండా ప్రత్యేక నిఘా ఏర్పాటు చేయాలి అన్నారు.ప్రజలు పోలీస్ స్టేషన్‌కు వచ్చినప్పుడు వారి సమస్యలను సానుకూలంగా విని, చట్టపరమైన పరిధిలో సత్వర పరిష్కారం చూపాలని ఎస్పీ శరత్ చంద్ర పవార్ సూచించారు. బాధితుల ఫిర్యాదులపై నిర్లక్ష్యం లేకుండా స్పందించాలని, ప్రజలకు న్యాయం అందించే విషయంలో అధికారులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని తెలిపారు. జిల్లాలో శాంతిభద్రతల పరిరక్షణతో పాటు నేర నియంత్రణ, నేరాల ఛేదన, కేసుల దర్యాప్తు, కోర్టు కేసుల్లో శిక్షల శాతం పెంపు వంటి అంశాలపై అధికారులు నిరంతరం దృష్టి సారించాలని ఆదేశించారు.ఈ సమావేశంలో అదనపు ఎస్పీ రమేష్, డీఎస్పీలు,మల్లారెడ్డి,శివరాం రెడ్డి,శ్రీనివాస్ రావు, లక్ష్మి నారాయణ,సీఐలు, ఎస్ఐలు మరియు సంబంధిత పోలీస్ అధికారులు పాల్గొన్నారు.

సర్పంచులంతా సంక్షేమ పథకాల అమలులో ముందుండాలి..

భూక్యా రంజిత్ కుమార్ పిలుపు!

ఎమ్మెల్యే రాందాస్ నాయక్ చొరవతో పేదలకు ప్రభుత్వ పథకాల ఫలాలు.. ప్రతి కుటుంబానికీ బీమా భరోసా అందేలా కృషి చేయాలి



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్) : రాష్ట్రంలోని ప్రతి కుటుంబానికి ఆర్థిక భద్రత కల్పించాలనే లక్ష్యంతో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రవేశపెట్టనున్న కుటుంబ బీమా పథకాన్ని అర్హులైన ప్రతి ఒక్కరికీ చేరవేయడంలో గ్రామ సర్పంచులు బాధ్యతాయుతంగా వ్యవహరించాలని సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షులు భూక్యా రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు. పేద కుటుంబాలకు ఆపద సమయంలో అండగా నిలిచే ఈ పథకంపై గ్రామాల్లో విస్తృత అవగాహన కల్పించాలని, అర్హులైన ఏ ఒక్క కుటుంబం కూడా ప్రయోజనాలకు దూరం కాకుండా చూడాలని సర్పంచులకు సూచించారు. ఈ నెల 19న మాజీ ప్రధాని ఇందిరాగాంధీ జయంతి సందర్భంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కుటుంబ బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. ప్రతి ఇంటికీ బీమా రక్షణ కల్పించాలనే ప్రభుత్వ లక్ష్యం పేద, మధ్యతరగతి కుటుంబాలకు ఆర్థిక భరోసానిస్తుందని పేర్కొన్నారు.

సర్పంచులదే కీలక బాధ్యత!

గ్రామాల్లో ప్రజలకు అందుబాటులో ఉండే సర్పంచులు ప్రభుత్వ సంక్షేమ పథకాల అమలులో చురుకైన పాత్ర పోషించాలని రంజిత్ కుమార్ కోరారు. కుటుంబ బీమా పథకం ప్రయోజనాలు, అర్హతలపై ప్రజలకు అవగాహన కల్పించి, అవసరమైన సహకారం అందించాలని సూచించారు. గ్రామస్థాయిలో సర్పంచులు ప్రత్యేక చొరవ తీసుకుంటే ప్రభుత్వ సంక్షేమ ఫలాలు ప్రతి గడపకూ చేరుతాయని అన్నారు.

ఎమ్మెల్యే చొరవతో అభివృద్ధికి ప్రాధాన్యత!

వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ నిరంతరం ప్రజలకు అందుబాటులో ఉంటూ పేదలు, బడుగు బలహీన వర్గాల సమస్యల పరిష్కారానికి కృషి చేస్తున్నారని తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నారని పేర్కొన్నారు. ఎమ్మెల్యే నాయకత్వంలో నియోజకవర్గ అభివృద్ధితో పాటు సింగరేణి మండలాన్ని అన్ని రంగాల్లో అభివృద్ధి చేసి ఆదర్శ మండలంగా తీర్చిదిద్దేందుకు కృషి జరుగుతోందన్నారు. ఉచిత బియ్యం పంపిణీ, కొత్త రేషన్ కార్డులు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, రైతు భరోసా, పంటలకు బోనస్, రైతు రుణమాఫీ, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ వంటి సంక్షేమ పథకాలతో పాటు కుటుంబ బీమా ప్రయోజనాలు కూడా అర్హులైన ప్రతి కుటుంబానికి అందేలా సర్పంచులంతా సమన్వయంతో కృషి చేయాలని భూక్యా రంజిత్ కుమార్ పిలుపునిచ్చారు.

సైబరాబాద్‌లో 76 వార్డుల్లో ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

79 చెత్త పేరుకుపోయే ప్రాంతాల శుభ్రత.. 197.88 మెట్రిక్ టన్నుల చెత్త తరలింపు



సైబరాబాద్, నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి కృష్ణ) : సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ (సీఎం) పరిధిలో చేపట్టిన ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా రెండో రోజు శనివారం అన్ని జోన్ల పరిధిలోని 76 వార్డుల్లో విస్తృతంగా పారిశుధ్య పనులు నిర్వహించారు. పారిశుధ్య సేవలు అందని, నిర్లక్ష్యానికి గురైన ప్రాంతాల పరిశుభ్రతపై ప్రత్యేక దృష్టి సారించారు. ఈ కార్యక్రమంలో భాగంగా 179 చెత్త పేరుకుపోయే ప్రాంతాలను (జివిపిఎస్) శుభ్రం చేయడంతో పాటు 147.5 రోడ్డు మార్గాలు, ప్రాంతాల్లో పారిశుధ్య పనులు చేపట్టారు. అలాగే 64 ఖాళీ స్థలాల్లో చెత్తను తొలగించారు. మొత్తం 161 వాహన ట్రిప్పుల ద్వారా 197.88 మెట్రిక్ టన్నుల చెత్తను సేకరించి తరలించారు. నిరుపయోగంగా వదిలేసిన వాహనాలకు సంబంధించి 64 నోటీసులు జారీ చేశారు. కొత్తగా అభివృద్ధి చెందుతున్న కాలనీలు, విస్తరించిన లేఅవుట్లు, పారిశుధ్య సేవలు సక్రమంగా అందని ప్రాంతాల్లో ప్రత్యేక చర్యలు చేపట్టారు. చెత్త పేరుకుపోయే ప్రాంతాలను పూర్తిగా నిర్మూలించి ప్రజలకు పరిశుభ్రమైన, ఆరోగ్యకరమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా సీఎంసీ ఈ కార్యక్రమాన్ని కొనసాగిస్తోంది..

శ్రీ సరస్వతి విద్యానికేతన్‌లో బాలల దినోత్సవ వేడుకలు

బాలల ఆనందమే పాఠశాల పండుగ : పాఠశాల డైరెక్టర్ లిఖిత



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : శ్రీ సరస్వతి విద్యానికేతన్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలను శనివారం ఎంతో ఉత్సాహంగా, వినూత్నంగా నిర్వహించారు. పిల్లల ఆనందమే లక్ష్యంగా చేపట్టిన ఈ వేడుకల్లో జంతు వేషధారణలు, ఆశీర్వాద వృక్షాలు, బహుమతులు, వివిధ ఆటపాటలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. కార్యక్రమంలో భాగంగా విద్యార్థులు వివిధ జంతువుల వేషధారణలతో సందడి చేశారు. చిన్నారుల రంగురంగుల వేషధారణలు, ఉత్సాహభరితమైన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ప్రతి తరగతికి ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన ఆశీర్వాద వృక్షాలు వేడుకల్లో ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తరగతి ఉపాధ్యాయులు విద్యార్థులకు వ్యక్తిగతంగా ఆశీస్సులు అందిస్తూ, వారిలోని మంచి లక్షణాలను ప్రశంసించారు. భవిష్యత్తులో మరింత అభివృద్ధి చెందేందుకు అవసరమైన సూచనలు చేశారు. ప్రోత్సాహక సందేశాలతో కూడిన ప్రత్యేక కార్డులు, బహుమతులను అందజేశారు. అనంతరం నిర్వహించిన వివిధ వినోదభరితమైన ఆటల్లో విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని ఆనందంగా గడిపారు. ఈ సందర్భంగా ఉపాధ్యాయులు భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకోవడానికి గల కారణాలను విద్యార్థులకు వివరించారు. నెహ్రూకు పిల్లలంటే ఎంతో ఇష్టమని, దేశ భవిష్యత్తు చిన్నారుల చేతుల్లోనే ఉందని ఆయన విశ్వసించేవారని తెలిపారు. పిల్లల హక్కులు, విద్య, ఆనందం, సమగ్ర వికాసం ప్రాముఖ్యతను వివరించారు. ఈ కార్యక్రమాన్ని ఉపాధ్యాయులు అరుణ, రాజేశ్వరి, పూజ, శ్రీదేవి, ప్రమీల, రమేష్ సమన్వయంతో విజయవంతంగా నిర్వహించారు. పాఠశాల డైరెక్టర్ లిఖిత పాల్గొని విద్యార్థులను అభినందించారు. విద్యతో పాటు పిల్లల్లోని ప్రత్యేక ప్రతిభను గుర్తించి, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందిస్తూ ప్రేమతో ప్రోత్సహించడమే నిజమైన విద్య అనే సందేశంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ముగిశాయి.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: బాలకమల్ర తెండెర్

ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలి

ఎంపి అరుణ



నారాయణపేట నవంబర్ 14: ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని పాలమూరు ఎంపి డి కే అరుణ అన్నారు.శనివారం జిల్లా కేంద్రంలోని ఆఫీసులో ఆమె మరికల్ నారాయణపేట,పెద్దపోర్ల కు చెందిన అయిదు సి ఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను పంపిణీ చేశారు.పెద్దపార్ల కు చెందిన బోయిన్ పల్లి హన్మంతు కు 48 వెలు,నారాయణపేట పళ్లకు చెందిన అశోక్ కు 13 వెలు,కమలాబాయి కి 9 వెలు,మరికల్ కు చెందిన కుర్వ నర్సమ్మ కు 28 వెలు,మరికల్ కు చెందిన అనూషకు 28 వేల సి ఎం రిలీఫ్ చెక్కులను అందజేశారు.ఈ సందర్భంగా ఎంపి అరుణ మాట్లాడుతు ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని అన్నారు.కేంద్ర ప్రభుత్వం ప్రజల ఆరోగ్యానికి అత్యంత ప్రాధాన్యత ఇస్తుందని అన్నారు.బిజెపి రాష్ట్ర నాయకులు పగుడాకుల శ్రీనివాసులు, కేంద్ర ప్రభుత్వ అదనపు న్యాయవాది నందు నామా జీ మాట్లాడుతు పేదల ఆరోగ్యం కోసం సి ఎన్ రిలీఫ్ ఫండ్ ద్వారా చెక్కులు అందజేసిన ఎంపి అరుణ కు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో లబ్దిదారులు తదితరులు పాల్గొన్నారు.

ఘనంగా మార్గదర్శిలో బాలల దినోత్సవం.



మాగనూరు, నవంబర్ 14 : భారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం శనివా రం మాగనూరు మండల కేంద్రంలోని మార్గదర్శి ఉన్నత విద్యాలయంలో ఘనముగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. పాఠశాల మేనేజ్మెంట్ అధ్యక్షులు ప్రహ్లాద రెడ్డి మాట్లాడుతూ రాబోయే తరాల భవిష్యత్తు నేటి విద్యార్థుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. విద్యా ర్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావా లని వారన్నారు. విద్యార్థు లు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ను ఆదర్శంగా తీసుకొని దేశ సమగ్రతకు, సంస్కృతికి, కంకణ బద్ధులై మెలగాలన్నారు.విద్యార్థులను శ్రామికులుగా, కార్మికు లుగా ,కాకుండా యోధు లుగా మనమే మార్చి తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులను కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు క్విజ్ కాంపిటీషన్, వ్యాస రచన పోటీలు నిర్వహించా రు, అనంతరం విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు ,ఈ కార్య క్రమంలో పాఠశాల ఇంచార్జి ప్రిన్సిపాల్ వెంకటయ్య గౌడ్, వనిత, ఉపాధ్యాయు లు ఆకాష్ గౌడ్, శ్రీకాంత్, నర్మదా, నాగేశ్వరి, మహేశ్వ రి, రేణుక, నర్సమ్మ, సోనా లిక, తరుణ, ఉపాధ్యా యులు విద్యార్థులు తదితరులు.

సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో

బాలల దినోత్సవం సందర్భంగా ప్రత్యేక గ్రామసభ

నేటి బాలలే రేపటి పౌరులు : ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్



బూర్గంపాడు : లోకల్ గైడ్ న్యూస్ : భద్రాద్రి కొత్తగూడెం జిల్లా బూర్గంపాడు మండలం సారపాక మేజర్ గ్రామపంచాయతీ కార్యాలయ ఆవరణలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ప్రత్యేక బాల గ్రామసభను శు క్రవారం ఘనంగా నిర్వహించారు. గ్రామపంచాయతీ ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా గ్రామ అభివృద్ధిలో బాలల భాగస్వామ్యం, వారి హక్కులు, విద్య, ఆరోగ్యం, పర్యావరణ పరిరక్షణ తదితర కీలక అంశాలపై చర్చించారు. సభకు అధ్యక్షత వహించిన ఉప సర్పంచ్ కన్నెదారి రమేష్ మాట్లాడుతూ దేశ భవిష్యత్తు బాలల చేతుల్లోనే ఉందని, నేటి బాలలే రేపటి పౌరులని అన్నారు. భారత తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్లాల్ నెహ్రూకు పిల్లలంటే ఎంతో ప్రేమ అని, ఆయన జన్మదినాన్ని పురస్కరించుకుని బాలల దినోత్సవం జరుపుకుంటున్నామని తెలిపారు. పిల్లలకు గ్రామ పాలన, సామాజిక బాధ్యతలపై అవగాహన కల్పించడంతో పాటు వారి హక్కుల గురించి తెలియజేయాలనే ఉద్దేశంతో బాల గ్రామసభ నిర్వహించినట్లు పేర్కొన్నారు. విద్యార్థులు చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ, క్రమశిక్షణతో కూడిన మంచి ప్రవర్తనను అలవర్చుకుని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ కార్యదర్శి జి. రవికుమార్, పాలకవర్గ సభ్యులు కొమరం సావిత్రి, పాటి అశోకు, హైమావతి, గౌరీ, శ్రీదేవి, ఉమా, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు పూలపల్లి సుధాకర్ రెడ్డి, శేష్ రెడ్డి, సీపీఐ జిల్లా నాయకుడు పేరాల శ్రీనివాస్, తెలుగుదేశం పార్టీ నాయకుడు కేవీవీ సత్యనారాయణ, బీఆర్ఎస్ నాయకుడు కె. శ్రీనివాస్, అధికారులు, వార్డు సభ్యులు, గ్రామపంచాయతీ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు



కరీంనగర్ నవంబర్ 14 లోకల్ గైడ్ ప్రతినిధి : కరీంనగర్‌లోని కాకతీయ స్మార్ట్ కిడ్స్ పాఠశాలలో బాలల దినోత్సవ వేడుకలు విద్యార్థులు, ఉపాధ్యాయుల సమక్షంలో అత్యంత ఉత్సాహభరితంగా నిర్వహించారు. భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతిని పురస్కరించుకుని ఈ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఉదయం మధ్యాహ్నం రెండు విడతలుగా ప్రత్యేక కార్యక్రమాలను ఏర్పాటు చేశారు. స్వయం పరిపాలన దినోత్సవంలో విద్యార్థులు ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు ఇతర సిబ్బంది పాత్రలను పోషించారు. విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి తరగతులను నిర్వహిస్తూ, పాఠశాల బాధ్యతలను సమర్థవంతంగా నిర్వహించారు. ఈ కార్యక్రమం ద్వారా విద్యార్థుల్లో నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసం, బాధ్యతాయుత ప్రవర్తన మరియు నిర్వహణా సామర్థ్యాలను పెంపొందించే ప్రయత్నం చేశారు. మధ్యాహ్నం నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. విద్యార్థులు నృత్యాలు, పాటలు, ప్రసంగాలు తదితర కళారూపాల ద్వారా తమ ప్రతిభను చాటుకున్నారు. చిన్నారుల ఆటపాటలు, సృజనాత్మక ప్రదర్శనలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. ఈ సందర్భంగా పాఠశాల కరస్పాండెంట్ గున్నాల క్రాంతి కుమార్ మాట్లాడుతూ, విద్యార్థులు విద్యతో పాటు క్రమశిక్షణ, సంస్కారం, సృజనాత్మకత మరియు నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవాలని ఆకాంక్షించారు. పాఠశాల ప్రిన్సిపాల్ గున్నాల అర్చన విద్యార్థులకు బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలియజేస్తూ, ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. విద్యార్థులు, ఉపాధ్యాయుల సమష్టి కృషితో బాలల దినోత్సవ వేడుకలు విజయవంతంగా ముగిశాయి.

నవంబర్ 29న హైదరాబాద్‌లో జరిగే అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలి

మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజు పిలుపు



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : స్థానిక ఏఎంసీ కాలనీలో మాల మహానాడు ముఖ్య కార్యకర్తల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో మాల మహానాడు భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అధ్యక్షుడు అల్లాడి పౌల్ రాజు మాట్లాడుతూ.. తెలుగు రాష్ట్రాల్లో మాల, మాల ఉపకులాలకు ఎస్సీ వర్గీకరణ ద్వారా తీవ్ర అన్యాయం జరిగిందని ఆవేదన వ్యక్తం చేశారు. రోస్టర్ విధానం కారణంగా 29 మాల ఉపకులాలకు జరుగుతున్న అన్యాయంపై అన్ని ఉపకులాల వారు ఐక్యంగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు. ఇప్పటివరకు మాల, మాల ఉపకులాలకు జరిగిన అన్యాయాన్ని ఆయన తీవ్రంగా ఖండించారు. వివిధ రాజకీయ పార్టీల్లో ఉన్న మాల సామాజిక వర్గ నాయకులు, కార్యకర్తలు ఐక్యంగా పనిచేసినప్పుడే హక్కుల సాధన సాధ్యమవుతుందని అభిప్రాయపడ్డారు. నవంబర్ 29వ తేదీన హైదరాబాద్‌లో 29 కులాల ఆధ్వర్యంలో నిర్వహించనున్న అఖిలపక్ష సమావేశాన్ని విజయవంతం చేయాలని కోరారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని 23 మండలాల నుంచి మాల మహానాడు నాయకులు, కార్యకర్తలు అధిక సంఖ్యలో తరలివచ్చి సమావేశాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో శాంతి రాజ్, మురికి శీను, రాజేష్, ధనుష్, కార్తీక్ తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసాగా చేయూత పింఛనులు....

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల మందికి కొత్త పింఛన్ల పంపిణీ

ప్రతి విద్యార్థిపై రూ. 1.25 లక్షలు ఖర్చు చేసి ఉచిత నాణ్యమైన విద్య

మంచుకొండ లిఫ్ట్, బుగ్గవాగు పథకాల ద్వారా చెరువులు నింపి మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం


కరువు, తుఫానులను తట్టుకునేలా రైతులు ఆయిల్ పామ్, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన మంత్రి

ఖమ్మం/రఘునాథపాలెం, నవంబర్ -14: లోకల్ గైడ్ బ్యూరో : రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నిర్వహించిన చేయూత పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి , జిల్లా కలెక్టర్



దివాకర టి ఎస్ తో కలిసి పాల్గొని, లబ్ధిదారులకు చేయూత పింఛను మంజూరు పత్రాలను, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రజావాణిలో వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బోధకాలు బాధితులు పింఛన్ల కోసం పెట్టుకున్న దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. వృద్ధాప్యంలో కొడుకులు, కోడళ్లపై ఆధారపడకుండా మందులు, భోజన ఖర్చుల కోసం ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. చేయూత పింఛనుల పథకం లో భాగంగా రఘునాథపాలెం మండలంలో 844 మందికి, జిల్లా వ్యాప్తంగా 33,000 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని, వచ్చే నెల 1వ తేదీ నుండి వీరికి పింఛన్ అందుతుందని మంత్రి తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే భవిష్యత్తులో పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. పింఛన్లతో పాటు తెల్ల రేషన్ కార్డులు లేని అర్హులందరికీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి అన్నారు. లబ్ధిదారులు ఎటువంటి కంగారు పడకుండా, ఆయా గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్దకు వెళ్లి తమ సర్టిఫికెట్లు పొందాలని సూచించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీతో పాటు పేదల సంపాదన ఆసుపత్రులు, చదువుల పాలు కాకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటోందన్నారు. మండలంలోని ప్రతి బిడ్డ చదువుకునేలా ప్రభుత్వ గురుకులాలు, రెసిడెన్షియల్, త్వరలో రాబోయే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1.25 లక్షలు ఖర్చు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టులు అందించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గతంలో వర్షాధారంపైనే ఆధారపడి, వేసవి వస్తే కనీసం తాగడానికి, పశువులకు, ఇంటి ముందు కళ్లాపి చల్లడానికి కూడా నీళ్లు లేక ఇబ్బంది పడిన రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని తెలిపారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని చెరువులన్నింటినీ ముందుగానే నింపి భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పంగిడి చెరువుకు కాలువను తీయించే పనులను త్వరలోనే మంజూరు చేసి ఆ



ప్రాంతానికి నీరందిస్తామన్నారు. బుగ్గవాగు పథకం ద్వారా పైప్‌లైన్ వేసి మిగిలిన అన్ని చెరువులకు వేసవిలోనూ నీరు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా బోర్లు పుష్కలంగా నీరందుతుందని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం తరహాలోనే రఘునాథపాలెం కూడా పచ్చబడాలని మంత్రి ఆకాంక్షించారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినో ప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా కరువు ఛాయలు, అకాల వర్షాలు, తుఫాన్ల ముప్పు పొంచి ఉందని మంత్రి అన్నారు. ఇటీవలి తుఫాను వల్ల వరి పంటలు నేలమట్టమై రైతులు తీవ్రంగా నష్టపోయారని, అదే సమయంలో ఆయిల్ పామ్ తోటలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని అన్నారు. రైతులు కేవలం వరిపైనే ఆధారపడకుండా, ఉన్న నీటి వనరులకు అనుగుణంగా తక్కువ నీటితో, తేమకు పండే శనగలు, కందులు, పెసలు, మినుములు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. కూరగాయలు, మిర్చి పంటల్లో అంతర పంటగా ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవాలని, 2.5 సంవత్సరాల తర్వాత పంట చేతికి వచ్చి ప్రతి నెలా స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసే గిరిజన, దళిత, బీసీ అన్ని వర్గాల రైతులకు ముఖ్యమంత్రితో మాట్లాడి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ప్రజావాణిలో, ప్రతిరోజూ పెన్షన్ల కోసం వస్తున్న దరఖాస్తులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా సర్వే నిర్వహించామన్నారు. వచ్చిన సుమారు 36 వేల దరఖాస్తులలో, వితంతువులు, దివ్యాంగులు సహా దాదాపు 33 వేల మంది అర్హులను గుర్తించి, ఎటువంటి టార్గెట్లతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక భారం ఉన్నప్పటికీ, పక్క రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే అత్యధిక పెన్షన్ అందుతోందని అన్నారు. దివ్యాంగులకు రూ. 4,016, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 2,016 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ చేయూత పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా పెన్షన్ మంజూరు కాని వారి కోసం కార్యక్రమ ప్రాంగణంలోనే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈ కౌంటర్‌లో సమర్పించాలని, వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, డిఆర్డివో కె. శ్రీరామ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, మండల ప్రత్యేక అధికారి డా. పురందర్, రఘునాథపాలెం మండల ఎంపిడివో అశోక్ కుమార్, మంచుకొండ గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

ఆర్టీఐ మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా బైరు సైదులు గౌడ్ నియామకం..

ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం అమలుకు కృషి చేయాలి...

జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్

పదేళ్ల సేవలకు గుర్తింపుగా ఆర్టీఐ కమిటీలో అవకాశం..

ఆర్టీఐ చట్టంపై ప్రజల్లో అవగాహన కల్పిస్తా..

ప్రజలకు, అధికారులకు వారధిగా ఉంటా..

మానిటరింగ్ కమిటీ సభ్యులు బైరు సైదులు గౌడ్



నల్గొండ ప్రతినిధి లోకల్ గైడ్ నవంబర్ 14: జిల్లా ఆర్టీఐ (సమాచార హక్కు) మానిటరింగ్ కమిటీ సభ్యుడిగా నల్గొండ పట్టణానికి చెందిన బైరు సైదులు గౌడ్ నియమితులయ్యారు. తెలంగాణ రాష్ట్ర సమాచార కమిషన్ ఆదేశాల మేరకు జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ నియామక ఉత్తర్వులు జారీ చేయగా, శుక్రవారం కలెక్టర్ చేతుల మీదుగా ఆయన నియామక పత్రాన్ని అందుకున్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలోని అన్ని ప్రభుత్వ శాఖల్లో సమాచార హక్కు చట్టం - 2005 సమర్థవంతంగా అమలయ్యేలా కమిటీ సభ్యుడు కృషి చేయాలని సూచించారు. ప్రభుత్వ అధికారులు, ప్రజా సమాచార అధికారులు, సహాయ ప్రజా సమాచార అధికారులకు చట్టంపై అవగాహన కల్పిస్తూ, సందేహాలను నివృత్తి చేయాలని తెలిపారు. సమాచార హక్కు చట్టం కింద దరఖాస్తు చేసుకునే పౌరులకు అవసరమైన సహాయ సహకారాలు అందించాలని పేర్కొన్నారు.ఈ సందర్భంగా బైరు సైదులు గౌడ్ మాట్లాడుతూ.. గత పదేళ్లుగా సమాచార హక్కు వికాస సమితి ఆధ్వర్యంలో నల్గొండ జిల్లాలో సమాచార హక్కు చట్టం అమలు, ప్రజల్లో అవగాహన కల్పన కోసం చేసిన సేవలను గుర్తించి ఈ బాధ్యత అప్పగించడం సంతోషంగా ఉందన్నారు. తనపై నమ్మకంతో బాధ్యత అప్పగించిన జిల్లా కలెక్టర్ చంద్రశేఖర్, జిల్లా రెవెన్యూ అధికారి దశరథ్, ఆర్డీఓ అశోక్ రెడ్డిలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.ప్రభుత్వ అధికారులకు, సామాన్య ప్రజలకు మధ్య వారధిగా ఉంటూ సమాచార హక్కు చట్టం ద్వారా ప్రజలకు పారదర్శకమైన పాలన అందేలా నిరంతరం కృషి చేస్తానని ఆయన పేర్కొన్నారు. ఆర్టీఐ చట్టంపై ప్రజలకు అవగాహన కల్పించడంతో పాటు, సమాచారాన్ని పొందడంలో ఎదురయ్యే ఇబ్బందులను పరిష్కరించేందుకు తన వంతు సహకారం అందిస్తానన్నారు.తన నియామకానికి సహకరించిన సమాచార హక్కు వికాస సమితి వ్యవస్థాపక అధ్యక్షులు డాక్టర్ యర్రమాద కృష్ణారెడ్డి, మాజీ ప్రధాన సమాచార కమిషనర్ డాక్టర్ వరె వెంకటేశ్వర్లు, రాష్ట్ర గౌరవ అధ్యక్షులు కాచం సత్యనారాయణ, దయాకర్ రావు, మారం గోనారెడ్డి, కోటగిరి ధైవాధీనం, గందమళ్ళ జయంత్, గాదె వినోద్ రెడ్డి, యర్రమాద హేమలత, బోగరి రామకృష్ణ, యాళ్ల చంద్రారెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, జిల్లా కమిటీ సభ్యులకు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో సమాచార హక్కు వికాస సమితి జిల్లా ప్రధాన కార్యదర్శి చిత్రం శ్రీనివాస్, కర్నాటి యాదగిరి, కార్యదర్శి తుంగతుర్తి రామకృష్ణ, గంటేకంపు గణేష్, బీమనపల్లి నగేష్, అదిమల్ల దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.

రైతులు కాలానుగుణంగా ప్రత్యామ్నాయ పంటలు సాగు చేసి వ్యవసాయాన్ని లాభసాటిగా మార్చుకోవాలి.

రైతులకు జిల్లా యంత్రాంగం పూర్తి సహకారం అందిస్తుంది.

జిల్లా కలెక్టర్ బి.చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : మారుతున్న వాతావరణ పరిస్థితులకు అనుగుణంగా రైతులు పంటల సాగులో మార్పులు చేసుకోవాలని, ప్రత్యామ్నాయ పంటల వైపు దృష్టి సారించి వ్యవసాయాన్ని లాభసాటిగా తీర్చిదిద్దుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ పిలుపునిచ్చారు. ఆధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని వినియోగించుకుంటూ పంటల దిగుబడిని పెంచుకోవాలని, రైతులకు జిల్లా యంత్రాంగం అన్ని విధాలా అండగా ఉంటుందని తెలిపారు.శనివారం నల్లగొండ పట్టణంలోని క్లాక్ టవర్ సెంటర్‌లో అఖిల భారత కిసాన్ సభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వ్యవసాయ ప్రదర్శన (అగ్రి షో)ను జిల్లా కలెక్టర్ నల్గొండ మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి తో కలసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రదర్శనలో ఏర్పాటు చేసిన 120 స్టాళ్లను సందర్శించి, వ్యవసాయ రంగానికి సంబంధించిన ఆధునిక పనిముట్లు, యంత్రాలు, నూతన సాంకేతిక పద్ధతులు, వివిధ వ్యవసాయ ఉత్పత్తులను పరిశీలించారు.శనివారం నుండి మూడు రోజులపాటు జరిగే ఈ వ్యవసాయ ప్రదర్శనలో కలెక్టర్ మాట్లాడుతూ మారుతున్న కాలానికి అనుగుణంగా వ్యవసాయ రంగంలో అనేక మార్పులు చోటుచేసుకుంటున్నాయని, రైతులు వాటిని అందిపుచ్చుకోవాలని సూచించారు. నేలను నమ్ముకొని జీవిస్తున్న రైతులు నేల స్వభావం, నీటి లభ్యత, వాతావరణ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని పంటలు సాగు చేయాలని సూచించారు.ప్రస్తుతం ఎల్‌నినో ప్రభావంతో వాతావరణంలో మార్పులు చోటుచేసుకుంటున్నాయని, చలికాలంలో కూడా వేసవిని తలపించేలా ఉష్ణోగ్రతలు పెరుగుతున్నాయని ,రానున్న రోజుల్లో నీటి లభ్యత తగ్గే అవకాశం ఉన్నందున తక్కువ నీరు అవసరమయ్యే పంటలు సాగు చేయాలని, సాంప్రదాయ పద్ధతుల్లో పంటలు సాగు చేస్తే పెట్టుబడులు కూడా తిరిగి వచ్చే పరిస్థితి ఉండకపోవచ్చని హెచ్చరించారు. ఏ నేలలో ఏ పంట పండుతుంది? ప్రస్తుత వాతావరణానికి అనుకూలమైన పంటలు ఏమిటి? అనే అంశాలను రైతులు ముందుగానే ఆలోచించి సాగు ప్రణాళిక రూపొందించుకోవాలని సూచించారు.సేంద్రియ వ్యవసాయ పద్ధతులకు ప్రాధాన్యత ఇస్తూనే అవసరాన్ని బట్టి శాస్త్రీయ విధానాలను పాటించాలని, ఆధునిక టెక్నాలజీని వినియోగించుకొని నాణ్యమైన దిగుబడులు సాధించాలని అన్నారు. వ్యవసాయంలో వస్తున్న నూతన ఆవిష్కరణలు, యంత్రాలు, సాగు పద్ధతులపై రైతులు అవగాహన పెంచుకోవడానికి ఇలాంటి వ్యవసాయ ప్రదర్శనలు ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు.ప్రభుత్వం రైతుల సంక్షేమం కోసం అనేక పథకాలను అమలు చేస్తోందని, రైతు భరోసా ద్వారా పెట్టుబడి సాయం అందిస్తోందని తెలిపారు.స్ప్రింక్లర్, డ్రిప్ వంటి సూక్ష్మ సేద్య పద్ధతులను ప్రోత్సహిస్తోందని, నేషనల్ మిషన్ కార్యక్రమాల ద్వారా ఆయిల్ పామ్, ఇతర నూనెగింజల పంటల సాగుకు ప్రోత్సాహం, విత్తనాలు, సబ్సిడీలు అందిస్తున్నట్లు వివరించారు.కూరగాయల సాగు, పప్పుధాన్యాల సాగుకు కూడా వివిధ పథకాల ద్వారా సహకారం అందిస్తోందని తెలిపారు.జిల్లాలో ఇప్పటికే సుమారు 14 వేల ఎకరాల్లో నూనెగింజల పంటల సాగు చేపట్టామని, మరింత మంది రైతులు ప్రత్యామ్నాయ పంటల సాగుకు ముందుకు రావాలని కోరారు.వ్యక్తిగతంగా సాగు చేయడం సాధ్యం కాని రైతులు రైతు సంఘాలు, గ్రూపులుగా ఏర్పడి సమష్టి సాగు చేపడితే అధిక లాభాలు పొందే అవకాశం ఉంటుందని తెలిపారు. రైతులు పండించిన పంటలకు కేవలం ముడి ఉత్పత్తుల రూపంలోనే కాకుండా వాటిని ప్రాసెసింగ్ చేసి మార్కెట్‌లో విక్రయించే దిశగా ఆలోచించాలని సూచించారు. ప్రస్తుతం సూపర్ మార్కెట్లలో విక్రయిస్తున్న అనేక ఉత్పత్తులు వ్యవసాయం నుంచే వస్తున్నాయని, పంటలకు విలువ జోడించి ప్రాసెసింగ్ చేస్తే రైతులకు మరింత ఆదాయం లభిస్తుందని అన్నారు. రైతులే స్వయంగా ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకుంటే మిల్లులకు ముడి సరుకుగా విక్రయించాల్సిన అవసరం లేకుండా నేరుగా మార్కెట్‌లో ఉత్పత్తులను అమ్ముకొని అధిక లాభాలు పొందవచ్చని తెలిపారు.మహిళా సంఘాల ఆధ్వర్యంలో కూడా చిన్న తరహా పరిశ్రమలు, ప్రాసెసింగ్ యూనిట్లు ఏర్పాటు చేసుకునేందుకు అవకాశాలు ఉన్నాయని, ఆసక్తి ఉన్నవారు ముందుకు వస్తే అవసరమైన సహకారం అందించేందుకు జిల్లా యంత్రాంగం సిద్ధంగా ఉంటుందని కలెక్టర్ స్పష్టం చేశారు.రైతులు వ్యవసాయ శాఖ అధికారులను సంప్రదించి ప్రభుత్వం అందిస్తున్న పథకాలు, సబ్సిడీలు, ఆధునిక సాగు పద్ధతులపై పూర్తి అవగాహన పొందాలని సూచించారు.వ్యవసాయాన్

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

గీతాంజలిలో ఘనంగా బాలల దినోత్సవం



లోకల్ గైడ్, మహబూబాబాద్, నవంబర్ 14 : గీతాంజలి పాఠశాలల సమూహంలో స్వయం పాలన దినోత్సవం, బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు చాచా నెహ్రూ వేషధారణలో వచ్చి అందరినీ ఆకట్టుకున్నారు. నృత్యాలు, ప్రసంగాలు, గేయాలతో అలరించారు. ఒకరోజు ఉపాధ్యాయులుగా వ్యవహరించి బోధించారు. ఉత్తమ విద్యార్థులకు, ఉపాధ్యాయులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ కార్యక్రమంలో సంచాలకులు కోన కంచి రామకృష్ణ, గంధం దేవేందర్, శ్రీరామ్ కిరణ్ కుమార్, మమత, ప్రధానాచార్యులు నరసింహారావు, శ్రీలక్ష్మి, ప్రియాంక సర్కార్, తల్లిదండ్రులు, సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

గిరిజనుల హక్కుల కోసం పోరాడిన మహావీరుడు బిర్సా ముండా





లోకల్ గైడ్, నవంబర్ 14. మహబూబాబాద్. : బీజేపీ రాష్ట్ర నాయకత్వం ఆదేశాల మేరకు భగవాన్ బిర్సా ముండా 151వ జయంతి వేడుకలను మహబూబాబాద్ జిల్లా ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గుగులోత్ సురేష్ నాయక్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా బిర్సా ముండా చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సురేష్ నాయక్ మాట్లాడుతూ బిర్సా ముండా భారత స్వాతంత్ర్య పోరాట చరిత్రలో గొప్ప గిరిజన విప్లవ వీరుడని, బ్రిటిష్ పాలకుల దోపిడీకి వ్యతిరేకంగా గిరిజనుల హక్కులు, ఆత్మగౌరవం, జల్-జంగల్-జమీన్ పరిరక్షణ కోసం పోరాడిన మహనీయుడని కొనియాడారు. ఆయన త్యాగం, పోరాట స్ఫూర్తి నేటి యువతకు ఆదర్శమని, గిరిజన సమాజం విద్య, వైద్యం, ఉపాధి, రాజకీయ, సామాజిక రంగాల్లో అభివృద్ధి సాధించేందుకు ప్రతి ఒక్కరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు. బిర్సా ముండా ఆశయాలను భావితరాలకు అందించడమే ఆయనకు అర్పించే నిజమైన నివాళి అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా బీజేపీ జనరల్ సెక్రటరీ గడ్డం అశోక్, జిల్లా నాయకురాలు హిందూ భారతి, మైనారిటీ మోర్చా జిల్లా అధ్యక్షురాలు రేష్మా, జిల్లా యువ మోర్చా అధ్యక్షుడు దిద్ది మహేష్, జిల్లా ఎస్టీ మోర్చా జనరల్ సెక్రటరీ శ్రీనివాస్, మహబూబాబాద్ మండల ఎస్టీ మోర్చా అధ్యక్షుడు గుగులోత్ రమేష్, జనరల్ సెక్రటరీ కేలోత్ గణేష్, గణేష్, సందీప్ తదితరులు పాల్గొన్నారు. రాష్ట్ర, జిల్లా నాయకులు, వివిధ మోర్చాల ప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు, గిరిజన సోదరులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

నల్లగొండ నగరంలో నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్

లో అర్హులైన ప్రజలందరికీ అవకాశం కల్పించాలి.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : నల్లగొండ నగరంలో నిర్మించబోయే ఇందిరమ్మ టవర్స్ లో అర్హులైన పేదలందరికీ అవకాశం కల్పించాలని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు పబ్బు వీరస్వామి, నల్లగొండ పట్టణ కార్యదర్శి కర్ర సైదిరెడ్డి డిమాండ్ చేశారు. సిపిఐ పట్టణ కమిటీ సమావేశం కా. ముండ్ల ముత్యాలు అధ్యక్షతన స్థానిక ముక్కం భవన్లో నిర్వహించారు. ఈ సమావేశంలో వారు పాల్గొని మాట్లాడుతూ ప్రభుత్వం నిర్మించబోయే 6 ఎకరాల స్థలంలో ఇందిరమ్మ టవర్స్ పట్టణంలోని అర్హులైన నిరుపేదలకు, స్థానికంగా ఆధార్ కార్డ్ కలిగి ప్రస్తుతం ఇల్లు లేకుండా నివసిస్తున్న వారికి మాత్రమే ఇవ్వాలని కోరారు. పట్టణంలో నిర్మాణం ఉండి పూర్తి కాని రోడ్లను వెంటనే పూర్తి చేయాలని డిమాండ్ చేశారు .ప్రభుత్వ జిల్లా ఆసుపత్రిలో అన్ని రకాల రోగాలకు అందరి పేషెంట్లకు సరిపడా మందులు ప్రభుత్వ ఆసుపత్రిలోనే అందించా లని కోరారు . నల్లగొండ నగరంగా అభివృద్ధి చెందుతున్నందున ప్రజలకు సరిపడా త్రాగునీరు అందించేందుకు ఉదయసముద్రం నీటి సామర్థ్యాన్ని 0.5 టీఎంసీ లను 1-00 టి ఎం సి లకు పెంచాలని కోరారు. ఈ సమస్యలను తక్షణమే పరిష్కరించాలని డిమాండ్ చేస్తున్నాము అన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ . కె.మధార్, గాదేపాక రమేష్ రేవల్లి యాదయ్య, ఆర్.సీతా రాములు, వీరయ్య, నర్సింహా, సుజాత తదితరులు పాల్గొన్నారు.

మూడు కోట్ల మంది బంగ్లాదేశీయులున్నారంటే ఆధారాలేవి

-- మాస్ లైన్ సూటి ప్రశ్న!

అమిత్ షా వ్యాఖ్యలకు అధికారిక గణాంకాలు చూపాలి.. డిసెంబర్ 29న హైదరాబాద్ ప్రజాగర్జన సభను జయప్రదం చేయాలి: ఆవుల అశోక్

కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్) : మూడు కోట్ల మంది బంగ్లాదేశీయులు దేశంలోకి చొరబడ్డారన్న కేంద్ర హోంమంత్రి అమిత్ షా వ్యాఖ్యలకు ఆధారాలు, అధికారిక గణాంకాలు ప్రజల ముందు ఉంచాలని సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఖమ్మం జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు ఆవుల అశోక్ డిమాండ్ చేశారు. సింగరేణి మండలం టేకులగూడెం గ్రామంలో పులకాని సత్తిరెడ్డి అధ్యక్షతన జరిగిన కారేపల్లి--కామేపల్లి సంయుక్త మండల కమిటీ సమావేశంలో ఆయన మాట్లాడారు. 2014 నుంచి కేంద్రంలో బీజేపీ ప్రభుత్వం అధికారంలో ఉండగా, అమిత్ షా హోంమంత్రిగా కొనసాగుతున్నారని, 4,096 కిలోమీటర్ల సరిహద్దు కలిగిన దేశంలో మూడు కోట్ల మంది చొరబడ్డారంటే ఇన్నేళ్లుగా సరిహద్దు భద్రతా వ్యవస్థలు ఏం చేస్తున్నాయని ప్రశ్నించారు. ఓటర్ల జాబితా ప్రత్యేక సవరణ పేరుతో దళితులు, మైనారిటీలు, పేద వర్గాల ఓటు హక్కును హరించే ప్రయత్నాలను తక్షణమే నిలిపివేయాలని కోరారు. ఓటర్ల తొలగింపుపై సమగ్ర విచారణ జరిపి అర్హులైన ప్రతి ఒక్కరి ఓటు హక్కును పరిరక్షించాలని డిమాండ్ చేశారు. దేశ సంపదను అదానీ, అంబానీ వంటి కార్పొరేట్ శక్తులకు కట్టబెడుతూ ప్రజా సమస్యలను కేంద్ర ప్రభుత్వం విస్మరిస్తోందని విమర్శించారు. పెరుగుతున్న ధరలు, నిరుద్యోగం, రైతులు, కార్మికుల సమస్యలను పరిష్కరించాలని, కేంద్రంలోని బీజేపీ, రాష్ట్రంలోని కాంగ్రెస్ ప్రభుత్వాలు ప్రజలకు ఇచ్చిన ఎన్నికల హామీలను తక్షణమే అమలు చేయాలని డిమాండ్ చేశారు.డిసెంబర్ 29న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజాగర్జన ప్రదర్శన, బహిరంగ సభను జయప్రదం చేయాలి. ఓట్ చోర్ -- నోట్ చోర్ -- రిజల్ట్ చోర్ -- జిందగీ చోర్ మోదీ సర్కార్ హటావో, రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎన్నికల వాగ్దానాలను అమలు చేయాలనే నినాదంతో డిసెంబర్ 29న హైదరాబాద్‌లో నిర్వహించే ప్రజాగర్జన ప్రదర్శన, బహిరంగ సభకు కారేపల్లి, కామేపల్లి మండలాల ప్రజలు, పార్టీ శ్రేణులు అధిక సంఖ్యలో తరలివచ్చి జయప్రదం చేయాలని ఆవుల అశోక్ పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ డివిజన్ కార్యదర్శి టి. ఝాన్సీ, మండల కార్యదర్శి గుమ్మడి సందీప్, కార్యదర్శివర్గ సభ్యులు గుగులోతు తేజ నాయక్, ఎన్.వి. రాకేష్, ధరావత్ సక్రు, గుమ్మడి సరోజిని తదితరులు పాల్గొన్నారు.

అ ర్హులందరికీ పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యం

ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు

నూతన 'చేయూత' పింఛన్ల పంపిణీ

సుల్తానాబాద్ పట్టణంలో 286 మండలంలో 755 నూతన పింఛన్లు మంజూరు

నవంబర్ 19న ఇందిరా గాంధీ జయంతిన లబ్ధిదారుల ఖాతాల్లో నగదు జమ

విద్యుత్ సంక్షోభం లేదు

త్వరలో వృద్ధుల పింఛన్ ను సైతం అందిస్తాం

9 సంవత్సరాల బిఆర్ఎస్ పాలనలో ప్రజలకు మొండి చేయి

రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు





పెద్దపల్లి జిల్లా నవంబర్14 (లోకల్ గైడ్) : సుల్తానాబాద్ పట్టణంలోని నీరుకుల్ల రోడ్డులో గల ఎస్.వి.ఆర్ ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున నూతన చేయూత పెన్షన్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసి సుల్తానాబాద్ మున్సిపల్ పరిధితో పాటు మండలంలోని 27 గ్రామ పంచాయతీలకు చెందిన అర్హులకు మండలంలోని స్థానిక ప్రజాప్రతినిధులతో కలిసి పెన్షన్ పత్రాలను



రాష్ట్ర ప్రభుత్వ విప్, పెద్దపల్లి శాసనసభ్యులు శ్రీ. చింతకుంట విజయరమణ రావు లబ్ధిదారులకు అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ అర్హులైన లబ్ధిదారులందరికీ పెన్షన్లు అందించడమే ప్రభుత్వ లక్ష్యమని రాష్ట్ర ప్రభుత్వ విప్ పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయరమణ రావు అన్నారు. రాష్ట్రంలో ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేదలు, మహిళలు, చేనేత-గీత తదితర వృత్తిదారుల సంక్షేమానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నామని తెలిపారు. గతంలో పింఛన్ల కోసం ఏళ్ల తరబడి నిరీక్షించి ఇబ్బందులు పడ్డ అక్కాచెల్లెళ్లకు, సోదరులకు ఊరట కలిగిస్తూ మండల వ్యాప్తంగా మొత్తం 1041 మందికి నూతన పింఛన్లు మంజూరు చేసినట్లు వెల్లడించారు. మండలంలో 755 లబ్ధిదారులు 410 వికలాంగులు, 155 ఒంటరి మహిళలు, 48 మంది గీతా కార్మికులు, వితంతువులు 130, చేనేత 12 మంది లబ్ధిదారులకు పత్రాలను నిచ్చారు. మున్సిపల్ పరిధిలో 286 మంది లబ్ధిదారులు వికలాంగులు 57 మంది ఒంటరి మహిళలు 17 గీత కార్మికులు 20, చేనేత 4, వితంతువులు 158 మందికి పత్రాలను అందజేశారు. లబ్ధిదారులు ఎంపికలో అధికారులు, స్థానిక ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ యంత్రాంగం సమర్థవంతంగా పనిచేసి అర్హులైన పేదలందరికీ న్యాయం చేయగలిగామని సంతృప్తి వ్యక్తం చేశారు. తిరస్కరణకు గురైన వారికి తీపి కబురు వివిధ కారణాల చేత తిరస్కరణకు గురైన వారికి త్వరలోనే అందులో అర్హులైన వారిని గుర్తించి అందిస్తామన్నారు. చిన్న చిన్న సాంకేతిక కారణాలతో పింఛన్లు రాకుండా పోయాయని, అటువంటి వారు ఏమాత్రం ఆందోళన చెందవద్దని కోరారు. "మీ బిడ్డగా, మీ ఎమ్మెల్యేగా 100% పర్యూ చేసి, రీ-సర్వే ద్వారా ఆ లోపాలను సరిదిద్ది భవిష్యత్తులో పింఛన్ ఇప్పించే పూర్తి బాధ్యత నాదే" అని పునరుద్ఘాటించారు. గతంలో 9 సంవత్సరాలు అధికారంలో ఉన్న వారు ఏమాత్రం పెన్షన్లు అందించిన దాఖలాలు లేవని వివరించారు. తాను ఎమ్మెల్యేగా ఈ నియోజకవర్గంలో పాటు మరో నాలుగు నియోజకవర్గాలకు సాగునీరు అందించేలా ముఖ్యమంత్రితో మంత్రి శ్రీధర్ బాబు, రామగుండం ఎమ్మెల్యే మక్కాన్సింగ్ తో కలిసి నీరందించానని పంటలు ఎండిపోకుండా కాపాడగలగామని వివరించారు. కొందరు కావాలని ప్రభుత్వంపై తప్పుడు ఆరోపణలు చేస్తున్నారని కరువు కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని అర్థం లేని మాటలు మాట్లాడుతున్నారని అలాంటి వారి మాటలు నమ్మవద్దని వివరించారు. విద్యుత్ సంక్షోభం ఎక్కడ లేదని ఉదయం 5 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు నిరంతరాయంగా విద్యుత్ అందించే బాధ్యత తమదేనని తెలిపారు. గత పాలకులు ఎక్కడ ఇల్లు ఇచ్చిన దాఖలాలు లేవని తాము అధికారంలోకి రాగానే 5 లక్షల రూపాయలతో నిరుపేదలందరికీ ఇండ్లు నిర్మాణం చేసి అందించామని వివరించారు. రానున్న రోజుల్లో ప్రతి ఒక్క అర్హులకి ఇందిరమ్మ గృహాలు నిర్మించి ఇస్తామని ఇది తన హామీ అని అన్నారు. రైతులు పండించిన ధాన్యాన్ని ప్రభుత్వం కొనుగోలు చేసి 24 గంటల్లోనే రైతుల ఖాతాలలో డబ్బులు జమ చేస్తుందని వివరించారు. గత ప్రభుత్వం రైతులను పట్టించుకున్న పాపాల పోలేదని అడ్డగోలు కటింగ్లతో అడ్డంగా దోసుకున్నారని వివరించారు.మంజూరు ప్రొసీడింగ్స్ పొందిన లబ్ధిదారులందరికీ రాబోయే నవంబర్ 19న (మాజీ ప్రధాని ఇందిరా గాంధీ జయంతి) సాయంత్రం లోపు నేరుగా బ్యాంక్ ఖాతాల్లో పింఛన్ సొమ్ము జమ అవుతుందని స్పష్టం చేశారు. మూడు సంవత్సరాల కాలంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అడిగిన వారందరికీ రేషన్ కార్డులు ఇచ్చారని పెన్షన్లు సైతం 100% ఇస్తామని స్పష్టం చేశారు. గత ప్రభుత్వం చేసిన అప్పులు చెల్లిస్తూనే సంక్షేమ పథకాలను నిర్విరామంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కొనసాగిస్తున్నారని స్పష్టం చేశారు 29 రాష్ట్రాలలోనే ఎక్కడ లేని విధంగా కేవలం తెలంగాణ రాష్ట్రంలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రజలకు సన్న బియ్యం అందిస్తున్నారని వివరించారు. త్వరలో సహజ మరణానికి సైతం ఐదు లక్షల రూపాయల పెన్షన్ను అందించే విధంగా 3000 కోట్లు ఖర్చు చేసి బీమా ను అందించే ప్రయత్నం చేస్తున్నామని వివరించారు.?గ్రామాల్లో పింఛన్ల కోసం ఎదురుచూస్తున్న వృద్ధులకు రాబోయే మార్చు,ఏప్రిల్ నెల నుంచి కొత్త ప్రక్రియ ప్రారంభించి, 3-4 నెలల వ్యవధిలో ప్రతి గ్రామంలో నూటికి నూరు శాతం అర్హులకు పింఛన్లు అందిస్తామని తెలిపారు. ఎన్నికల మేనిఫెస్టోలో ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన వారందరికీ పింఛన్లు మంజూరు చేసిన అనంతరం, ప్రస్తుతం ఇస్తున్న రూ. 2,000 పింఛన్ మొత్తాన్ని ప్రభుత్వం భవిష్యత్తులో మరింత పెంచి ఇస్తుందని ఆశాభావం వ్యక్తం చేశారు.సుల్తానాబాద్ మండలానికి మొదటి విడతలో మంజూరైన ఇందిరమ్మ ఇండ్లలో (రూ. 5 లక్షల ఆర్థిక సాయం) తో దాదాపు 800 మంది పేద ప్రజలు ఇప్పటికే ఇండ్ల నిర్మాణాలు ప్రారంభించి పూర్తి చేసుకుంటున్నారని, ఇచ్చిన మాట ప్రకారం పేదల సొంతింటి కలను నెరవేరుస్తున్నామని పేర్కొన్నారు. అనంతరం లబ్ధిదారులకు ఆయా గ్రామాల ప్రజాప్రతినిధులతో కలిసి ధ్రువీకర పత్రాలను అందించారు.?ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ బిరుదు రాధాకృష్ణ, డి ఆర్ డి ఏ ఏ పీ డి రవీందర్, వ్యవసాయ మార్కెట్ చైర్మన్ మినుపాల ప్రకాష్ రావు, ధనాయక్ దామోదర్ రావు, ఎంపీడీవో దివ్య దర్శన్ రావు, మున్సిపల్ కౌన్సిలర్లు, సింగిల్ విండో చైర్మన్లు, మండలంలోని సర్పంచులు, మున్సిపల్ కమిషనర్ టి రమేష్, గ్రామ పంచాయతీ కార్యదర్శులు, కాంగ్రెస్ పార్టీ శ్రేణులు పెద్ద సంఖ్యలో లబ్ధిదారులు తదితరులు పాల్గొన్నారు..

జిల్లాలో గంజాయి,హుక్కా, గుట్కా,మట్కా అరికట్టాలి

గంజాయి మట్కా కేంద్రాలపై ఉక్కు పాదం మోపి బాధ్యులనుజకరినంగా శిక్షించాలి

సీపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం



కరీంనగర్ నవంబర్ 14 లోకల్ ప్రతినిధి : ఒకప్పుడు మెట్రో నగరాలకే పరిమితమైన గంజాయి,హుక్కా, మట్కా,జిల్లా కేంద్రంలో జోరుగా విక్రయిస్తూ యువత పెడదారి పడుతుందని సిపిఎం నగర కార్యదర్శి గుడికందుల సత్యం అన్నారు. నగరంలో పేకాట స్థావరాలు,మట్కా ఆన్లైన్ కేంద్రాలు జోరుగా కొనసాగిస్తూ యువత మత్తులో జోగుతుందని, జిల్లా పోలీసు యంత్రాంగం నిఘా పటిష్టం చేసి పేకాట స్థావరాలు, గంజాయి మాఫియా, హుక్కా కేంద్రాలపై కొరడా ఝుళి పించాలని, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకొని నగరాన్ని డ్రగ్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని అన్నారు. మట్కా కేంద్రాలు మధ్యతరగతి, పేద కుటుంబాల్లో కూడా చిచ్చు పెడుతున్నాయని, అనేకమంది గృహిణులు ,మహిళల కుటుంబాలు చిన్నాభిన్నం అవుతున్నాయని,గుడి కందుల సత్యం ఆవేదన వ్యక్తం చేశారు, నగరంలో కేఫ్ మాటను హుక్కా కేంద్రాలు నిర్వహిస్తున్నారని, రేకుర్తి వీపార్క్ వెనుక పేకాట స్థావరాలు నిర్వహిస్తున్నారని పలువురు తమ దృష్టికి తీసుకువచ్చారని,లిపేకాటలో దొరికిన నగదు, సెల్ ఫోన్లు సీజ్ చేసి చిన్న చిన్న కేసులు పెట్టి వదిలి వేయడం మూలంగా జూదారులలో భయం పోయిందని, స్థావరాలపై దాడి చేసి కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. ఇంజనీరింగ్ చదివే యువత గంజాయి బారిన పడుతున్నారని పోలీసు యంత్రాంగం, జిల్లా అధికారులు స్పందించి పెట్టిన చర్యలు తీసుకొని నగరాన్ని డ్రగ్ రహిత పట్టణంగా తీర్చిదిద్దాలని ఒక ప్రకటనలో కోరారు.

బాలల బంగారు భవిష్యత్తే సమాజ అభివృద్ధికి పునాది.

- బస్వాపూర్‌లో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.



లోకల్ గైడ్/బంట్వారం: మండలంలోని బస్వాపూర్ గ్రామంలో సర్పంచ్ మంగలి ప్రవంతి శివరాజ్ ఆధ్వర్యంలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. బాలలే దేశానికి నిజమైన సంపదని, వారి విద్యాభివృద్ధి, ప్రతిభను ప్రోత్సహించడం ప్రతి ఒక్కరి బాధ్యతని అన్నారు. విద్యార్థులు కష్టపడి చదివి ఉన్నత లక్ష్యాలను సాధించి తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సూచించారు. ప్రతి చిన్నారికి నాణ్యమైన విద్య, సమాన అవకాశాలు అందినప్పుడే సమాజం అభివృద్ధి చెందుతుందని పేర్కొన్నారు. బాలల హక్కులను కాపాడుతూ వారి ఉజ్వల భవిష్యత్తుకు అందరూ కృషి చేయాలని పిలుపునిచ్చారు.

భారత్ సమ్మిట్ లో పాల్గొన్న పేట ఎమ్మెల్యే చిట్టెం పర్ణిక



నారాయణపేట నవంబర్ 14 : హైదరాబాద్ లో రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న భారత్ సమ్మిట్ లో శనివారం నారాయణపేట ఎమ్మెల్యే దా చిట్టెం పర్ణిక రెడ్డి పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతు భారత్ సమ్మిట్ తో రాష్ట్రానికి ఎంతో ప్రయోజనం చేకూరుతుందని అభిప్రాయ పడ్డారు.

తాలిపేరు ప్రాజెక్టు నీటితో రెండో పంటకు సాగునీరు అందించాలి

రైతులను మోసం చేసే రాజకీయ ఎత్తుగడలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరదించాలి

బిఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కన్వీనర్ దొడ్డి తాతారావు



చర్ల : లోకల్ గైడ్ న్యూస్ : తాలిపేరు ప్రాజెక్టు కింద రెండో పంట సాగుకు నీరు అందించకుండా రైతులను ఇబ్బందులకు గురిచేయడం సరికాదని బీఆర్ఎస్ పార్టీ మండల కమిటీ కన్వీనర్ దొడ్డి తాతారావు అన్నారు. చర్ల మండలం సత్యనారాయణపురంలో ఎమ్మెల్యే తెల్లం వెంకట్రావు రైతులతో సమావేశం నిర్వహించి తాలిపేరు ప్రాజెక్టు పరిధిలో రెండో పంట సాగు చేయవద్దని సూచించడం వెనుక రాజకీయ ఎత్తుగడ ఉందని ఆయన విమర్శించారు. ప్రతి సంవత్సరం సెప్టెంబర్ 10 నాటికి వర్షాలు తగ్గుముఖం పట్టినప్పటికీ తాలిపేరు ప్రాజెక్టు నీటితో రైతులు రెండు పంటలు సాగు చేసుకుంటున్నారని తెలిపారు. ఈ ఏడాది కూడా ప్రాజెక్టు నిండుకుండలా నీటితో ఉన్నప్పటికీ అధికారులపై ఒత్తిడి తెచ్చి రెండో పంటకు నీరు అందకుండా చేస్తున్నారని ఆరోపించారు. తాలిపేరు నీటిని గోదావరిలోకి విడుదల చేసి ఖమ్మం వరకు తీసుకెళ్లే ప్రయత్నాలు జరుగుతున్నాయని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారని పేర్కొన్నారు. రెండో పంట సాగు లేకపోతే ప్రజలకు నిత్యావసర కూరగాయలు అధిక ధరలకు కొనాల్సిన పరిస్థితి ఏర్పడుతుందని, ఇప్పటికే కిలో రూ.90 వరకు విక్రయిస్తున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ తప్పిదాల వల్ల రైతులు, సామాన్య ప్రజలు నష్టపోతున్నారని విమర్శించారు. తాలిపేరు నీటితో రెండో పంటకు సాగునీరు అందించి రైతులను ఆదుకోవాలని, లేనిపక్షంలో రైతుల పక్షాన ఉద్యమం చేపడతామని దొడ్డి తాతారావు హెచ్చరించారు.

గోల్డెన్ అవర్‌లో అత్యాధునిక వైద్యం.. పక్షవాత బాధిత యువతికి పునరుజ్జీవం



భద్రాచలం : లోకల్ గైడ్ న్యూస్ : ప్రాణాపాయ పరిస్థితుల్లో ప్రతి నిమిషం ఎంత విలువైనదో భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని మణుగూరు, భద్రాచలం ప్రభుత్వ ఏరియా ఆసుపత్రుల వైద్య బృందాలు నిరూపించాయి. అకస్మాత్తుగా పక్షవాతానికి గురైన 29 ఏళ్ల యువతికి సకాలంలో అత్యాధునిక చికిత్స అందించి కుడి చేయి, కాలి కదలికలను గణనీయంగా మెరుగుపరిచారు. ప్రభుత్వ ఆసుపత్రుల్లోనూ కార్పొరేట్ ఆసుపత్రులకు దీటుగా ఆధునిక వైద్య సేవలు అందుతున్నాయని ఈ ఘటన చాటిచెప్పింది. మణుగూరుకు చెందిన రాజని (29) అనే యువతికి ఉదయం 10.30 గంటల సమయంలో అకస్మాత్తుగా మాట తడబడటం, కుడి చేయి, కాలు బలహీనపడటం వంటి పక్షవాత లక్షణాలు కనిపించాయి. కుటుంబ సభ్యులు వెంటనే ఆమెను మణుగూరు ఏరియా ఆసుపత్రికి తరలించారు. అక్కడ జనరల్ మెడిసిన్ వైద్యుడు డాక్టర్ సాయి కుమార్ పరిస్థితిని గుర్తించి మెరుగైన వైద్యం కోసం భద్రాచలం ఏరియా ఆసుపత్రికి తరలించాలని నిర్ణయించారు. మణుగూరు ఏరియా ఆసుపత్రి మెడికల్ సూపరింటెండెంట్ డాక్టర్ ఎం. రామకృష్ణ, భద్రాచలం ఏరియా ఆసుపత్రి వైద్యురాలు డాక్టర్ తేజస్వి గద్దెతో ముందుగానే సంప్రదించి రోగి పరిస్థితిని వివరించారు. దీంతో భద్రాచలం వైద్య బృందం అవసరమైన ఏర్పాట్లు సిద్ధం చేసింది. భద్రాచలం ఆసుపత్రికి చేరుకున్న వెంటనే యువతికి సీటీ స్కాన్ నిర్వహించి మెదడులో రక్తస్రావం లేదని నిర్ధారించారు. లక్షణాలు ప్రారంభమైన సమయం నుంచి నాలుగున్నర గంటల చికిత్సా వ్యవధిలోనే ఉండటంతో వైద్య పరీక్షల అనంతరం మధ్యాహ్నం 2 గంటలకు రక్తనాళాల్లో ఏర్పడిన గడ్డను కరిగించే అత్యాధునిక టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్ అందించారు. దీంతో చికిత్సకు యువతి శరీరం సానుకూలంగా స్పందించి, గతంలో పూర్తిగా చచ్చుబడిన కుడి చేయి, కాలి కదలికలు గణనీయంగా మెరుగుపడ్డాయి. కండరాల శక్తి 0/5 స్థాయి నుంచి 4+/5 స్థాయికి చేరినట్లు వైద్యులు వెల్లడించారు. ప్రస్తుతం ఆమె వైద్యుల పర్యవేక్షణలో చికిత్స పొందుతోంది. సుమారు రూ.45 వేల విలువైన టెనెక్టెప్లేజ్ ఇంజెక్షన్‌ను ప్రభుత్వ ఆసుపత్రిలో ఉచితంగా అందించడం మరో విశేషం. పక్షవాతం వచ్చినప్పుడు తొలి నాలుగున్నర గంటల సమయం అత్యంత కీలకమని, ఈ సమయంలో చికిత్స అందిస్తే మెదడుకు కలిగే నష్టాన్ని తగ్గించే అవకాశం ఉంటుందని వైద్యులు తెలిపారు. ముఖం ఒకవైపు వాలిపోవడం, చేయి లేదా కాలు బలహీనపడటం, మాట తడబడటం వంటి లక్షణాలు కనిపించిన వెంటనే సమీప ఆసుపత్రికి వెళ్లాలని సూచించారు. ఈ సందర్భంగా జిల్లా ఆసుపత్రి సేవల సమన్వయ అధికారి డాక్టర్ జి. రవి బాబు మణుగూరు, భద్రాచలం ఏరియా ఆసుపత్రుల వైద్యులు, నర్సింగ్ సిబ్బంది, ఇతర ఆరోగ్య సిబ్బందిని ప్రత్యేకంగా అభినందించారు. వైద్యుల సమయస్ఫూర్తి, ఆసుపత్రుల మధ్య సమన్వయం, సిబ్బంది అంకితభావంతోనే మెరుగైన ఫలితం సాధ్యమైందని పేర్కొన్నారు. మారుమూల గిరిజన ప్రాంతాల్లోనూ అత్యాధునిక వైద్య సేవలను అందిస్తూ ప్రభుత్వ ఆసుపత్రులు ప్రజలకు అండగా నిలుస్తున్నాయని ఈ ఘటన మరోసారి నిరూపించింది. పక్షవాతం చికిత్సలో ప్రతి నిమిషం విలువైనదని, సకాలంలో ఆసుపత్రికి చేరుకోవడమే ప్రాణరక్షణకు కీలకమని వైద్యులు స్పష్టం చేశారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రెండెళ్లి

ఘనంగా బాలల దినోత్సవం



కామారెడ్డి జిల్లా, (లోకల్ గైడ్) : ారతదేశ తొలి ప్రధాన మంత్రి పండిత్ జవహర్ లాల్ నెహ్రూ జయంతి, బాలల దినోత్సవం శనివా రం రామారెడ్డి మండల కేంద్రంలోని పలు గ్రామాలలో పోసానిపేట్, ఉప్పల్ వాయి, గిద్ద, మోషన్ పూర్, రంగంపేట, ఇసన్నపల్లి, మద్దికుంట, కన్నాపూర్, రెడ్డిపేట్, అన్నారం, గ్రామ విద్యాలయంలో ఘనముగా జరుపుకు న్నారు. ఈ సందర్భంగా పండిత్ జవహర్లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. గ్రామ సర్పంచులు, ఉపాధ్యాయులు మాట్లాడుతూ రాబోయే తరాల భవిష్యత్తు నేటి విద్యార్థుల పైనే ఆధారపడి ఉంటుందన్నారు. విద్యా ర్థులు ఉన్నత చదువులు చదివి ప్రయోజకులు కావా లని వారన్నారు. విద్యార్థు లు పండిత్ జవహర్ లాల్ నెహ్రూ ను ఆదర్శంగా తీసుకొని దేశ సమగ్రతకు, సంస్కృతికి, కంకణ బద్ధులై మెలగాలన్నారు.విద్యార్థులను శ్రామికులుగా, కార్మికులుగా ,కాకుండా యోధు లుగా మనమే మార్చి తీర్చిదిద్దాలని ఉపాధ్యా యులను కోరారు. బాలల దినోత్సవం సందర్భంగా విద్యార్థులకు ఆట పోటీలు క్విజ్ కాంపిటీషన్, వ్యాస రచన పోటీలు నిర్వహించా రు, అనంతరం విద్యార్థు లకు బహుమతులు ప్రధానం చేశారు ,ఈ కార్య క్రమంలో పాఠశాల ఉపాధ్యాయ సిబ్బంది, గ్రామ పాలకవర్గం, అంగన్వాడీ టీచర్లు, అధికారులు, ప్రజా ప్రతినిధు లు తదితరులు పాల్గొన్నారు.

కొండుర్గ్ మండల కేంద్రంలో గోర రోడ్ ప్రమాదం,,మహిళా మృతి ..

తరచూ రోడ్ ప్రమాదాలు ఎన్నో మరణాలు ఎందరో విగత జీవులు..

ఏం రహదారి ,ఇదేం దారి ఇంకెంత కాలం ఇరుకైన రవాణ వ్యవస్థ..

ప్రజల ప్రాణాలు గాల్లో కలుస్తున్న ప్రభుత్వానికి పాలక వర్గానికి కనీనం పట్టింపులు లేవాలి



లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : శుక్రవారం రాత్రి కొండుర్గ్ మండల కేంద్రంలో గోర రోడ్ ప్రమాదమం జరిగింది షాద్ నగర్ నుండి పరిగి వెళ్లే రహదారి నిత్యం ఎన్నో ప్రమాదాలు నిలయంగా మారింది ,నిత్యం ఎందరో మన కళ్ళ ముందే అలా అన్నంతలోకాలకు వెళ్తూ,ఎన్నో కుటుంబాల్లో విధ్వంసాన్ని విషాదాన్ని మిగిల్చి ఎందర్నో అభాగ్యుల్ని అనాథలను చేస్తూ పలు సమస్యలకు ఆజ్యం పోస్తోంది మరి ప్రభుత్వాలు ఇంకెంతకాలం ఈ నెత్తుటి మరకలను రక్తపు ఏరులను సాక్ష్యంగా చూస్తూ కూడా ఏమి చేయలేక.నిస్సహాయులుగా కేవలం మాటలకే ప్రజా ప్రతినిధులుగా ఉంటారా లేఖ కేవలం ప్రేక్షక పాత్రనే వహిస్తారా,,,

అసలు వివరాలలోకి వెళితే..

రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మండల కేంద్రంలోశుక్రవారం రాత్రి గోర రోడ్ ప్రమాదమం జరిగి మహిళ మృతి చెందిన ఘటన చాలా కల కలం కృష్టిస్తోంది.షాద్‌నగర్--పరిగి వెళ్ళే రహదారిపైశుక్రవారం రాత్రి 8:30 గంటల సమయంలో కొండుర్గ్ బస్ స్టాప్ ఎదురుగా ఘోర రోడ్డు ప్రమాదం లో జాకారం గ్రామానికి చెందిన కుమ్మరి రమేష్ (45), తన భార్య సుగుణమ్మ (40)తో కలిసి ఎ+-08-ణ-3300 నంబర్ గల స్కూటీపై అన్నారం గ్రామం నుంచి తమ స్వగ్రామమైన జాకారం గ్రామానికి వెళ్తున్నారు.ఈ క్రమంలో కొండుర్గ్ బస్ స్టాప్ ఎదురుగా ఖూా-56-ూూ-0750 నంబర్ గల బారి కంటైనర్ వాహనం వారి స్కూటీని వెనక నుండి ఢీకొట్టడంతో స్కూటీ అదుపుతప్పి ఇద్దరూ రోడ్డుపై పడిపోయారు.ఈ ప్రమాదంలో స్కూటీ వెనుక కూర్చున్న సుగుణమ్మ కంటైనర్ వాహనం వెనుక టైరు కింద పడటంతో తీవ్ర గాయాలై సంఘటనా స్థలంలోనే అక్కడికి అక్కడే మృతి చెందింది. ఆమె భర్త రమేష్ కు తీవ్ర రక్త గాయాలు కాగా ఆయన్ను అక్కడైనా వారు 108 అంబులెన్స్ సహాయంతో మెరుగైన వైద్య సేవల కోసం షాద్ నగర్ ప్రభుత్వ ఆసుపత్రి కి పంపించారు.ఈఘటనపై సమాచారం అందుకున్న పోలీసులు వెను వెంటనే సంఘటనా స్థలానికి చేరుకుని పరిస్థితిని పూర్తిగా సమీక్షించి సుగుణమ్మ మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం షాద్‌నగర్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కంటైనర్ డ్రైవర్ యం ,డి ఇర్షాద్ కర్ణాటక వాసిగా గుర్తింపు కంటైనర్ వాహన డ్రైవర్ ఎం.డి. ఇర్షాద్ బీదర్, కర్ణాటక గా గుర్తించిన పోలీసులు కేసు నమోదు చేసుకుని పూర్తి వివరాల కోసం దర్యాప్తు చేపట్టారు..

కొండుర్గ్ లో చాచా నెహ్రూ 137వ జయంతి వేడుకలు ..

పిల్లలు బావి భారత నిర్మాతలు వారికి విద్యుతో పాటు స్వేచ్ఛను అందిద్దాం..

చౌడపురం ప్రభాకర్ కొండుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ సర్పంచ్..



లోకల్ గైడ్ న్యూస్ 14 కొండుర్గ్ : నవంబర్ 14,భారతదేశ తొలి ప్రధానమంత్రి పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ 137వ జయంతి పుట్టిన రోజు ఆయన1889 నవంబర్ 14న ప్రయాగ్ రాజ్ అలహాబాద్ జన్మించారు పిల్లల పట్ల ఆయనకు ఉన్న ప్రేమకు ఆప్యాతకు అనురాగానికి గుర్తుగా ప్రతి ఏటా నవంబర్ 14 ను బాలల దినోత్సవం గా జరుపుకుంటారు. అదే విధంగా రంగారెడ్డి జిల్లా కొండుర్గ్ మేజర్ గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ ప్రభాకర్ అధ్యక్షతన బాలల దినోత్సవ ,చిల్డ్రన్స్ డే వేడుకలను చాలా ఘనంగా నిర్వహించారు ఈ సందర్భంగా పిల్లలకు సెట్లు బహుమతులు అందజేసి ప్రతేక శుభాకాంక్షలు తెలిపారు గ్రామ సర్పంచ్ మాట్లాడుతూ విద్యార్థులు బాగా చదువుకొని ఉన్నత శిఖరాలను అధిరోహించాలని,తల్లిదండ్రులకు, గ్రామానికి మంచి పేరు తీసుకురావాలని సమాజ్యానికి మంచి సేవలు చాచా నెహ్రూ ఆశయాలను స్ఫూర్తిగా తీసుకొని ముందుకు సాగాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చౌడపురం ప్రభాకర్ పంచాయతీ కార్యదర్శి రమేష్ వార్డు సభ్యులు ప్రజాప్రతినిధులు,ఉపాధ్యాయులు, పంచాయతీ సిబ్బంది విద్యార్థులు పాల్గొన్నారు.

బాలికల్లో నాయకత్వ ప్రతిభకు వేదిక..

స్వపరిపాలన దినోత్సవం!

కస్తూర్బా పాఠశాలలో అధికారుల పాత్రలు పోషించిన విద్యార్థినులు..

పాలనా విధానాలపై అవగాహన




లోకల్ గైడ్ అమనగల్లు అక్టోబర్ 14: బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆమనగల్లు పట్టణంలోని కస్తూర్బా గాంధీ బాలికల పాఠశాలలో విద్యార్థినులు స్వపరిపాలన దినోత్సవాన్ని ఉత్సాహంగా నిర్వహించారు. ఈ సందర్భంగా వివిధ ప్రభుత్వ శాఖల అధికారుల పాత్రలను పోషించిన విద్యార్థినులు తమలోని నాయకత్వ ప్రతిభను, ఆత్మవిశ్వాసాన్ని చాటుకున్నారు. ఈ కార్యక్రమంలో అంజలి ప్రత్యేక అధికారిగా, నైనిక జిల్లా విద్యాశాఖ అధికారిగా, భూమి కలెక్టర్‌గా వ్యవహరించి ఆయా బాధ్యతలను సమర్థంగా నిర్వహించారు. అధికారుల స్థానాల్లో నిలిచి పాలనా విధానాలు, విధుల నిర్వహణ, ప్రజలకు అందించే సేవలపై అవగాహన పెంపొందించుకున్నారు. అనుభవంతో నేర్చుకున్న పాలనా పాఠాలు పుస్తకాలకే పరిమితం కాకుండా ప్రత్యక్షంగా పాలనా బాధ్యతలను పోషించడం ద్వారా విద్యార్థినులు అధికారుల విధులు, నాయకత్వ లక్షణాలు, నిర్ణయాలు తీసుకునే విధానంపై అనుభవపూర్వకంగా తెలుసుకున్నారు. ఇలాంటి కార్యక్రమాలు విద్యార్థుల్లో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించడంతో పాటు భవిష్యత్తులో ఉన్నత లక్ష్యాలను సాధించేందుకు స్ఫూర్తినిస్తాయని నిర్వాహకులు పేర్కొన్నారు.కార్యక్రమంలో పాఠశాల ప్రత్యేక అధికారి పద్మజ్యోతి, ఉపాధ్యాయులు, విద్యార్థినులు తదితరులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం వ్యక్తిత్వ వికాసం.

గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా తీర్చిదిద్దేందుకు కృషి చేస్తా.

జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి .లోకల్ గైడ్ : పుస్తకం మనకు అమ్మలాంటిదని, ప్రతి ఒక్కరూ ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదివే అలవాటు చేసుకోవాలని జిల్లా కలెక్టర్ బి. చంద్రశేఖర్ అన్నారు.షార్ట్‌కట్ చదువులకు స్వస్తి పలికి, పుస్తకాలను పూర్తిగా చదివి విషయ పరిజ్ఞానాన్ని, అవగాహనను పెంపొందించుకోవాలని చెప్పారు. మారుతున్న కాలానికి అనుగుణంగా జిల్లాలోని గ్రంథాలయాలను డిజిటల్ గ్రంథాలయాలుగా అభివృద్ధి చేసేందుకు తన వంతు సహకారం అందిస్తానని తెలిపారు.శనివారం నల్గొండ జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంథాలయంలో నిర్వహించిన 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాల ప్రారంభోత్సవ కార్యక్రమానికి నగర మేయర్ బుర్రి



చైతన్య శ్రీనివాసరెడ్డితో కలిసి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా గ్రంథాలయ పితామహుడు డాక్టర్ ఎస్.ఆర్. రంగనాథన్, బాలల దినోత్సవం సందర్భంగా పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ, సరస్వతీ దేవి చిత్రపటాలకు పూలమాలలు వేశారు.అనంతరం జ్యోతి ప్రజ్వలన చేసి గ్రంథాలయ వారోత్సవాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ గ్రంథాలయాలు విజ్ఞానానికి నిలయాలని, విద్యార్థులు, యువత పుస్తక పఠనాన్ని తమ దైనందిన జీవితంలో భాగంగా చేసుకోవాలని అన్నారు. పుస్తక పఠనం ద్వారా జ్ఞానంతో పాటు ఆలోచనా శక్తి, విశ్లేషణ సామర్థ్యం, వ్యక్తిత్వ వికాసం పెంపొందుతాయని పేర్కొన్నారు. వేగంగా మారుతున్న సాంకేతిక ప్రపంచంలో డిజిటల్ పుస్తకాలు, ఆన్‌లైన్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలని సూచించారు.జిల్లాలో గ్రేడ్-1, గ్రేడ్-2, గ్రేడ్-3 కేటగిరీల్లో మొత్తం 23 గ్రంథాలయాలు ఉన్నాయని తెలిపారు. నేషనల్ డిజిటల్ లైబ్రరీ మిషన్ ద్వారా పాఠకులకు మరిన్ని పుస్తకాలు, విజ్ఞాన వనరులు అందుబాటులోకి తీసుకురావచ్చని చెప్పారు.గ్రంథాలయాల్లో పుస్తకాల సంఖ్యను పెంచడంతో పాటు, డిజిటల్ సదుపాయాలను



విస్తరించేందుకు చర్యలు తీసుకుంటామని తెలిపారు.మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి సహకారంతో ప్రతీక్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రంథాలయానికి వచ్చే పాఠకులకు ప్రతిరోజూ భోజన సదుపాయం కల్పించడం అభినందనీయమని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ మంచి కార్యక్రమానికి సహకరిస్తున్న మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ధన్యవాదాలు తెలిపారు. నగర మేయర్ బుర్రి చైతన్య శ్రీనివాసరెడ్డి మాట్లాడుతూ విద్యార్థుల, యువత ప్రతిరోజూ గ్రంథాలయాలకు వచ్చి పుస్తకాలు చదవాలని, సంప్రదాయ పుస్తకాలతో పాటు డిజిటల్ గ్రంథాలయ సేవలను కూడా వినియోగించుకోవాలని పిలుపునిచ్చారు. పుస్తక పఠనం ద్వారా ప్రతి ఒక్కరూ తమ జ్ఞానాన్ని పెంపొందించుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ హఫీజ్ ఖాన్,మాజీ మున్సిపల్ చైర్మన్ బుర్రి శ్రీనివాస్ రెడ్డి , స్థానిక కార్పొరేటర్ మామిడి కార్తీక్, మాజీ గ్రంథాల చైర్మన్ గాధ వినోద్ రెడ్డి ,ప్రతిక్ ఫౌండేషన్ సీఈఓ గోనా రెడ్డి,గ్రంథాలయ కార్యదర్శి బాలమ్మ, గ్రంథాలయ అధికారి ఎస్.వేణుగోపాలచార్యులు,ఆర్ కుసుమశ్రీ , రాజేష్, సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు తదితరులు పాల్గొన్నారు.

పేదలకు ఆర్థిక భరోసాగా చేయూత పింఛనులు....

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

రాష్ట్ర వ్యాప్తంగా 4.5 లక్షల మందికి కొత్త పింఛన్ల పంపిణీ

ప్రతి విద్యార్థిపై రూ. 1.25 లక్షలు ఖర్చు చేసి ఉచిత నాణ్యమైన విద్య

మంచుకొండ లిఫ్ట్, బుగ్గవాగు పథకాల ద్వారా చెరువులు నింపి మండలాన్ని సస్యశ్యామలం చేస్తాం

కరువు, తుఫానులను తట్టుకునేలా రైతులు ఆయిల్ పామ్, ప్రత్యామ్నాయ పంటల వైపు మొగ్గు చూపాలి

లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు అందజేసిన మంత్రి



రఘునాథపాలెం, నవంబర్ -14: లోకల్ గైడ్: రాష్ట్ర ప్రభుత్వం పేదల సంక్షేమం కోసం రాష్ట్రవ్యాప్తంగా 4.5 లక్షల మందికి కొత్తగా చేయూత పింఛన్ల పంపిణీ కార్యక్రమాన్ని చేపట్టినట్లు రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు . శనివారం రఘునాథపాలెం మండలం మంచుకొండ గ్రామంలో నిర్వహించిన చేయూత పింఛన్లు, స్మార్ట్ రేషన్ కార్డుల పంపిణీ కార్యక్రమంలో మంత్రి , జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ తో కలిసి పాల్గొని, లబ్ధిదారులకు చేయూత పింఛను మంజూరు పత్రాలను, స్మార్ట్ రేషన్ కార్డులను అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పేదలు ఆత్మగౌరవంతో జీవించేలా పింఛన్ల పంపిణీ చేస్తున్నట్లు తెలిపారు. గతంలో ప్రజావాణిలో వితంతువులు, దివ్యాంగులు, ఒంటరి మహిళలు, బోధకాలు బాధితులు పింఛన్ల కోసం పెట్టుకున్న దరఖాస్తులన్నింటినీ క్షుణ్ణంగా పరిశీలించామని అన్నారు. రాష్ట్ర ఆర్థిక పరిస్థితిలో ఇబ్బందులు ఉన్నప్పటికీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్ అందిస్తున్నామని స్పష్టం చేశారు. వృద్ధాప్యంలో కొడుకులు, కోడళ్లపై ఆధారపడకుండా మందులు, భోజన ఖర్చుల కోసం ఆత్మగౌరవంతో బతకాలనే ఉద్దేశంతో ఈ పథకాన్ని అమలు చేస్తున్నామన్నారు. చేయూత పింఛనుల పథకం లో భాగంగా రఘునాథపాలెం మండలంలో 844 మందికి, జిల్లా వ్యాప్తంగా 33,000 మందికి కొత్త పింఛన్లు మంజూరయ్యాయని, వచ్చే నెల 1వ తేదీ నుండి వీరికి పింఛన్ అందుతుందని మంత్రి తెలిపారు. ఇంకా ఎవరైనా అర్హులు మిగిలి ఉంటే భవిష్యత్తులో పరిశీలించి న్యాయం చేస్తామని అన్నారు. పింఛన్లతో పాటు తెల్ల




రేషన్ కార్డులు లేని అర్హులందరికీ స్మార్ట్ కార్డులు పంపిణీ చేస్తున్నట్లు మంత్రి అన్నారు. లబ్ధిదారులు ఎటువంటి కంగారు పడకుండా, ఆయా గ్రామ పంచాయతీల వారీగా ఏర్పాటు చేసిన ప్రత్యేక కౌంటర్ల వద్దకు వెళ్లి తమ సర్టిఫికెట్లు పొందాలని సూచించారు. రాహుల్ గాంధీ, సోనియా గాంధీ ల ఆశయాలకు అనుగుణంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నేతృత్వంలో దేశంలో మరే రాష్ట్రంలో లేని విధంగా సంక్షేమ పథకాలు అమలవుతున్నాయని తెలిపారు. చేయూత పింఛన్లు, ఇందిరమ్మ ఇళ్లు, మహిళలకు ఉచిత బస్సు ప్రయాణం, గ్యాస్ సబ్సిడీతో పాటు పేదల సంపాదన ఆసుపత్రులు, చదువుల పాలు కాకుండా ప్రభుత్వమే పూర్తి బాధ్యత తీసుకుంటోందన్నారు. మండలంలోని ప్రతి బిడ్డ చదువుకునేలా ప్రభుత్వ గురుకులాలు, రెసిడెన్షియల్, త్వరలో రాబోయే ఇంటిగ్రేటెడ్ స్కూళ్లు, పాఠశాలల్లో ఒక్కో విద్యార్థిపై ప్రభుత్వం రూ. 1.25 లక్షలు ఖర్చు చేస్తోందని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా పుస్తకాలు, యూనిఫామ్, బూట్లు, బెల్టులు అందించి నాణ్యమైన విద్యను అందిస్తున్నామన్నారు. గతంలో వర్షాధారంపైనే ఆధారపడి, వేసవి వస్తే కనీసం తాగడానికి, పశువులకు, ఇంటి ముందు కల్లాపి చల్లడానికి కూడా నీళ్లు లేక ఇబ్బంది పడిన రఘునాథపాలెం మండలాన్ని సస్యశ్యామలం చేస్తున్నామని తెలిపారు. మంచుకొండ లిఫ్ట్ ఇరిగేషన్ ద్వారా మండలంలోని చెరువులన్నింటినీ ముందుగానే నింపి భూగర్భ జలాలు పెరిగేలా చర్యలు తీసుకుంటున్నామని అన్నారు. పంగిడి చెరువుకు కాలువను తీయించే పనులను త్వరలోనే మంజూరు చేసి ఆ ప్రాంతానికి నీరందిస్తామన్నారు. బుగ్గవాగు పథకం ద్వారా పైప్‌లైన్ వేసి మిగిలిన అన్ని చెరువులకు వేసవిలోనూ నీరు ఉండేలా ఏర్పాట్లు చేస్తున్నామని, తద్వారా బోర్లు పుష్కలంగా నీరందుతుందని తెలిపారు. తిరుమలాయపాలెం మండలం తరహాలోనే రఘునాథపాలెం కూడా పచ్చబడాలని మంత్రి ఆకాంక్షించారు. పసిఫిక్ మహాసముద్రంలో ఏర్పడిన ఎల్ నినోప్రభావం వల్ల ప్రపంచవ్యాప్తంగా కరువు ఛాయలు, అకాల వర్షాలు, తుఫాన్ల ముప్పు పొంచి ఉందని మంత్రి అన్నారు. ఇటీవలి తుఫాను వల్ల వరి పంటలు నేలమట్టమై రైతులు తీవ్రంగా నష్టపోయారని, అదే సమయంలో ఆయిల్ పామ్ తోటలకు ఎటువంటి నష్టం వాటిల్లలేదని అన్నారు. రైతులు కేవలం వరిపైనే

ఆధారపడకుండా, ఉన్న నీటి వనరులకు అనుగుణంగా తక్కువ నీటితో, తేమకు పండే శనగల, కందులు, పెసలు, మినుములు వంటి ఆరుతడి పంటలు సాగు చేయాలని మంత్రి సూచించారు. కూరగాయలు, మిర్చి పంటల్లో అంతర పంటగా ఆయిల్ పామ్ మొక్కలు నాటుకోవాలని, 2.5 సంవత్సరాల తర్వాత పంట చేతికి వచ్చి ప్రతి నెలా స్థిరమైన ఆదాయం లభిస్తుందని మంత్రి అన్నారు. జిల్లా కలెక్టర్, వ్యవసాయ శాఖ అధికారుల సూచనల మేరకు పంటలు సాగు చేసే గిరిజన, దళిత, బీసీ అన్ని వర్గాల రైతులకు ముఖ్యమంత్రితో మాట్లాడి పూర్తి సహాయ సహకారాలు అందిస్తామని మంత్రి అన్నారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ప్రజావాణిలో, ప్రతిరోజూ పెన్షన్ల కోసం వస్తున్న దరఖాస్తులను దృష్టిలో ఉంచుకుని, జిల్లా వ్యాప్తంగా పకడ్బందీగా సర్వే నిర్వహించామన్నారు. వచ్చిన సుమారు 36 వేల దరఖాస్తులలో, వితంతువులు, దివ్యాంగులు సహా దాదాపు 33 వేల మంది అర్హులను గుర్తించి, ఎటువంటి టార్గెట్లతో సంబంధం లేకుండా అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ మంజూరు చేసినట్లు తెలిపారు. రాష్ట్రానికి ఆర్థిక భారం ఉన్నప్పటికీ, పక్క రాష్ట్రాలతో పోలిస్తే మన రాష్ట్రంలోనే అత్యధిక పెన్షన్ అందుతోందని అన్నారు. దివ్యాంగులకు రూ. 4,016, వితంతువులు, ఒంటరి మహిళలకు రూ. 2,016 చొప్పున ఆర్థిక సహాయం అందిస్తూ చేయూత పథకాన్ని అమలు చేస్తున్నామని తెలిపారు. అర్హత ఉండి ఇంకా పెన్షన్ మంజూరు కాని వారి కోసం కార్యక్రమ ప్రాంగణంలోనే ప్రత్యేక కౌంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అర్హులైన వారు తమ దరఖాస్తులను ఈ కౌంటర్‌లో సమర్పించాలని, వాటిని త్వరితగతిన పరిశీలించి పరిష్కరిస్తామని కలెక్టర్ అన్నారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, డిఆర్డిఓ కె. శ్రీరామ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, మండల ప్రత్యేక అధికారి డా. పురందర్, రఘునాథపాలెం మండల ఎంపిడిఓ అశోక్ కుమార్, మంచుకొండ గ్రామ సర్పంచ్ శంకర్ నాయక్, మండలంలోని వివిధ గ్రామాల సర్పంచులు, వివిధ శాఖల అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.


లయన్స్ క్లబ్ సేవలకు ఎమ్మెల్యే నారాయణ రెడ్డి ప్రశంసలు

బాలల దినోత్సవం సందర్భంగా సేవా కార్యక్రమాలు..

మరోవైపు విద్యార్థులే ఉపాధ్యాయులై స్వయం పరిపాలన



లోకల్ గైడ్ ఆమనగల్లు అక్టోబర్ 14 : సమాజ సేవలో లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్ చేస్తున్న కృషి అభినందనీయమని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణ రెడ్డి అన్నారు. విద్య, వైద్యం, ఆరోగ్యం, బాలల సంక్షేమానికి ప్రాధాన్యతనిస్తూ క్లబ్ నిర్వహిస్తున్న సేవా కార్యక్రమాలు ఆదర్శనీయమని కొనియాడారు. బాలల దినోత్సవం, ప్రపంచ మధుమేహ దినోత్సవాన్ని పురస్కరించుకుని లయన్స్ క్లబ్ ఆఫ్ ఆమనగల్, జిల్లా 320ఏ ఆధ్వర్యంలో నిర్వహించిన పలు సేవా కార్యక్రమాల్లో ఆయన ముఖ్య అతిథిగా పాల్గొని అభినందించారు. ఈ సందర్భంగా ఆమనగల్లు, కడ్తాల్ మండలాల్లోని ప్రభుత్వ పాఠశాలల్లో పదో తరగతి చదువుతున్న పేద విద్యార్థుల పబ్లిక్ పరీక్ష ఫీజుల చెల్లింపునకు ఆర్థిక సహాయం అందించారు. ఇందుకు సంబంధించిన చెక్కులను ఆమనగల్ ఎంఈఓ పాండు, ప్రధానోపాధ్యాయులు జంగయ్యకు అందజేశారు. ఆర్థిక ఇబ్బందులతో ఏ విద్యార్థి కూడా పరీక్షలకు దూరం కాకూడదనే లక్ష్యంతో ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. అలాగే కల్వకుర్తిలోని శ్రీ సరస్వతి శిశు మందిర్ పాఠశాలలో వెంకటరమణ ఆసుపత్రి సహకారంతో ఉచిత వైద్య, నేత్ర పరీక్షల శిబిరం నిర్వహించి విద్యార్థులకు పండ్లు పంపిణీ చేశారు. ప్రపంచ మధుమేహ దినోత్సవం సందర్భంగా అవగాహన ర్యాలీ నిర్వహించి



మధుమేహ నివారణ, ఆరోగ్యకరమైన ఆహారపు అలవాట్లు, వ్యాయామంపై ప్రజలకు అవగాహన కల్పించారు.

విద్యార్థులే ఉపాధ్యాయులై.. స్వయం పరిపాలన

మరోవైపు బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని ఆమనగల్లు మండలం షెట్టిపల్లి గ్రామంలోని యూపీఎస్ పాఠశాలలో స్వయం పరిపాలన దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులే ఉపాధ్యాయులుగా మారి పాఠాలు బోధిస్తూ పాఠశాల నిర్వహణ బాధ్యతలను చేపట్టారు. డీఈఓగా బి. ప్రణీత్, ఎంఈఓగా టి. చిన్మయి, ప్రధానోపాధ్యాయురాలిగా టి. తేజస్విని వ్యవహరించగా, వివిధ తరగతులకు చెందిన 15 మంది విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తమ ప్రతిభను చాటుకున్నారు. ప్రార్థన, పాఠ్యబోధనతో పాటు పాఠశాల నిర్వహణ కార్యక్రమాలను ఉత్సాహంగా నిర్వహించారు. ఉపాధ్యాయుల బాధ్యతలు, నాయకత్వ లక్షణాలను స్వయంగా అనుభవించేలా నిర్వహించిన ఈ కార్యక్రమం అందరినీ ఆకట్టుకుంది. లయన్స్ క్లబ్ కార్యక్రమంలో పీడీజీ లయన్ జి. చెన్నకిషన్ రెడ్డి, లయన్ డాక్టర్ వి. దామోదర్ రెడ్డి, క్లబ్ అధ్యక్షుడు లయన్ ఎంగలి బాలకృష్ణ, కార్యదర్శి లయన్ గంగుల శ్రీనివాస్ రెడ్డి, కోశాధికారి లయన్ గంప శ్రీనివాస్, మున్సిపల్ చైర్మన్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీత ఆచారి, లయన్ పి. రామకృష్ణ, జులూరి రమేష్, లయన్ పాషా తదితరులు పాల్గొన్నారు. షెట్టిపల్లి పాఠశాల కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు మహేందర్ రెడ్డి, ఉపాధ్యాయులు శ్రీకాంత్, విద్యార్థులు, తల్లిదండ్రులు పాల్గొన్నారు.బాలల భవిష్యత్తుకు విద్యే పునాది కాగా, వారి ఆరోగ్య పరిరక్షణ, వ్యక్తిత్వ వికాసానికి ఇటువంటి కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని ఈ రెండు కార్యక్రమాలు చాటిచెప్పాయి.



RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చంద్రకుమార్ రెడ్డి

రైతుల భాగస్వామ్యంతోనే సహకార సంఘాల అభివృద్ధి

అన్నదాతల ఆదాయం పెంపునకు కృషి చేయాలి..

సహకార వారోత్సవాల్లో ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి

నూతన పిఎసిఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డిని సన్మానించిన ఎమ్మెల్యే





లోకల్ గైడ్ ఆమనగల్లు అక్టోబర్ 14 : రైతుల భాగస్వామ్యంతోనే సహకార సంఘాల అభివృద్ధి సాధ్యమవుతుందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. సహకార సంఘాలను బలోపేతం చేయడంతో పాటు రైతులకు మరింత మెరుగైన సేవలు అందించేందుకు పాలకవర్గాలు, అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. ఆమనగల్లు పట్టణంలోని ప్రాథమిక వ్యవసాయ సహకార పరపతి సంఘం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి ఆధ్వర్యంలో శనివారం అఖిల భారత సహకార వారోత్సవాలను ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి, మార్కెట్ కమిటీ చైర్మన్ యాట గీతా నర్సింహ, సహకార సంఘం అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, డైరెక్టర్లతో కలిసి వారోత్సవాలను ప్రారంభించారు. తొలుత ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం జెండాను ఆవిష్కరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ సహకార సంఘాల అభివృద్ధిలో రైతుల భాగస్వామ్యం ఎంతో కీలకమని పేర్కొన్నారు. సంఘాల బలోపేతానికి పాలకవర్గ సభ్యులతో పాటు సహకార శాఖ అధికారులు, బ్యాంకు సిబ్బంది సమష్టిగా కృషి చేయాలని కోరారు. అన్నదాతల ఆదాయాన్ని పెంచడమే లక్ష్యంగా వినూత్న చర్యలు చేపట్టాలని సూచించారు. సహకార సంఘాల ద్వారా అందించే వివిధ రకాల రుణాలు, ఇతర సేవలను రైతులు సద్వినియోగం చేసుకుని ఆర్థికంగా అభివృద్ధి సాధించాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో టీపీసీసీ సభ్యులు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, సింగిల్ విండో డైరెక్టర్లు కాలే మల్లయ్య, ఆనంద్ కుమార్, కిషన్ నాయక్, గౌని లక్ష్మమ్మ, పెంటమ్మ, బాల్ రెడ్డి, భగవన్ రెడ్డి, రాజు, సీతారాం, నిట్ట నారాయణ, ఒగ్గు వెంకటమ్మ, సీఈఓ పద్మాకర్ రెడ్డి, సిబ్బంది గోరేటి దేవేందర్, మహేష్, ఆనందు, సురేష్, దస్తగిరి తదితరులు పాల్గొన్నారు.

అన్నదాతకు అండగా ప్రభుత్వం.. ధాన్యానికి భరోసా

రైతులు దళారులను ఆశ్రయించి నష్టపోవద్దు..

ప్రభుత్వ కొనుగోలు కేంద్రాల్లోనే విక్రయించాలి

వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించిన ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి




లోకల్ గైడ్ ఆమనగల్లు అక్టోబర్ 14 :రైతుల సంక్షేమం, వ్యవసాయ రంగ అభివృద్ధికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తూ అన్నదాతలకు అండగా నిలుస్తోందని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. రైతులు ఆరుగాలం కష్టపడి పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించి, వారి శ్రమకు తగిన ప్రతిఫలం అందించడమే ప్రభుత్వ లక్ష్యమని పేర్కొన్నారు. ఆమనగల్లు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం (సింగిల్ విండో) ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శనివారం ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి ప్రారంభించారు. పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ, పాలకవర్గ సభ్యులతో కలిసి కొనుగోళ్ల ప్రక్రియకు శ్రీకారం చుట్టారు.మద్దతు ధరతో రైతులకు ఆర్థిక భరోసా ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతులకు ప్రతిరోజూ కొనుగోలు కేంద్రాలు అందుబాటులో ఉంటాయని, ధాన్యం విక్రయంపై ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని భరోసా ఇచ్చారు. రైతులకు మద్దతు ధర అందించాలనే ఉద్దేశంతోనే ప్రభుత్వం సింగిల్ విండోల ద్వారా కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందన్నారు. ధాన్యం తూకం వేసి కొనుగోలు ప్రక్రియ పూర్తయిన అనంతరం నగదును నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ చేస్తామని తెలిపారు. దళారుల మాయలో పడి నష్టపోవద్దు రైతులు ఎన్నో కష్టనష్టాలను ఎదుర్కొని పండించిన ధాన్యాన్ని దళారులకు విక్రయించి నష్టపోవద్దని ఎమ్మెల్యే సూచించారు. ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారానే ధాన్యాన్ని విక్రయించి మద్దతు ధర పొందాలని కోరారు. ప్రకృతి వైపరీత్యాల కారణంగా నష్టపోయిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు. సన్నధాన్యానికి అదనంగా రూ.500 బోనస్ ప్రభుత్వం వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.2,461 మద్దతు ధర నిర్ణయించిందని ఎమ్మెల్యే వెల్లడించారు. సన్న రకం ధాన్యాన్ని విక్రయించే రైతులకు క్వింటాలుకు అదనంగా రూ.500 ప్రోత్సాహక బోనస్ అందజేస్తున్నట్లు తెలిపారు. రైతులు ప్రభుత్వ కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకుని తమ పంటకు గిట్టుబాటు ధర పొందాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ అధ్యక్షుడు గూడూరు శ్రీనివాస్ రెడ్డి, మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ యాట గీతా నర్సింహ, పీసీసీ సభ్యుడు ఆయిళ్ల శ్రీనివాస్ గౌడ్, మండల కాంగ్రెస్ అధ్యక్షుడు కసిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వేట నరసింహ, మాజీ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ కేశవులు, మార్కెట్ కమిటీ డైరెక్టర్ కండె పాండురంగయ్య, పీఏసీఎస్ డైరెక్టర్ కాలే మల్లయ్య, సింగిల్ విండో సీఈఓ దేవేందర్, సిబ్బంది అల్లాజీ, పద్మాకర్ రెడ్డి, సురేష్, మహేష్ తదితరులు పాల్గొన్నారు.

ఇబ్రహీంపట్నంలో వైభవంగా సదర్ సమ్మేళనం

దున్నరాజుల విన్యాసాలతో హోరెత్తిన అంబేద్కర్ చౌరస్తా

ముఖ్య అతిథులుగా హాజరైన ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి, మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి

సదర్ ఉత్సవాలు యాదవుల ఆత్మగౌరవానికి ప్రతీక ఎమ్మెల్యే మల్‌రెడ్డి



ఇబ్రహీంపట్నం, నవంబర్ 14(లోకల్ గైడ్) : ఇబ్రహీంపట్నంలో నియోజకవర్గ స్థాయి యాదవ సంఘం ఆధ్వర్యంలో శుక్రవారం రాత్రి నిర్వహించిన సదర్ సమ్మేళనం అంబరాన్నంటింది. ప్రత్యేకంగా అలంకరించిన దున్నపోతుల విన్యాసాలు, సాంప్రదాయ కళారూపాలు, డప్పు చప్పుళ్లు, యువత జయజయధ్వానాలతో స్థానిక అంబేద్కర్ చౌరస్తా హోరెత్తింది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలకు అద్దం పట్టేలా జరిగిన ఈ వేడుకలను తిలకించేందుకు నియోజకవర్గ వ్యాప్తంగా ప్రజలు పెద్ద ఎత్తున తరలిరావడంతో



పట్టణమంతా పండుగ వాతావరణం నెలకొంది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఇబ్రహీంపట్నం శాసనసభ్యులు మల్‌రెడ్డి రంగారెడ్డి, కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర నాయకులు మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డిలకు యాదవ సంఘం నాయకులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి స్వయంగా దున్నపోతును ఆడిస్తూ యువతలో, ప్రజల్లో ఉత్సాహాన్ని నింపారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. సదర్ వేడుకలు కేవలం ఉత్సవాలు మాత్రమే కాదని, యాదవుల ఐక్యతకు, ఆత్మగౌరవానికి, తెలంగాణ సంస్కృతి సంప్రదాయాల వైభవానికి ప్రతీకలని పేర్కొన్నారు. పూర్వీకుల నుంచి వస్తున్న ఆచార వ్యవహారాలను కాపాడుకుంటూ, వాటి గొప్పతనాన్ని భావితరాలకు తెలియజేయాల్సిన బాధ్యత అందరిపై ఉందన్నారు. యాదవ సోదరులు ఐకమత్యంతో అన్ని రంగాల్లో అభివృద్ధి పథంలో పయనించాలని ఆకాంక్షించారు. ఇలాంటి సాంస్కృతిక వేడుకలు సమాజంలో సోదరభావాన్ని మరింత బలోపేతం చేస్తాయని తెలిపారు. మల్‌రెడ్డి అభిషేక్‌రెడ్డి వేడుకల్లో పాల్గొని యువతలో జోష్ నింపారు. ఈ సమ్మేళనంలో వివిధ రాజకీయ పార్టీల నాయకులు, స్థానిక ప్రజాప్రతినిధులు, యాదవ సంఘం ప్రతినిధులు, మహిళలు, యువకులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

చేయూత పింఛనులతో పేదలకు ఆత్మగౌరవం...

రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు లబ్ధిదారులకు అందజేసిన మంత్రి



ఖమ్మం, నవంబర్ – 14: లోకల్ గైడ్ : చేయూత పింఛనులతో పేదల జీవితాలకు ఆత్మగౌరవం కలుగుతుందని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అన్నారు. శనివారం మంత్రి, స్థానిక శ్రీ భక్త రామదాసు కళాక్షేత్రంలో ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలో లబ్ధిదారులకు నూతన చేయూత పింఛనులు, స్మార్ట్ రేషన్ కార్డులు జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్, ఖమ్మం నగరపాలక సంస్థ కమిషనర్ అభిషేక్ అగస్త్య లతో కలిసి అందించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, పెన్షన్లు, ఇందిరమ్మ ఇళ్ల కోసం వస్తున్న అనేక దరఖాస్తులను పరిశీలించి, అర్హులైన ప్రతి ఒక్కరికీ న్యాయం చేయాలనే ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు అధికారులు క్షుణ్ణంగా తనిఖీలు నిర్వహించారన్నారు. రాష్ట్రంలో ఇప్పటికే సుమారు 40 నుండి 44 లక్షల మందికి పెన్షన్లు అందుతుండగా, నేడు కొత్తగా మరో 4.5 లక్షల మందికి పెన్షన్లు మంజూరు చేయడం ద్వారా మొత్తం లబ్ధిదారుల సంఖ్య 45 లక్షలకు చేరిందని తెలిపారు. ఇతర రాష్ట్రాల్లో కేవలం రూ. 200 నుండి రూ. 500 మాత్రమే పెన్షన్ ఇస్తుండగా, తెలంగాణ ప్రభుత్వం వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, తలసేమియా బాధితులకు నెలకు రూ. 2,016, దివ్యాంగులకు రూ. 4,016 అందిస్తోందని అన్నారు. కౌంటర్ల వద్ద ఎటువంటి తొక్కిసలాట లేకుండా అధికారుల పర్యవేక్షణలో మంజూరు పత్రాలు తీసుకోవాలని, వచ్చే నెల 1వ తారీఖు నుండి పెన్షన్ డబ్బులు నేరుగా లబ్ధిదారుల బ్యాంక్ ఖాతాల్లో జమ అవుతాయని మంత్రి తెలిపారు. ఇటీవల మంజూరైన 3,500 ఇళ్లలో, కలెక్టర్, కమిషనర్ల విచారణ ద్వారా గుడిసెల్లో నివసించే నిరుపేదలందరికీ ఇళ్లు కేటాయించామని, మిగిలిన అర్హుల కోసం త్వరలోనే నియోజకవర్గానికి మరో 2 వేల ఇందిరమ్మ ఇళ్లు రానున్నాయని మంత్రి అన్నారు. స్మార్ట్ రేషన్ కార్డుల ద్వారా రాష్ట్రవ్యాప్తంగా సుమారు కోటి 6 లక్షల కుటుంబాలకు ఉచితంగా బియ్యం అందిస్తున్నట్లు తెలిపారు. ఉచిత బస్సు ప్రయాణం, ఉచిత బియ్యం, చేయూత పెన్షన్, కళ్యాణ లక్ష్మి, సీఎం రిలీఫ్ ఫండ్ వంటి పథకాల ద్వారా ప్రతి పేద కుటుంబం ఆర్థికంగా నిలదొక్కుకునేలా ప్రభుత్వం అండగా ఉంటోందన్నారు. ఎల్ నినో ప్రభావం వల్ల ఈ ఏడాది సాగర్, గోదావరి ప్రాజెక్టులకు నీరు రాక కరువు పరిస్థితులు నెలకొన్నాయని, అయినప్పటికీ గోదావరి నీటిని తరలించి సాగర్ ఆయకట్టు కింద 2.5 లక్షల ఎకరాల పంటను కాపాడుకోగలిగామని మంత్రి అన్నారు. ఇటీవల కురిసిన అకాల వర్షాలు, తుఫాను వల్ల కొత్తగూడెం జిల్లా, సత్తుపల్లి తదితర ప్రాంతాల్లో దెబ్బతిన్న పంటలు, చెరువులు, రహదారుల నష్టాన్ని అంచనా వేసి పూర్తి స్థాయిలో పునరుద్ధరించే బాధ్యత ప్రభుత్వం తీసుకుంటుందని తెలిపారు. ప్రస్తుత నీటి ఎద్దడి దృష్ట్యా ఖమ్మం పట్టణ ప్రజలు మంచి నీటిని వృధా చేయకుండా పొదుపుగా వాడుకోవాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. ఖమ్మం పట్టణంలో నిర్మిస్తున్న కేబుల్ బ్రిడ్జి, నూతన మార్కెట్, వెలుగుమట్లలో పేదల ఇళ్లు, ప్రభుత్వ మెడికల్ కాలేజీ వంటి భారీ అభివృద్ధి పనుల ప్రారంభోత్సవానికి అతి త్వరలోనే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని ఆహ్వానించనున్నట్లు మంత్రి తెలిపారు. పెండింగ్‌లో ఉన్న అన్ని అభివృద్ధి పనులను అధికారులు త్వరితగతిన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. మున్సిపల్ కమిషనర్ ఆధ్వర్యంలో వెడల్పు చేసిన రోడ్లు, ఇల్లెందు రోడ్డు వంటి ప్రధాన రహదారులపై నిర్మించిన ఫుట్‌పాత్‌లను ఆక్రమణలకు గురికాకుండా మున్సిపల్, టౌన్ ప్లానింగ్ అధికారులు నిరంతరం పర్యవేక్షించాలని సూచించారు. కస్బా బజార్, చెరువు బజార్, రైల్వే స్టేషన్ రోడ్డు తరహాలో మిగిలిన రహదారుల వెడల్పుకు ప్రజలను ఒప్పించి సహకరించాలని, తద్వారా వ్యాపారస్తులకు, ప్రజానీకానికి మేలు జరుగుతుందని అన్నారు. కార్పొరేటర్లు, ప్రజాప్రతినిధులు, నాయకులు స్వయంగా ఇంటింటికీ వెళ్లి పెన్షన్ మంజూరు పత్రాలను లబ్ధిదారులకు అందించి వారి ఆశీర్వాదం తీసుకోవాలని, డ్రైనేజీల నిర్మాణం, కాలనీల పరిశుభ్రతపై దృష్టి సారించి ఖమ్మం పట్టణాన్ని రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన, సుందరమైన నగరంగా తీర్చిదిద్దాలని మంత్రి పిలుపునిచ్చారు. కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ దివాకర టి ఎస్ మాట్లాడుతూ, ఖమ్మం జిల్లాలో ఇప్పటివరకు సుమారు లక్షా 70 వేల మందికి వివిధ రకాల పెన్షన్లు అందిస్తున్నామని తెలిపారు. గత మూడు నాలుగు సంవత్సరాల తర్వాత ఇంత పెద్ద ఎత్తున కొత్త పెన్షన్లను మంజూరు చేయడం ఇదే మొదటిసారి అని తెలిపారు. ఖమ్మం మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో ఇప్పటికే 25 వేల మంది పెన్షన్ పొందుతుండగా, తాజాగా మరో 3 వేల 244 మందికి కొత్తగా పెన్షన్లు మంజూరు చేసి అర్హత పత్రాలు అందజేస్తున్నట్లు తెలిపారు. గతంలో మాదిరిగా ఒక గ్రామానికి లేదా ప్రాంతానికి ఇన్ని మాత్రమే అని ఎలాంటి పరిమితులు విధించకుండా, దరఖాస్తు చేసుకున్న వారిలో అర్హులైన ప్రతి ఒక్కరికీ పెన్షన్ ఇవ్వాలని ప్రభుత్వం నిర్ణయించినట్లు స్పష్టం చేశారు. ప్రతి సోమవారం జరిగే ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే దరఖాస్తుల్లో 30 నుండి 40 శాతం పెన్షన్ల కోసమే వస్తున్నాయని, వాటన్నింటినీ పరిష్కరిస్తున్నామని తెలిపారు. వృద్ధాప్య పెన్షన్ పొందుతున్న వారిలో ఎవరైనా మరణిస్తే, వారి జీవిత భాగస్వామి భర్త మరణిస్తే భార్యకు, భార్య మరణిస్తే భర్తకు కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం లేకుండా ఆటోమేటిక్‌గా వారి పేరు మీదకు పెన్షన్ బదిలీ అయ్యే విధానాన్ని తీసుకువచ్చినట్లు కలెక్టర్ అన్నారు. పొరుగు రాష్ట్రాలైన ఒడిశా, ఛత్తీస్‌గఢ్ రూ. 500 – 600, ఆంధ్రప్రదేశ్‌లతో పోలిస్తే తెలంగాణ రాష్ట్రంలో అత్యధిక మొత్తంలో పెన్షన్ అందిస్తున్నామని, ఇది పేదల మందులు, చిన్నచిన్న అవసరాలకు ఎంతో భరోసానిస్తుందని అన్నారు. ఇంకా అర్హత ఉండి జాబితాలో పేరు రాని వారు ఎవరూ ఆందోళన చెందాల్సిన అవసరం లేదని, ప్రత్యేక కౌంటర్లలో దరఖాస్తులు సమర్పిస్తే విచారణ జరిపి తదుపరి విడతలో కచ్చితంగా పెన్షన్ మంజూరు చేస్తామని కలెక్టర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, డిఆర్డివో కె. శ్రీరామ్, జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్, జిల్లా వ్యవసాయ అధికారి పుల్లయ్య, ప్రజాప్రతినిధులు, మునిసిపల్ కార్పొరేషన్ అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పాలనకు చిరునామా.. ప్రజా ప్రభుత్వం!

అర్హులైన పేదలందరికీ ప్రభుత్వ పథకాలు..

ప్రతి కుటుంబానికి ఆర్థిక భరోసా

2,500 మందికి చేయూత పింఛన్ల మంజూరు పత్రాల పంపిణీ..

త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం

కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి



లోకల్ గైడ్ ఆమనగల్లు అక్టోబర్ 14: పేదల సంక్షేమమే ధ్యేయంగా ప్రజా ప్రభుత్వం పనిచేస్తోందని, అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలాలను గడపగడపకు చేరవేస్తున్నామని కల్వకుర్తి ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అన్నారు. ప్రజల అవసరాలను గుర్తించి పాలనను ప్రజల వద్దకే తీసుకెళ్లడంతో పాటు పేద కుటుంబాలకు ఆర్థిక భరోసా కల్పించడమే ప్రభుత్వ లక్ష్యమని

స్పష్టం చేశారు. ఆమనగల్లు మున్సిపాలిటీ పరిధిలోని శ్రీలక్ష్మి గార్డెన్‌లో శనివారం నిర్వహించిన కార్యక్రమంలో నాలుగు మండలాలకు చెందిన 2,500 మంది లబ్ధిదారులకు చేయూత పింఛన్ల మంజూరు పత్రాలను ఎమ్మెల్యే కసిరెడ్డి నారాయణరెడ్డి అందజేశారు. ఈ సందర్భంగా లబ్ధిదారుల్లో ఆనందోత్సాహాలు నెలకొన్నాయి. పేదల సంక్షేమానికి పెద్దపీట.. అర్హులకు చేయూత ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గతంలో పింఛన్ల మంజూరు కోసం అర్హులైన పేదలు ప్రభుత్వ కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన పరిస్థితి ఉండేదని అన్నారు. కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత అర్హులైన వారికి చేయూత పింఛన్లు అందించేందుకు ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు. పింఛన్ల మంజూరు ప్రక్రియలో పారదర్శకతకు పెద్దపీట వేస్తూ లబ్ధిదారులకు అధికారిక మంజూరు పత్రాలు అందజేస్తున్నామని పేర్కొన్నారు. వృద్ధులు, దివ్యాంగులు, ఇతర అర్హులైన లబ్ధిదారులకు పింఛన్లు కేవలం ఆర్థిక సహాయం మాత్రమే కాదని, వారి ఆత్మగౌరవంతో కూడిన జీవనానికి ప్రభుత్వ భరోసా అని అభివర్ణించారు. ప్రజా సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరేలా అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకం రాష్ట్ర ప్రభుత్వం మరో కీలక సంక్షేమ కార్యక్రమానికి శ్రీకారం చుట్టబోతోందని ఎమ్మెల్యే వెల్లడించారు. త్వరలో ఇందిరమ్మ కుటుంబ జీవిత బీమా పథకాన్ని ప్రారంభించనున్నట్లు తెలిపారు. కుటుంబ పెద్దకు అనుకోని ఆపద ఎదురైనప్పుడు ఆ కుటుంబం ఆర్థికంగా ఇబ్బందులు పడకుండా భరోసా కల్పించే దిశగా ఈ పథకం ఉంటుందని పేర్కొన్నారు. పేద, బలహీన వర్గాల కుటుంబాలకు అండగా నిలవడమే ప్రజా ప్రభుత్వ సంకల్పమని స్పష్టం చేశారు. సంక్షేమం, అభివృద్ధి రెండింటినీ సమాంతరంగా ముందుకు తీసుకెళ్తూ ప్రజల జీవితాల్లో మార్పు తీసుకురావడమే ప్రభుత్వ ధ్యేయమని ఎమ్మెల్యే పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిరణ్మయి, జెడ్పీ సీఈఓ కృష్ణారెడ్డి, డీఆర్డీఓ శ్రీలత, మున్సిపల్ చైర్మన్ నేనావత్ పత్య నాయక్, వైస్ చైర్మన్ గీత ఆచారి, మున్సిపల్ కమిషనర్, సీఐ వెంకటేశ్వర్లు, యాట నర్సింహ, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ గూడూరు భాస్కర్ రెడ్డి, పీఏసీఎస్ చైర్మన్ గూడూరు శ్రీనివాస్ రెడ్డి, పొల్యూషన్ సభ్యుడు బాలాజీ సింగ్, పీఏసీఎస్ డైరెక్టర్లు, మార్కెట్ కమిటీ డైరెక్టర్లు, నాలుగు మండలాల ఎంపీడీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామాల సర్పంచులు, ప్రజాప్రతినిధులు, మహిళలు, లబ్ధిదారులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ధరూర్ మెథడిస్ట్ జాతర లో పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు

వికారాబాద్ జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీస్



లోకల్ గైడ్ వికారాబాద్ జిల్లా బ్యూరో ప్రతినిధి : వికారాబాద్ జిల్లా ధరూర్ మండలంలో జరుగుతున్న మెథడిస్ట్ జాతరకు వచ్చే భక్తులు, సందర్శకుల భద్రతకు అత్యంత ప్రాధాన్యతనిస్తూ పటిష్టమైన పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసినట్లు జిల్లా ఎస్పీ శ్రీమతి స్నేహ మెహ్రా, ఐపీఎస్ తెలిపారు. ఈ సందర్భంగా జిల్లా ఎస్పీ జాతర ప్రాంగణాన్ని సందర్శించి, భద్రతా ఏర్పాట్లను క్షేత్రస్థాయిలో పరిశీలించారు. జాతరకు పెద్ద సంఖ్యలో భక్తులు, సందర్శకులు తరలివస్తున్న నేపథ్యంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటుచేసుకోకుండా ముందస్తు జాగ్రత్త చర్యలు చేపట్టాలని పోలీస్ అధికారులను ఆదేశించారు. జాతర ప్రాంగణం, ప్రధాన ప్రవేశ ద్వారాలు, నిష్క్రమణ మార్గాలు, పార్కింగ్ ప్రదేశాలు, భక్తుల రద్దీ ఎక్కువగా ఉండే ప్రాంతాల్లో సీసీటీవీ కెమెరాల ద్వారా నిరంతర పర్యవేక్షణ చేపట్టడంతో పాటు డ్రోన్ల ద్వారా కూడా నిఘా ఏర్పాటు చేసినట్లు ఎస్పీ తెలిపారు. రద్దీని ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తూ, అవసరమైన ప్రాంతాల్లో అదనపు పోలీస్ బలగాలను మోహరించాలని



సూచించారు. దొంగతనాలు, చైన్ స్నాచింగ్, జేబు దొంగతనాలు వంటి నేరాలను అరికట్టేందుకు ప్రత్యేక పోలీస్ బృందాలను ఏర్పాటు చేసి, అనుమానాస్పద వ్యక్తుల కదలికలపై నిఘా ఉంచాలని ఆదేశించారు. భక్తులు తమ విలువైన వస్తువులు, నగదు, మొబైల్ ఫోన్ల విషయంలో అప్రమత్తంగా ఉండాలని సూచించారు. మహిళల, బాలికల భద్రతకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ షీ టీమ్స్ బృందాలను అందుబాటులో ఉంచామని, మహిళల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించే వారిపై, ఈవ్ టీజింగ్‌కు పాల్పడే వారిపై కఠిన చర్యలు తీసుకుంటామని ఎస్పీ గారు హెచ్చరించారు. అదేవిధంగా ట్రాఫిక్ సమస్యలు తలెత్తకుండా ప్రత్యేక ట్రాఫిక్ బందోబస్తు ఏర్పాటు చేసి, వాహనాల రాకపోకలను క్రమబద్ధీకరించినట్లు తెలిపారు. వాహనదారులు పోలీసుల సూచనలను పాటిస్తూ కేటాయించిన పార్కింగ్ ప్రదేశాల్లోనే వాహనాలను నిలిపి ఉంచాలని సూచించారు. అంబులెన్సులు, అగ్నిమాపక వాహనాలు వంటి అత్యవసర సేవలకు ఎలాంటి అంతరాయం కలగకుండా ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు పేర్కొన్నారు. జాతర ప్రాంగణంలో విధులు నిర్వహించే ప్రతి పోలీస్ అధికారి, సిబ్బంది నిరంతరం అప్రమత్తంగా ఉండాలని, ఏదైనా అత్యవసర పరిస్థితి ఎదురైతే వెంటనే స్పందించి ఉన్నతాధికారులకు సమాచారం అందించాలని, అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పనిచేయాలని సూచించారు. జాతరకు వచ్చే భక్తులు, సందర్శకులు పోలీస్ శాఖ సూచనలను పాటిస్తూ పోలీసులకు సహకరించాలని జిల్లా ఎస్పీ గారు తెలిపినారు. భక్తుల భద్రత, శాంతిభద్రతల పరిరక్షణే లక్ష్యంగా వికారాబాద్ జిల్లా పోలీస్ శాఖ నిరంతరం అప్రమత్తంగా ఉంటుందని, జాతరను ప్రశాంతమైన, సురక్షితమైన వాతావరణంలో నిర్వహించేందుకు అన్ని విధాలుగా పటిష్టమైన భద్రతా చర్యలు చేపట్టినట్లు ఎస్పీ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో వికారాబాద్ డీఎస్పీ అంజయ్య, డీసీఆర్‌బీ డీఎస్పీ జనయ్య, ధరూర్ ఇన్‌స్పెక్టర్ రఘు రాం , సీసీఎస్ ఇన్‌స్పెక్టర్ బల్వంత్ రాయ్, ఏహెచ్‌టీయూ ఇన్‌స్పెక్టర్ అన్వర్ పాషా, భరోసా ఇన్‌స్పెక్టర్ ప్రమీల, దారు ఎస్ఐ సురేష్, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చాలకపల్లి రాంరెడ్డి

విద్యార్థుల భవిష్యత్తుకు విద్యే బలమైన పునాది.

- తొర్రామిడి గ్రామ సర్పంచ్ సంజీవయ్య.




లోకల్ గైడ్/బంట్వారం: మండలంలోని తొర్రామిడి గ్రామం ఉర్దూ పాఠశాలలో శనివారం బాలల దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని విద్యార్థుల్లో ఉత్సాహం నింపేలా కార్యక్రమాలు నిర్వహించారు. ముఖ్య అతిథిగా హాజరైన గ్రామ సర్పంచ్ ఎం. సంజీవయ్య మాట్లాడుతూ.. విద్యార్థులే దేశ భవిష్యత్తు అని, చిన్ననాటి నుంచే విద్యపై ఆసక్తి పెంచుకుని క్రమశిక్షణ, పట్టుదలతో చదివి ఉన్నత శిఖరాలను అధిరోహించాలని సూచించారు. విద్యార్థులు లక్ష్యాలను నిర్దేశించుకుని వాటి సాధన కోసం నిరంతరం కృషి చేయాలని తెలిపారు. ప్రతి విద్యార్థికి నాణ్యమైన విద్య అందించడంలో ఉపాధ్యాయుల పాత్ర ఎంతో కీలకమని, అదే విధంగా తల్లిదండ్రులు కూడా పిల్లల చదువుపై ప్రత్యేక శ్రద్ధ చూపుతూ వారిని ప్రోత్సహించాలని కోరారు. బాలల ప్రతిభను వెలికితీసి, వారిలో ఆత్మవిశ్వాసం పెంపొందించేలా పాఠశాల స్థాయిలో ప్రోత్సాహం అందించాలని పేర్కొన్నారు. బాలల హక్కులను గౌరవిస్తూ ప్రతి చిన్నారికి విద్య, మంచి భవిష్యత్తు కల్పించాల్సిన బాధ్యత సమాజంపై ఉందన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పుస్తక పఠనంతోనే విజ్ఞానం, వ్యక్తిత్వ వికాసం

గ్రంథాలయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకోవాలి: ఎమ్మెల్యే పాయల్ శంకర్

ఆదిలాబాద్‌లో ఘనంగా 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు ప్రారంభం



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 14 : ఆదిలాబాద్ జిల్లా కేంద్ర గ్రంథాలయంలో 59వ జాతీయ గ్రంథాలయ వారోత్సవాలు, బాలల దినోత్సవ వేడుకలు శనివారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఎమ్మెల్యే పాయల్ శంకర్ జ్యోతి ప్రజ్వలన చేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ ఆర్ ఎస్ చిత్రు, మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే పాయల్ శంకర్ మాట్లాడుతూ, ఏఐ, డిజిటల్ మాధ్యమాలు అందుబాటులోకి వచ్చినప్పటికీ పుస్తక పఠనం ద్వారా లభించే విజ్ఞానం, ఏకాగ్రతకు ప్రత్యేక ప్రాధాన్యత ఉంటుందన్నారు. విద్యార్థుల సౌకర్యార్థం గ్రంథాలయంలో మరిన్ని ఏసీలు ఏర్పాటు చేస్తామని, ఇతర మండలాల నుంచి వచ్చే పేద విద్యార్థులకు మధ్యాహ్న భోజన సదుపాయం కల్పించేలా కృషి చేస్తామని తెలిపారు. జీపీఓ, డీఎస్సీ పోస్టుల భర్తీ అంశాన్ని అసెంబ్లీలో ప్రస్తావిస్తానని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ చిత్రు మాట్లాడుతూ, గ్రంథాలయంలో కల్పించిన ఆధునిక సదుపాయాలను విద్యార్థులు సద్వినియోగం చేసుకుని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. మున్సిపల్ చైర్‌పర్సన్ అనూష మాట్లాడుతూ, పుస్తక పఠనం ద్వారా విజ్ఞానం, ఏకాగ్రత పెరుగుతాయని, విద్యార్థులు గ్రంథాలయాలను వినియోగించుకోవాలని కోరారు. చైర్మన్ డాక్టర్ మల్లెపూల నర్సయ్య మాట్లాడుతూ, జిల్లాలోని గ్రంథాలయాలను ఆధునిక విద్యా కేంద్రాలుగా అభివృద్ధి చేస్తున్నామని, 12 మండల గ్రంథాలయాల పునరుద్ధరణతో పాటు ఏసీలు, కూలర్లు, ఫర్నిచర్ ఏర్పాటు చేశామని తెలిపారు. జిల్లాలో ఒక కేంద్ర గ్రంథాలయం, 12 శాఖా గ్రంథాలయాలు, 13 పౌర పఠన మందిరాల ద్వారా సేవలు అందిస్తున్నామని, 1,36,680 పుస్తకాలు, 16,581 మంది సభ్యులు ఉన్నారని కార్యదర్శి వివరించారు. నవంబర్ 14 నుంచి 20 వరకు నిర్వహించే వారోత్సవాల్లో భాగంగా పుస్తక ప్రదర్శన, వ్యాసరచన, ఉపన్యాస పోటీలు, కవి సమ్మేళనం, రంగోలి పోటీలు నిర్వహించనున్నారు. నవంబర్ 20న ముగింపు వేడుకల్లో విజేతలకు బహుమతులు అందజేయనున్నారు. కార్యక్రమంలో స్థానిక కౌన్సిలర్లు ప్రకాష్, శ్రీకాంత్, భండారి పోచన్న, జోగు రవి, గ్రంథాలయ సిబ్బంది, విద్యార్థులు, పాఠకులు, మీడియా ప్రతినిధులు పాల్గొన్నారు.

గుర్రంపల్లిలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం.

ప్రధానోపాధ్యాయులు.వై.విఠల్.



లోకల్ గైడ్, జిల్లేడు చౌదరిగూడెం : మండల పరిధిలోని గుర్రంపల్లి ప్రాథమికోన్నత పాఠశాలలో ప్రధానోపాధ్యాయులు వై . విఠల్ ఆధ్వర్యంలో బాలల దినోత్సవం ఘనంగా నిర్వహించారు. స్వయం పరిపాలన దినోత్సవం సందర్భంగా విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించి పలువురి మన్ననలు పొందారు.ఈ సందర్భంగా కలెక్టరుగా సిరివెన్నెల డిఇఓగా నందిక, ఎంఈఓగా నేహా శ్రీ,హెచ్ ఎం గా శ్రీనిధి,గా ప్రధానోపాధ్యాయులు భరత్, విధులు నిర్వహించారు.ఈ కార్యక్రమంలో భాగంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు ఏర్పాటు చేశారు.ఈ కార్యక్రమానికి గౌరవ అతిథిగా ఎంఇఓ శ్రీ. కిరణ్ కుమార్ రెడ్డి, సర్పంచ్ జంగయ్య, సెక్రటరీ యాదయ్య,హెచ్ ఎం విఠల్, పాఠశాల ఉపాధ్యాయులు సుగుణ, జువేరియ, నిర్మల తదితరులు పాల్గొన్నారు.

గ్రామాభివృద్ధే ధ్యేయం.. సంక్షేమమే లక్ష్యం..

సర్పంచ్ రంజిత్ కుమార్!

ఇందిరమ్మ పట్టాలు, ఇళ్లు, చేయూత, స్మార్ట్ రేషన్ కార్డుల మంజూరు పత్రాల పంపిణీ.. ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు, బాలల గ్రామసభ నిర్వహణ



కారేపల్లి, నవంబర్ 14 (లోకల్ గైడ్ న్యూస్): ఇందిరమ్మ రాజ్యంలో అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడమే కాంగ్రెస్ ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని గాదెపాడు గ్రామపంచాయతీ సర్పంచ్, సింగరేణి మండల సర్పంచుల సంఘం అధ్యక్షుడు భూక్య రంజిత్ కుమార్ అన్నారు. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాలు, సహకారంతో శనివారం గాదెపాడు గ్రామపంచాయతీ కార్యాలయంలో గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా ఐటీడీఏ ద్వారా మంజూరైన ఇందిరమ్మ పట్టాలను కోయ, లంబాడీ సామాజిక వర్గాలకు చెందిన ఎస్టీ లబ్ధిదారులకు అందజేశారు. గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి గ్రామాలకు చెందిన లబ్ధిదారులకు చేయూత, ఇందిరమ్మ ఇళ్లు, స్మార్ట్ రేషన్ కార్డులకు సంబంధించిన మంజూరు పత్రాలను పంపిణీ చేశారు. మిగిలిన అర్హులకు సైతం విడతలవారీగా ఇందిరమ్మ ఇళ్లు మంజూరు చేయించేందుకు ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ సహకారంతో కృషి చేస్తామని సర్పంచ్ తెలిపారు. గ్రామపంచాయతీ పాలకవర్గం, ఇందిరమ్మ కమిటీ సమన్వయంతో మరిన్ని సంక్షేమ ఫలాలు ప్రజలకు అందేలా చర్యలు తీసుకుంటామన్నారు. అనంతరం గాదెపాడు ఎంపీయూపీఎస్ పాఠశాలలో ప్రధానోపాధ్యాయుడు మల్లేశ్వరరావు అధ్యక్షతన బాలల గ్రామసభ నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థుల సమస్యలను స్వయంగా అడిగి తెలుసుకున్న సర్పంచ్ రంజిత్ కుమార్, వాటిని త్వరలోనే పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. నవంబర్ 14న చాచా నెహ్రూ జయంతిని పురస్కరించుకుని నిర్వహించిన బాలల దినోత్సవ వేడుకల్లో పాల్గొని విద్యార్థులకు ఆయన శుభాకాంక్షలు తెలిపారు. బాలల పట్ల నెహ్రూకు ఉన్న ప్రేమ, దేశానికి ఆయన చేసిన సేవలను వివరించారు. విద్యార్థులు ఉపాధ్యాయులుగా మారి తోటి విద్యార్థులకు పాఠాలు బోధించే కార్యక్రమాన్ని అభినందించారు. ఉపాధ్యాయుల కష్టాన్ని విద్యార్థులు స్వయంగా తెలుసుకునేలా ఇలాంటి కార్యక్రమాలు దోహదపడతాయని పేర్కొన్నారు. గ్రామంలోని ప్రతి కుటుంబానికి ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందించడంతో పాటు విద్య, మౌలిక సదుపాయాలు, అభివృద్ధి కార్యక్రమాలకు ప్రాధాన్యతనిస్తూ గాదెపాడు గ్రామపంచాయతీని అన్ని రంగాల్లో ముందుకు తీసుకెళ్తామని సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ స్పష్టం చేశారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ నన్నెబోయిన ఉపేందర్, పంచాయతీ కార్యదర్శి వాంకుదోత్ కుమార్, రెవెన్యూ అధికారి శ్రీనివాస్, జీపీఓ, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు, పంచాయతీ సిబ్బంది, గ్రామస్తులు పాల్గొన్నారు.

తీన్మార్ మల్లన్న కారు ప్రమాద ఘటన బాధ్యులను కఠినంగా శిక్షించాలి.

డీజీపీ స్థాయి అధికారితో కమిటీ వేసి సమగ్ర విచారణ జరిపి నిజాలను నెగ్గు తేల్చాలి.

మల్లన్నకు తక్షణమే జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలి.

పాదయాత్ర పూర్తయ్యే వరకు పోలీస్ శాఖ వారిచే పూర్తిస్థాయి భద్రత కల్పించాలి.

ప్రమాదంలో గాయపడి మృతి చెందిన మహిళ కుటుంబానికి ఒక కోటి రూపాయల ఎక్స్గ్రేషియాతో పాటు వారి కుటుంబంలో ఒకరికి ఉద్యోగం కల్పించాలి.

టీఆర్పీ జిల్లా అధ్యక్షులు వైద్యం వెంకటేశ్వర్లు డిమాండ్.



నల్లగొండ ఉమ్మడి జిల్లా ప్రతినిధి . లోకల్ గైడ్ : బహుజనుల రాజకీయ సామాజిక రాజ్యాంగబద్ధమైన హక్కులపై ప్రజలకు అవగాహన కల్పిస్తూ వారి హక్కుల సాధన కోసం ప్రజలను చైతన్యపరిచే లక్ష్యంతో రాష్ట్రవ్యాప్తంగా 14,500 కి. మీ. పాదయాత్ర చేస్తున్న తెలంగాణ రాజ్యాధికార పార్టీ అధ్యక్షుడు ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్న కారుకు అనాజిపురం వద్ద జరిగిన ప్రమాదంలో కుట్ర కోణం ఉందనే అనుమానం వ్యక్తం చేస్తూ తెలంగాణ రాజ్యాధికార పార్టీ, బీసీ సంఘాల ఆధ్వర్యంలో సంయుక్తంగా జిల్లా కేంద్రంలోని మహాత్మ జ్యోతిబాపూలే విగ్రహం వద్ద పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు.ఈ సందర్భంగా టిఆర్పి జిల్లా అధ్యక్షుడు వైద్య వెంకటేశ్వర్లు, పలువురు బీసీ సంఘాల నాయకులు మాట్లాడుతూ ప్రమాద ఘటనపై నిష్పక్షపాతంగా ణ+ా స్థాయి అధికారితో సమగ్ర విచారణ జరిపించి నిజాలను నిగ్గు తేల్చాలని డిమాండ్ చేశారు. ఈ ఘటన కుట్ర కోణాన్ని నెగ్గు తేల్చి దోషులు ఏ స్థాయిలో ఉన్న వ్యక్తులు అయినా పక్షపాతం లేకుండా క్రిమినల్ కేసు నమోదు చేసి చట్టారీత్యా కఠినంగా శిక్షించాలని డిమాండ్ చేశారు. రాష్ట్రవ్యాప్తంగా పాదయాత్ర పూర్తయ్యే వరకు పోలీస్ శాఖ వారిచే తగిన భద్రత కల్పించి భవిష్యత్తులో ఇలాంటి ఘటనలు జరగకుండా చూడాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు ఇక మీదట మల్లన్న పై ఈగవాలినా బహుజనుల ఆగ్రహానికి గురికాక తప్పదన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం జోక్యం చేసుకొని ఈ ఘటన వివరాలను పరిశీలించి మల్లన్నకు జెడ్ ప్లస్ కేటగిరి భద్రత కల్పించాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా ప్రమాదంలో అమాయక భార్యాభర్తలు గాయపడి చికిత్స పొందుతూ మహిళ మరణించడం దురదృష్టకరమైన వార్త అని అన్నారు. గాయపడి మృతి చెందిన మహిళా కుటుంబానికి తక్షణమే 1 కోటి రూపాయల ఎక్స్గ్రేషియా చెల్లించి వారి కుటుంబంలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో బీసీ యువజన సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి కట్టెకోలు దీపేందర్, టీఆర్పీ పట్టణ అధ్యక్షులు చిలకరాజు సతీష్ కుమార్, టీఆర్పీ నాయకులు కొమ్మనపల్లి ముత్తయ్య, జెర్రిపోతుల రమేష్ గౌడ్, బీసీ సంఘాల నాయకులు వెంకట నరసయ్య ఇంద్రయ్య గారు చిలకరా చెన్నయ్య, పుట్ట వెంకన్న, బక్కతట్ల వెంకన్న, కర్నాటి యాదగిరి, కల్లూరి సత్యనారాయణ గౌడ్, జనిగా లింగస్వామి యాదవ్, మల్లె బోయిన సతీష్ యాదవ్, దామనూరి శీను, జంజిరాల శేఖర్, ఊళ్లేందుల అంజయ్య, పగిళ్ల వెంకన్న, చర్లపల్లి మల్లేష్,గడ్డం మారయ్య తదితరులు పాల్గొన్నారు.

ప్రజా పంపిణీ వ్యవస్థ పూర్తి పారదర్శకంగా చేపట్టాలి...

జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్

చౌక ధరల దుకాణాలను ఆకస్మిక తనిఖీలు చేసిన పౌరసరఫరాల అధికారి



ఖమ్మం, నవంబర్ – 14: లోకల్ గైడ్: జిల్లాలో ప్రజా పంపిణీ వ్యవస్థను పూర్తి పారదర్శకంగా అమలు చేయాలని జిల్లా పౌరసరఫరాల అధికారి చందన్ కుమార్ అన్నారు. శనివారం పెనుబల్లి మండల కేంద్రంలోని పెనుబల్లి-1 జీసీసీ చౌక ధరల దుకాణం షాప్ నెంబర్ 2231016 ను పౌర సరఫరాల శాఖ అధికారులు ఆకస్మిక తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా పౌరసరఫరాల అధికారి మాట్లాడుతూ, తనిఖీల్లో భాగంగా రికార్డుల ప్రకారం ఉండాల్సిన నిల్వలతో పోలిస్తే, దుకాణంలో ఏకంగా 67.42 క్వింటాళ్ల స్టాకు తక్కువగా ఉన్నట్లు అధికారులు గుర్తించారన్నారు. తక్షణ చర్యగా దుకాణంలో మిగిలి ఉన్న 3.00 క్వింటాళ్ల నిల్వను స్వాధీనం చేసుకుని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా సమీప రేషన్ డీలర్‌కు అప్పగించామన్నారు. సదరు చౌక ధరల దుకాణ డీలర్‌పై శాఖాపరమైన చర్యలు తీసుకోవాలని సంబంధిత జీసీసీ మేనేజర్‌కు సిఫారసు చేయడంతో పాటు, నిత్యావసర వస్తువుల చట్టం, 1955 లోని సెక్షన్ 6-ఏ కింద కేసు నమోదు చేసినట్లు జిల్లా పౌర సరఫరాల అధికారి తెలిపారు. ప్రజా పంపిణీ వ్యవస్థలో అక్రమాలకు పాల్పడే డీలర్లపై ఎటువంటి ఉపేక్ష లేకుండా కఠిన చర్యలు తీసుకుంటామని, అర్హులైన లబ్ధిదారులకు కేటాయించిన సరుకులు పూర్తిస్థాయిలో అందేలా జిల్లావ్యాప్తంగా తనిఖీలు నిరంతరం కొనసాగుతాయని ఆయన స్పష్టం చేశారు. పౌర సరఫరాల శాఖ కమిషనర్ కార్యాలయం, హైదరాబాద్ వారి ఆదేశాల మేరకు ఖమ్మం జిల్లాలోని రేషన్ డీలర్లందరికీ, రేషన్ కార్డుదారులకు ఇ-కేవైసీ (వ-ఖ్జ) ప్రక్రియ, మరణించిన యూనిట్ల తొలగింపుపై అత్యంత ప్రాధాన్యతతో కూడిన సూచనలు జారీ చేశారన్నారు. ప్రస్తుతం ఖమ్మం జిల్లాలో మొత్తం 13,37,262 రేషన్ యూనిట్లు ఉండగా, ఇప్పటివరకు 84.27% యూనిట్లకు మాత్రమే ఇ-కేవైసీ ప్రక్రియ పూర్తయినట్లు, రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులందరూ ఇంకనూ ఇ-కేవైసీ చేయించుకోని యెడల, వెంటనే తమ సమీప రేషన్ దుకాణానికి వెళ్లి ఈ ప్రక్రియను పూర్తి చేయించుకోవాలని కార్డుదారులకు సూచించారు. అలాగే రేషన్ డీలర్లు తమ పరిధిలోని ఇ-కేవైసీ పెండింగ్‌లో ఉన్న కార్డుదారులను ప్రత్యేకంగా గుర్తించి, వారికి సమాచారం అందించి త్వరితగతిన పూర్తి చేయించాలని ఆదేశించారు. దీనితో పాటు రేషన్ కార్డులో నమోదై ఉన్న కుటుంబ సభ్యులు ఎవరైనా మరణించినట్లయితే, అట్టి మరణించిన యూనిట్లను వెంటనే రేషన్ కార్డుల నుండి తొలగించవలసిందిగా తెలిపారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ ఫలాలు సక్రమంగా చేరేలా ఈ నెలాఖరులోపు ఈ ప్రక్రియలన్నీ పూర్తి చేయడానికి రేషన్ కార్డుదారులందరూ సహకరించాలని జిల్లా పౌరసరఫరాల అధికారి విజ్ఞప్తి చేశారు.

తొర్రామిడిలో పశువుల దొంగల బీభత్సం.

- వరుస చోరీలతో రైతుల్లో ఆందోళన..
రాత్రివేళల్లో పోలీసుల నిఘా పెంచాలని డిమాండ్.

లోకల్ గైడ్/బంట్వారం: మండలంలోని తొర్రామిడి గ్రామంలో వరుసగా జరుగుతున్న పశువుల చోరీలు రైతులను ఆందోళనకు గురిచేస్తున్నాయి. ఈ నెల 12న తెల్లవారుజామున సుమారు 2 గంటల సమయంలో లలితకుమార్ పాస్టర్‌కు చెందిన ఎద్దును గుర్తుతెలియని వ్యక్తులు పొలం వద్ద నుంచి అపహరించారు. గతంలోనూ గ్రామంలో ఆవులు, ఇతర పశువుల చోరీలు జరిగినట్లు స్థానికులు చెబుతున్నారు. బంట్వారం మండలంలోని పలు గ్రామాల్లో తరచూ పశువుల చోరీలు జరుగుతుండటంతో రైతులు తీవ్ర ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. రెండు మూడు నెలలకు ఒకసారి ఇలాంటి ఘటనలు చోటుచేసుకుంటున్నా, చోరీలకు పాల్పడుతున్న వారిని గుర్తించి పట్టుకోవడంలో పోలీసులు ఆశించిన స్థాయిలో చర్యలు తీసుకోవడం లేదనే విమర్శలు వినిపిస్తున్నాయి. పశువులే జీవనాధారంగా బతుకుతున్న రైతులకు దొంగతనాల వల్ల ఆర్థికంగా నష్టం వాటిల్లుతోంది. ఇప్పటికైనా పోలీసులు ప్రత్యేక నిఘా ఏర్పాటు చేసి, రాత్రి వేళల్లో గస్తీ ముమ్మరం చేయడంతో పాటు పశువుల దొంగతనాలకు పాల్పడుతున్న ముఠాను గుర్తించి కఠిన చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

డిసెంబర్ 9 నాటికి వెలుగుమట్ల ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తి కావాలి... రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత, జౌళి శాఖల మంత్రి తుమ్మల నాగేశ్వరరావు

ముఖ్యమంత్రి చేతులమీదుగా కాలనీ ప్రారంభోత్సవం

మౌళిక వసతుల పనులన్నీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలని ఆదేశం

లబ్ధిదారులకు బిల్లుల చెల్లింపులో జాప్యం ఉండకూడదని స్పష్టీకరణ

వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీని ఒక మోడల్ కాలనీగా తీర్చిదిద్దాలి

వెలుగుమట్లలో నిర్మిస్తున్న ఇందిరమ్మ ఇళ్ల కాలనీలో నిర్మాణ పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించిన మంత్రి



ఖమ్మం, నవంబర్ – 14: లోకల్ గైడ్: ఖమ్మం నగరపాలక సంస్థ పరిధిలోని 15 వ డివిజన్ వెలుగుమట్ల లో నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇళ్ల పురోగతిని రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, సహకార, చేనేత జౌళి శాఖల మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు శనివారం క్షేత్రస్థాయిలో పరిశీలించారు. కాలనీలో జరుగుతున్న ఇళ్ల నిర్మాణాలు, మౌళిక వసతుల కల్పన పనుల పురోగతిని పరిశీలించి, అధికారులకు దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, వచ్చే డిసెంబర్ 9వ తేదీన ముఖ్యమంత్రివర్యుల చేతులమీదుగా వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ ప్రారంభోత్సవం జరగనున్న నేపథ్యంలో, అప్పటికల్లా కాలనీలోని ఇళ్ల నిర్మాణాలన్నీ పూర్తిస్థాయిలో సిద్ధం కావాలని అధికారులను ఆదేశించారు. ఏ ఒక్క పని కూడా మిగిలి ఉండకూడదని, నాణ్యత విషయంలో ఎక్కడా రాజీ పడకుండా పనులను వేగవంతం చేయాలని స్పష్టం చేశారు. కాలనీలో అంతర్గత రోడ్లు, డ్రైనేజీ వ్యవస్థ, బస్తీ దవాఖాన, అంగన్వాడీ కేంద్రం, ప్రభుత్వ పాఠశాల నిర్మాణ పనులన్నింటినీ యుద్ధప్రాతిపదికన పూర్తి చేయాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల కాలనీ చుట్టూ ప్రహారీ గోడ నిర్మాణాన్ని త్వరితగతిన పూర్తి చేయాలని తెలిపారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులకు ఇబ్బందులు కలగకుండా, వారికి రావాల్సిన బిల్లులన్నింటినీ ఎప్పటికప్పుడు పూర్తిస్థాయిలో చెల్లించేలా చర్యలు తీసుకోవాలని మంత్రి తెలిపారు. అన్ని హంగులు, ఆహ్లాదకరమైన వాతావరణంతో వెలుగుమట్ల ఇందిరమ్మ కాలనీ రాష్ట్రంలోనే ఒక ఆదర్శవంతమైన మోడల్ కాలనీగా రూపుదిద్దుకోవాలని మంత్రి అన్నారు. ?పనుల పురోగతిని నిరంతరం పర్యవేక్షిస్తూ, నిర్దేశిత గడువులోగా పనులన్నీ పూర్తయ్యేలా వివిధ శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఖమ్మం మార్కెట్ కమిటీ చైర్మన్ హన్మంతరావు, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మహ్మద్ ఖాదర్ బాబా, హౌజింగ్ పీడీ భూక్యా శ్రీనివాస్, అధికారులు, ప్రజాప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

నార్సింగి సర్కిల్‌లో 10 రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమం

నవంబర్ 13 నుంచి 24 వరకు రోజుకో ప్రత్యేక కార్యక్రమం.. పారిశుధ్యంపై ప్రత్యేక దృష్టి

డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి

గండిపేట్, నవంబర్ 14 (లోకల్ గైడ్): సైబరాబాద్ మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలో పారిశుధ్యం, పరిశుభ్రత, ప్రజారోగ్యాన్ని మెరుగుపరిచే లక్ష్యంతో నార్సింగి సర్కిల్--45 పరిధిలో పది రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు డిప్యూటీ కమిషనర్ జి. లక్ష్మారెడ్డి తెలిపారు. నవంబర్ 13 నుంచి 24వ తేదీ వరకు వివిధ ప్రాంతాల్లో రోజువారీ ప్రణాళిక ప్రకారం ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపడుతున్నట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరిసరాల పరిశుభ్రతకు ప్రాధాన్యతనిస్తూ అధికారులు సమన్వయంతో, ప్రణాళికాబద్ధంగా పనిచేయాలని సూచించారు. ప్రజలకు మెరుగైన పారిశుధ్య సేవలు అందించడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో చెత్త పేరుకుపోకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. రోజుకో ప్రత్యేక కార్యక్రమం(ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమంలో భాగంగా మొదటి రోజు పేరుకుపోయిన చెత్త కుప్పలు, జీ.వి.పీలు, ఖాళీ స్థలాలను శుభ్రం చేయడంతో పాటు బహిరంగ ప్రదేశాల్లో నిరుపయోగంగా వదిలేసిన వాహనాలను గుర్తించి యజమానులకు మూడు రోజుల గడువుతో నోటీసులు జారీ చేయనున్నారు. రెండో రోజు పారిశుధ్య సేవలు సక్రమంగా అందని ప్రాంతాలు, కొత్త కాలనీలు, విస్తరించిన లేఅవుట్లలో ఇంటింటి చెత్త సేకరణపై దృష్టి సారిస్తారు. మూడో రోజు రోడ్లు, ఫుట్‌పాత్‌లు, ఖాళీ స్థలాల్లో అక్రమంగా పారవేసిన నిర్మాణ, కూల్చివేత వ్యర్థాలను తొలగించి బాధ్యులపై నిబంధనల ప్రకారం చర్యలు తీసుకుంటారు. నాలుగో రోజు 'పోస్టర్లు లేని పరిశుభ్రమైన సైబరాబాద్' కార్యక్రమంలో భాగంగా ప్రభుత్వ ఆస్తులు, విద్యుత్ స్తంభాలు, గోడలపై ఉన్న అనధికార పోస్టర్లు, ప్రకటనలను తొలగిస్తారు. ఐదో రోజు ప్రధాన రహదారులు, ఫుట్‌పాత్‌లు, కూడళ్లు, బస్‌స్టాప్‌ల వద్ద ప్రత్యేక శుభ్రత కార్యక్రమాలు చేపడతారు. ఆరో రోజు రోడ్డు డివైడర్లు, పార్కులు, వాకింగ్ మార్గాలను శుభ్రం చేసి గ్రీన్ వేస్ట్‌ను తొలగిస్తారు. ఏడో రోజు ప్రభుత్వ కార్యాలయాలు, క్రీడా సముదాయాలు, ఆటస్థలాలు, కమ్యూనిటీ హాళ్ల పరిసరాలను పరిశుభ్రం చేస్తారు. ఎనిమిదో రోజు ఫ్లైఓవర్లు, వంతెనలు, అండర్‌పాస్‌లు, విద్యుత్ ట్రాన్స్‌ఫార్మర్ల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు నిర్వహిస్తారు. తొమ్మిదో రోజు చెరువులు, నీటి వనరులు, బేబీ పాండ్లలో పేరుకుపోయిన చెత్త, వ్యర్థాలు, పిచ్చి మొక్కలను తొలగిస్తారు. పదో రోజు మార్కెట్లు, వాణిజ్య వీధులు, షాపింగ్ కాంప్లెక్స్‌లు, వ్యాపార సంస్థల పరిసరాలను శుభ్రం చేయడంతో పాటు 'నో బిన్--నో ట్రేడ్' కార్యక్రమాన్ని అమలు చేస్తారు. వ్యాపారులు తడి, పొడి చెత్తను వేర్వేరుగా సేకరించేలా అవగాహన కల్పిస్తారు. అధికారుల పర్యవేక్షణలో పనులు పది రోజుల ప్రత్యేక పారిశుధ్య కార్యక్రమాన్ని డిప్యూటీ కమిషనర్లు వ్యక్తిగతంగా పర్యవేక్షించాలని ఆదేశాలు జారీ చేసినట్లు తెలిపారు. ప్రతిరోజూ చేపట్టిన పనులకు సంబంధించిన ఫొటోలు, పూర్తి వివరాలతో నివేదికలు సిద్ధం చేయాలని, నిర్ణీత గడువులోగా అన్ని కార్యక్రమాలను పూర్తి చేయాలని అధికారులకు సూచించారు.

పాఠశాలలో బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తించిన వ్యక్తిపై పోక్సో కేసు నమోదు

నిందితుడు పాఠశాలలో కుక్ గా విధులు

నిందితుడిని అరెస్ట్ చేసి రిమాండ్‌కు తరలింపు

రూరల్ సీఐ రహీం పాషా



ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్ 14 : పాఠశాలలో మైనర్ బాలికల పట్ల అసభ్యకరంగా ప్రవర్తిస్తూ, లైంగిక వేధింపులకు పాల్పడిన వ్యక్తిపై ఆదిలాబాద్ రూరల్ పోలీస్ స్టేషన్‌లో పోక్సో చట్టం కింద కేసు నమోదు చేసి అరెస్ట్ చేయడం జ

RNI NO. APBIL/2013/50718 LOCAL GUIDE Bi-Lingual Daily Published From Rangareddy
లోకల్ గైడ్ ద్విభాషా దినపత్రిక
ఎడిటర్: చుంచుపల్లి రెండెళ్లి

ఐదుగురు పేకాటరాయుళ్లు అరెస్ట్

రూ.47,000 నగదు, 6 మొబైల్ ఫోన్లు, 52 ప్లేయింగ్ కార్డులు స్వాధీనం

జైనథ్ సీఐ జి శ్రావణ్

ఆదిలాబాద్ లోకల్ గైడ్ నవంబర్14 : బేల పోలీస్ స్టేషన్ పరిధిలోని బేల గ్రామం పుసం కాంప్లెక్స్ సమీపంలో బహిరంగ ప్రదేశంలో డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతున్న ఐదుగురు పేకాటరాయుళ్లను పోలీసులు అరెస్ట్ చేశారు. 14.11.2026 తేదీన మధ్యాహ్నం 3:45 గంటల సమయంలో పోలీసు సిబ్బంది తనిఖీలు నిర్వహిస్తుండగా పుసం కాంప్లెక్స్ సమీపంలో ఐదుగురు వ్యక్తులు డబ్బులు పందెంగా పెట్టి పేకాట ఆడుతుండగా పోలీసులను గమనించి పారిపోవడానికి ప్రయత్నించారు. వెంటనే అప్రమత్తమైన పోలీసులు వారిని పట్టుకొని అదుపులోకి తీసుకున్నారు.అరెస్టు అయిన నిందితుల వివరాలు: 1. డార్నే మనీష్ 2. అగార్కర్ అజయ్ 3. షేక్ అహ్మద్ 4. ధాక్రే మనీష్ కుమార్ 5. సౌరబ్ సంజయ్ జిద్దేవర్ వారి వద్ద నుండి రూ.47,000 నగదు, 6 మొబైల్ ఫోన్లు, పేకాట ముక్కలు స్వాధీనం చేసుకొని కేసు నమోదు చేయడం జరిగింది. బహిరంగ ప్రదేశాల్లో పేకాట, జూదం వంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడితే చట్టపరమైన చర్యలు తప్పవని తెలిపారు. బేల ఎస్ఐ వై మధుకృష్ణ పాల్గొన్నారు.

ఘనంగా ఖమ్మం జోన్ స్థాయి నారాయణ ప్రీమియర్ లీగ్ క్రీడా పోటీలు

క్రీడలతో ఆరోగ్యం, క్రమశిక్షణ, సమిష్టి తత్వం





ఖమ్మం ఏ.జి.ఏం రాంకీ ఖమ్మం : లోకల్ గైడ్ : నేడు ఖమ్మంలోని సర్దార్ వల్లభభాయ్ స్టేడియంలో నిర్వహించిన నారాయణ ప్రీమియర్ లీగ్ ఖమ్మం జోన్ స్థాయి క్రీడా పోటీల్లో నారాయణ స్కూల్స్ సత్తుపల్లి , ఖమ్మం , పాల్వంచ బ్రాంచ్‌ల విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొని తమ ప్రతిభను చాటుకున్నారు . ఈ పోటీల్లో విద్యార్థులు విశేష ప్రతిభ కనబరిచి పలు బహుమతులు సాధించడం విశేషం . ఈ క్రీడా వేడుకలు వివిధ బ్రాంచ్‌ల విద్యార్థుల మార్చ్‌ఫాస్ట్, అతిథుల జ్యోతి ప్రజ్వలన కార్యక్రమాలతో ఘనంగా ప్రారంభమయ్యాయి . ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఖమ్మం ఏ.జి.ఏం రాంకీ , విశిష్ట అతిథులుగా హెచ్ ఆర్ సతీష్ , శ్రీకాంత్ , ఆర్ఐ క్రాంతి హాజరయ్యారు . ఈ సందర్భంగా ముఖ్య అతిథి రాంకీ మాట్లాడుతూ, విద్యార్థులు చదువుతో పాటు క్రీడల్లో కూడా చురుకుగా పాల్గొనాలని సూచించారు . క్రీడలు శారీరక దృఢత్వంతో పాటు క్రమశిక్షణ , సమయపాలన, జట్టుగా పనిచేసే నైపుణ్యం , గెలుపోటములను సమానంగా స్వీకరించే మనస్తత్వాన్ని పెంపొందిస్తాయని తెలిపారు . ప్రతి విద్యార్థి క్రీడా స్ఫూర్తితో ముందుకు సాగి జీవితంలో ఉన్నత శిఖరాలను అధిరోహించాలని ఆకాంక్షించారు . ఈ పోటీలలో కబడ్డీ, ఖో-ఖో, 100 మీటర్ల పరుగు పందెం, క్యారమ్స్, చెస్ తదితర క్రీడలను జూనియర్, సీనియర్ విభాగాల్లో నిర్వహించారు . వివిధ క్రీడా పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు అతిథుల చేతుల మీదుగా బహుమతులు , ప్రశంసా పత్రాలు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఖమ్మం ప్రిన్సిపాల్ నవీన్ కుమార్ , పాల్వంచ బ్రాంచ్ ప్రిన్సిపాల్ పి. నరసింహారావు , సత్తుపల్లి ప్రిన్సిపాల్ రామ్మూర్తి , ఖమ్మం జోన్ కోఆర్డినేటర్లు ప్రవీణ్ , వినోదలక్ష్మి , నీలిమ పాల్గొన్నారు . వివిధ బ్రాంచ్‌ల విద్యార్థులు , తల్లిదండ్రులు ఉత్సాహంగా పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు . విద్యార్థులు సాధించిన విజయాలు నారాయణ పాఠశాలలకు గర్వకారణమని అతిథులు అభినందించారు. విద్యార్థులను క్రీడల్లో ప్రోత్సహిస్తున్న తల్లిదండ్రులు , పిఈటీ , ఉపాధ్యాయులను ప్రత్యేకంగా అభినందిస్తూ, భవిష్యత్తులో మరిన్ని విజయాలు సాధించాలని ఆకాంక్షించారు .

రాహుల్ గాంధీ చేపట్టిన భారత్ సమ్మిట్ లో పాల్గొన్న ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు



హనుమకొండ జిల్లా ప్రతినిధి, నవంబర్14(లోకల్ గైడ్ న్యూస్) : భారత జాతీయ కాంగ్రెస్ అగ్రనేత, లోక్‌సభ ప్రతిపక్ష నాయకులు రాహుల్ గాంధీ హైదరాబాద్ లో చేపట్టిన భారత్ సమ్మిట్ కార్యక్రమంలో వర్ధన్నపేట నియోజకవర్గ ఎమ్మెల్యే, కేఆర్ నాగరాజు పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేశంలో ప్రజాస్వామ్య పరిరక్షణ, రాజ్యాంగ విలువల కాపాడటం, సామాజిక న్యాయం, సమానత్వం, ప్రజా సమస్యల పరిష్కారం వంటి కీలక అంశాలపై నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొని నాయకులతో కలిసి చర్చించారు. దేశాభివృద్ధి, ప్రజాస్వామ్య పరిరక్షణ, ప్రజల హక్కుల సాధన కోసం కాంగ్రెస్ పార్టీ అగ్రనాయకత్వం చేపడుతున్న కార్యక్రమాలకు ప్రతి ఒక్కరూ అండగా నిలవాలని ఈ సందర్భంగా పేర్కొన్నారు. రాహుల్ గాంధీ నాయకత్వంలో దేశంలో ప్రజాస్వామ్య విలువలను మరింత బలోపేతం చేసేందుకు కాంగ్రెస్ పార్టీ నిరంతరం కృషి చేస్తుందని ఎమ్మెల్యే కేఆర్ నాగరాజు తెలిపారు. వారి వెంట రాజ్యసభ సభ్యులు వేం నరేందర్ రెడ్డి , ఎంపీ బలరాం నాయక్, వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ అభ్యర్థి రాంరెడ్డి వెంకటరెడ్డి రెడ్డి , హన్మకొండ జిల్లా జెబిఎం చైర్మెన్ జన్నపురెడ్డి రుగ్వేద్ రెడ్డి , రాష్ట్ర కాంగ్రెస్ పార్టీ నాయకులు,తదితరులు పాల్గొన్నారు.

పరిగి బాలుర గురుకుల కళాశాలలో ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు.

ఆకట్టుకున్న పలు సంస్కృతిక నాటక ప్రదర్శనలు.





లోకల్ గైడ్, పరిగి : పరిగి పట్టణ కేంద్రంలోని బాలుర గురుకుల కళాశాలలో భారత తొలి ప్రధానమంత్రి, స్వాతంత్ర్య సమరయోధుడు పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ జయంతి వేడుకలను శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా పాఠశాల ఆవరణలో నెహ్రూ చిత్రపటానికి ప్రిన్సిపాల్ థామస్ రెడ్డి, ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ కమిటీ పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు.అనంతరం బాలల దినోత్సవాన్ని పురస్కరించుకొని విద్యార్థులు ఎంతో ఉత్సాహంగా వేడుకల్లో పాల్గొన్నారు. విద్యార్థులు వివిధ రకాల వేషధారణలతో అలరించారు. చిన్నారులు రంగురంగుల దుస్తులు ధరించి తమ ప్రతిభను చాటుకున్నారు. ఈ సందర్భంగా నిర్వహించిన సాంస్కృతిక కార్యక్రమాలు, నృత్య ప్రదర్శనలు, వివిధ వినోద కార్యక్రమాలైన రైతు ల కష్టాల జరుగుతున్న విధానం, ఆదివాసీల సంప్రదాయ నృత్యం,నీరక్ష రాస్యుని ఇబ్బంది, అలాగే ఉపాధ్యాయుడు విజయ్,ఉపాధ్యాయ బృందం నిర్వహించిన వివిధ నాటక ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. విద్యార్థుల ఉత్సాహం,వారి ప్రతిభతో పాఠశాల ప్రాంగణం సందడిగా మారింది.ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ థామస్ రెడ్డి మాట్లాడుతూ పిల్లలంటే జవహర్‌లాల్ నెహ్రూకు ఎంతో ప్రేమాభిమానాలు ఉండేవని, అందుకే ఆయన జన్మదినాన్ని బాలల దినోత్సవంగా జరుపుకుంటున్నామని తెలిపారు. నేటి బాలలే రేపటి భావి భారత పౌరులని, విద్యార్థులు చిన్ననాటి నుంచే క్రమశిక్షణ, పట్టుదల, సేవాభావం అలవర్చుకొని ఉన్నత లక్ష్యాలను సాధించాలని సూచించారు. చదువుతో పాటు క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాల్లోనూ చురుకుగా పాల్గొనాలని ఆకాంక్షించారు. విద్యార్థుల్లో దాగి ఉన్న సృజనాత్మకతను వెలికితీయడంతో పాటు వారిలో ఆత్మవిశ్వాసం, నాయకత్వ లక్షణాలను పెంపొందించేందుకు ఇలాంటి వేడుకలు ఎంతగానో దోహదపడతాయని పేర్కొన్నారు.అనంతరం విద్యార్థుల ప్రదర్శనలను అభినందించి, బాలల దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్యార్థులు, ఉపాధ్యాయులు ఉత్సాహంగా పాల్గొనడంతో వేడుకలు ఆనందోత్సాహాల మధ్య ఘనంగా ముగిశాయి. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ థామస్ రెడ్డి, కృష్ణ కుమార్, పెంటయ్య, రామస్వామి, పరిమళ,సుధ ఉపాధ్యాయ బృందం, పేరెంట్స్ కమిటీ విద్యార్థినీ, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

రేపు కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టుల ధర్నా

జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని డిమాండ్

ధర్నా కార్యక్రమానికి జర్నలిస్టులు

పెద్ద ఎత్తున తరలి రండి

టి యు డబ్ల్యూ జే టీజేఎఫ్ అధ్యక్ష కార్యదర్శులు

ఆకుతోట ఆదినారాయణ చిర్రా రవి పిలుపు



ఖమ్మం నవంబర్ 14: లోకల్ గైడ్ బ్యూరో : జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వడంలో ప్రభుత్వం తీవ్ర జాప్యం చేస్తుందని, ఎన్నికలలో ఇచ్చిన జర్నలిస్టుల స్థలాల హామీని అమలు చేయాలని తెలంగాణ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ (టీజేఎఫ్) ఖమ్మం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు ఆకుతోట ఆదినారాయణ, చిర్రా రవి డిమాండ్ చేశారు. ఖమ్మంలో శనివారం టి యు డబ్ల్యూ జే (టీజేఎఫ్) జిల్లా కమిటీ సమావేశం ఆకుతోట ఆదినారాయణ అధ్యక్షతన జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. జర్నలిస్టులు అనేక సంవత్సరాలుగా ఇళ్ల స్థలాల కోసం ఎదురుచూస్తున్నారని, ప్రభుత్వాలు ఎన్ని మారిన కూడా జర్నలిస్టుల సమస్యలు మాత్రం పరిష్కారానికి నోచుకోవడం లేదని, ఇందిరమ్మ రాజ్యంలో జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు వస్తాయని ఎదురుచూస్తున్నారని, వారి ఆశలను నెరవేర్చేందుకు రేవంత్ రెడ్డి ప్రభుత్వం తక్షణమే జర్నలిస్టులకు ఇళ్ల స్థలాలు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు. ప్రధానంగా ఇళ్ల స్థలాల సమస్య పరిష్కారం కోసం ఈనెల 16న సోమవారం ఉదయం 10 గంటలకు ఖమ్మం కలెక్టరేట్ ఎదుట జర్నలిస్టులతో పెద్ద ఎత్తున ధర్నా కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. జిల్లా నలుమూలల నుంచి జర్నలిస్టులు, వివిధ పార్టీల నేతలు, ప్రజా సంఘాలు, విద్యార్థి, మహిళా సంఘాలు ఈ కార్యక్రమంలో పాల్గొని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో యూనియన్ జాతీయ కౌన్సిల్ సభ్యులు వెన్నబోయిన సాంబశివరావు, జిల్లా ఉపాధ్యక్షులు బొల్లం శ్రీనివాస్, మందుల ఉపేందర్, ప్రశాంత్ రెడ్డి, ఎలక్ట్రానిక్ మీడియా జిల్లా ప్రధాన కార్యదర్శి శెట్టి రజినీకాంత్, ఖమ్మం నగర ప్రధాన కార్యదర్శి అమరవరపు కోటేశ్వరరావు, ఎలక్ట్రానిక్ మీడియా నగర అధ్యక్ష కార్యదర్శులు యలమందల జగదీష్, కరీష అశోక్, ఖమ్మం ప్రెస్ క్లబ్ అధ్యక్షులు గుద్దేటి రమేష్ బాబు, కోశాధికారి బిక్కీ గోపి, ఉపాధ్యక్షులు మూల జీవన్ రెడ్డి , సీనియర్ జర్నలిస్టులు ఉత్కంఠం శ్రీను, కళ్యాణ్, మోహన్, సాయి, తిరుపతిరావు, యాదగిరి, ఇసంపల్లి వెంకటేశ్వర్లు, ఎన్టీవీ సాయి,నాగ శేఖర్, పెంటి వెంకటేశ్వర్లు, నరసింహారావు, కూరపాటి నరేష్ తదితరులు పాల్గొన్నారు.

బాలల సమగ్ర అభివృద్ధికి తెలంగాణ ప్రభుత్వం పెద్దపీట

ఘనంగా బాలల దినోత్సవ వేడుకలు


-- 2026

బాల్య వివాహాల నిర్మూలనకు ప్రతి ఒక్కరూ కృషి


చేయాలి: మంత్రి సీతక్క

ఏఐ ఆధారిత ఎత్తు, బరువు కొలతల విధానం, బాల్య

వివాహాల నిర్మూలన ప్రచార పోస్టర్ ఆవిష్కరణ



కుత్బుల్లాపూర్ నవంబర్ 14 (లోకల్ గైడ్ ప్రతినిధి) : బాలల సమగ్ర అభివృద్ధి, పోషకాహారం, ఆరోగ్యం, విద్య, రక్షణకు తెలంగాణ ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యతనిస్తోందని రాష్ట్ర మహిళా, శిశు సంక్షేమ శాఖ మంత్రి డాక్టర్ ధనసరి అనసూయ సీతక్క అన్నారు. బాలల హక్కుల పరిరక్షణతో పాటు బాల్య వివాహాల నిర్మూలనకు సమాజంలోని ప్రతి ఒక్కరూ బాధ్యతగా ముందుకు రావాలని పిలుపునిచ్చారు.తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో నవంబర్ 14న బంజారాహిల్స్‌లోని బాబు జగ్జీవన్ రామ్ భవన్‌లో బాలల దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మంత్రి సీతక్కతో పాటు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్, వైద్య, ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ మంత్రి దామోదర రాజనర్సింహ ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. జ్యోతి ప్రజ్వలన చేసి వేడుకలను ప్రారంభించిన అనంతరం బాలల హక్కులు, విద్యాభివృద్ధికి విశేష కృషి చేసిన పండిట్ జవహర్‌లాల్ నెహ్రూ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు.ఈ సందర్భంగా మహిళా, శిశు, వికలాంగులు, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ప్రత్యేక కార్యదర్శి శ్రుతి ఓజా, ఐఏఎస్ ప్రారంభోపన్యాసం చేశారు. కార్యక్రమంలో భాగంగా ఆధునిక సాంకేతికతతో రూపొందించిన ఏఐ ఆధారిత ఎత్తు, బరువు కొలిచే విధానాన్ని, బాల్య వివాహాల నిర్మూలన ప్రచార పోస్టర్‌ను ముఖ్య అతిథులు ఆవిష్కరించారు. అనంతరం రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన స్పెషలైజ్డ్ అడాప్షన్ ఏజెన్సీలు (, చైల్డ్ హెల్ప్‌లైన్ హెల్ప్ డెస్క్‌లు, చిల్డ్రన్ హోమ్‌లను మంత్రులు వర్చువల్ విధానంలో ప్రారంభించారు. బాలల సంరక్షణ, దత్తత ప్రక్రియ, ఆపదలో ఉన్న చిన్నారులకు తక్షణ సహాయం అందించే వ్యవస్థలను మరింత బలోపేతం చేయడమే ఈ కార్యక్రమాల లక్ష్యమని అధికారులు తెలిపారు.మంత్రి సీతక్క మాట్లాడుతూ.. పిల్లలకు మెరుగైన పోషకాహారం, నాణ్యమైన విద్య, వైద్య సదుపాయాలు, సురక్షిత వాతావరణం కల్పించేందుకు ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. బాలల భవిష్యత్తును దృష్టిలో పెట్టుకుని వారి హక్కులను కాపాడటం ప్రతి ఒక్కరి బాధ్యత అని పేర్కొన్నారు. బాల్య వివాహాల వల్ల చిన్నారుల ఆరోగ్యం, విద్య, భవిష్యత్తుపై తీవ్ర ప్రభావం పడుతుందని, వాటి నిర్మూలనకు ప్రభుత్వ శాఖలతో పాటు ప్రజలు కూడా భాగస్వాములు కావాలని కోరారు.ఈ సందర్భంగా చిన్నారులు ప్రదర్శించిన వివిధ సాంస్కృతిక కార్యక్రమాలు వేడుకలకు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. తమ ప్రతిభాపాటవాలతో చిన్నారులు అందరినీ ఆకట్టుకున్నారు.ఈ కార్యక్రమంలో మహిళా అభివృద్ధి, శిశు సంక్షేమ శాఖ డైరెక్టర్ సంగీత సత్యనారాయణ, ఐఏఎస్, రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ సభ్యులు వచన్ కుమార్, చందన, సరిత, అగర్వాల్, శాఖ జాయింట్ డైరెక్టర్లు మోతీ, అక్కేశ్వరరావు, అలువాల రాజేందర్ తదితరులు పాల్గొన్నారు. వీరితో పాటు జిల్లా సంక్షేమ అధికారులు, సీడీపీఓలు, డీసీపీయూ బృందాలు, సూపర్‌వైజర్లు, అంగన్‌వాడీ టీచర్లు, పెద్ద సంఖ్యలో చిన్నారులు ఉత్సాహంగా పాల్గొన్నారు. కార్యక్రమానికి దక్షిణామూర్తి వ్యాఖ్యాతగా వ్యవహరించారు.



ఇంటర్ బోర్డును విలీన నిర్ణయం వెంటనే ఉపసంహరించుకోవాలి...



మంచిర్యాల జిల్లా ప్రతినిధి (లోకల్ గైడ్) : ఇంటర్మీడియేట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేయాలన్న నిర్ణయాన్ని ప్రభుత్వం వెంటనే వెనక్కి తీసుకోవాలని తెలంగాణ రక్షణ సేన రాష్ట్ర అధికార ప్రతినిధి సిద్ధంశెట్టి సాజన్ డిమాండ్ చేశారు.శనివారం పార్టీ కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడారు.ప్రపంచం మొత్తం విద్యారంగంలో వినూత్న ఆవిష్కరణలతో ముందుకు సాగుతుంటే,తెలంగాణలో ప్రభుత్వం మాత్రం విద్యార్థుల భవిష్యత్తును ప్రశ్నార్థకం చేసే నిర్ణయాలు తీసుకుంటుందని పేర్కొన్నారు.ఇంటర్మీడియేట్ విద్యను తీసేసి సీనియర్ సెకండరీ విధానాన్ని అమలు చేయాలన్న ప్రతిపాదనను తెలంగాణ రక్షణ సేన తీవ్రంగా వ్యతిరేకిస్తుందని,6 దశాబ్దాలకు పైగా కొనసాగుతున్న ఇంటర్మీడియట్ విద్యా వ్యవస్థను మార్చాలంటే దానిపై విస్తృత స్థాయిలో చర్చ జరగాల్సిన అవసరముందన్నారు. విద్యార్థులు,తల్లిదండ్రులు,అధ్యాపకులు,విద్యావేత్తలు,కళాశాలల యాజమాన్యాలతో చర్చలు జరపకుండా ఏకపక్షంగా నిర్ణయం తీసుకుంటామంటే ఇలా అని ఆయన ప్రశ్నించారు.ప్రభుత్వ నిర్ణయం వేలాది జూనియర్ కళాశాలల భవిష్యత్తుతో పాటు లక్షలాది విద్యార్థుల విద్యా అవకాశాలను ప్రభావితం చేసేలా ఉందని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు.

40 శాతం డ్రాప్ అవుట్లపై స్పష్టత ఇవ్వాలి..

టెన్త్ తర్వాత 40శాతం డ్రాప్ అవుట్లు ఉన్నాయంటు ప్రభుత్వం చెబుతున్న దానిపై స్పష్టత ఇవ్వాలని డిమాండ్ చేశారు. ఏ ప్రతిపాదికన 40శాతం డ్రాప్ అవుట్లు ఉన్నాయని ప్రభుత్వం చెబుతోందని ఆయన ప్రశ్నించారు. 10వ తరగతి తర్వాత ఇంటర్మీడియట్‌లో చేరని ప్రతి విద్యార్థి చదువు మానేసినట్లేనా,పాలిటెక్నిక్,ఐటీఐ,డిప్లమా వంటి వృత్తి విద్యా కోర్సుల్లో చేరుతున్న విద్యార్థులను కూడా డ్రాప్‌అవుట్లుగా పరిగణిస్తున్నారా అని అన్నారు.ప్రభుత్వం ఏ విద్యా సంవత్సరం గణాంకాలను,ఏ లెక్కింపు విధానాన్ని ఆధారంగా తీసుకుందో శ్వేతపత్రం విడుదల చేయాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం ఉన్న స్కూళ్లలోనే అవసరమైన మౌలిక సదుపాయాలు లేవని,ఇలాంటి పరిస్థితుల్లో ఇంటర్మీడియేట్ ను కూడా విద్యాశాఖలో కలిపితే అందరికీ వసతులు కల్పించటం ఎలా సాధ్యమో చెప్పాలన్నారు.ఎంపీసీ,బైపీసీ,సిఈసి,ఎంఈసి వంటి విభిన్న కోర్సులకు అవసరమైన లెక్చరర్లు,ల్యాబ్,సౌకర్యాలు ఎలా కల్పిస్తారని,ప్రభుత్వం తీసుకుంటామని చెబుతున్న నిర్ణయం కారణంగా గ్రామీణ ప్రాంతాల్లో ఉండే విద్యార్థులకు నష్టం జరిగే ప్రమాదం ఉందన్నారు.ఇంటర్మీడియేట్ విద్యను పాఠశాల విద్యాశాఖలో విలీనం చేస్తే విద్యారంగం పూర్తిగా కార్పొరేట్ సంస్థల కబంధ హస్తాల్లోకి వెళ్తుందని ఆందోళన వ్యక్తం చేశారు.నారాయణ,శ్రీ చైతన్య లాంటి కార్పొరేట్ విద్యా సంస్థలు పాఠశాల విద్యలోను అడుగు పెట్టి మొత్తం విద్యా వ్యవస్థనే కబ్జా చేస్తాయన్నారు.గ్రామీణ ప్రాంతాలకు కూడా విస్తరించే ప్రమాదం ఉందన్నారు.ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయకుండా వ్యవస్థాగత మార్పులు చేస్తే దానివల్ల ప్రైవేట్,కార్పొరేట్ విద్యాసంస్థలకే ప్రయోజనం దక్కుతుందన్నారు.ప్రభుత్వం చెప్పే మార్పుల కారణంగా ఐఐటి,జెఈఈ,ఎన్ఈఈటి వంటి పోటీ పరీక్షలకు సిద్ధమయ్యే విద్యార్థులకు అవసరమైన ప్రత్యేక బోధనను ఎలా కొనసాగిస్తారో చెప్పాలన్నారు.రాష్ట్రంలో కరువు పరిస్థితులు నెలకొన్న నేపథ్యంలో తల్లితండ్రులు పిల్లల స్కూల్ ఫీజు కూడా కట్టలేని పరిస్థితుల్లో ఉన్నారని,ఈ పరిస్థితులను దృష్టిలో పెట్టుకొని ప్రైవేట్ లోను ఉచిత విద్యను అమలు చేయాలని,ఫీజు భారాన్ని ప్రభుత్వమే భరించాలని డిమాండ్ చేశారు.విద్యార్థుల ఫీజుల మొత్తాన్ని ప్రభుత్వమే భరించేలా ప్రత్యేక నిధులు కేటాయించాలని కోరారు.

చిన్నారులకు ప్రత్యేక ఆరోగ్య శిబిరం ప్రారంభం



గండిపేట్, నవంబర్ 14 (లోకల్ గైడ్): బాలల దినోత్సవాన్ని పురస్కరించుకుని నార్సింగి సర్కిల్ పరిధిలోని అల్కాపూర్ టౌన్‌షిప్‌లో శనివారం చిన్నారుల కోసం ప్రత్యేక ఆరోగ్య శిబిరాన్ని ప్రారంభించారు. అల్కాపూర్ టౌన్‌షిప్ రెసిడెన్షియల్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో శ్రీరామ్ క్లినిక్ ఈ శిబిరాన్ని నిర్వహిస్తోంది. ఈ సందర్భంగా అసోసియేషన్ అధ్యక్షుడు వంశీ మాట్లాడుతూ స్థానిక ప్రజల ఆరోగ్య ప్రయోజనాలను దృష్టిలో ఉంచుకుని ఏర్పాటు చేసిన ఈ ప్రత్యేక వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. ముఖ్యంగా చిన్నారుల ఆరోగ్యంపై తల్లిదండ్రులు ప్రత్యేక శ్రద్ధ చూపాలని పేర్కొన్నారు.ఈ శిబిరంలో చిన్నా రులకు ఉచిత వైద్య సంప్రదింపులు, ఉచిత వైద్య సేవలు అందించడంతో పాటు ల్యాబ్ పరీక్షలపై 50 శాతం, టీకాలపై 20 శాతం రాయితీ కల్పిస్తున్నట్లు వైద్యులు తెలిపారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ జనరల్ సెక్రటరీ శ్రీనివాస్ రెడ్డి, కార్యవర్గ సభ్యులు శర్మ, మహేంద్ర చారి, శ్రీనివాస్ రెడ్డి, ప్రదీప్ కుమార్ రెడ్డి, పవన్ కుమార్ నాయుడు, నాగార్జున, సభ్యులు రాజు, గోవర్ధన్ రెడ్డి, కిషోర్ తదితరులు పాల్గొన్నారు.

ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన పోలీస్ కమిషనర్



ఖమ్మం:వార్షిక తనిఖీలలో భాగంగా ఖమ్మం రూరల్ ఏసీపీ కార్యాలయాన్ని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ శనివారం తనిఖీ చేశారు. ఈ సందర్భంగా కార్యాలయంలోని వివిధ రికార్డులు, కేసుల వివరాలు, పెండింగ్ ఫైళ్లను క్షుణ్ణంగా పరిశీలించారు. రికార్డులను ఎప్పటికప్పుడు నవీకరించాలని, పెండింగ్ కేసుల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి సారించాలని అధికారులకు సూచించారు. ప్రజలకు మెరుగైన పోలీస్ సేవలు అందించేలా సమన్వయంతో పనిచేయాలని ఆదేశించారు. కార్యక్రమంలో రూరల్ ఏసీపీ తిరుపతిరెడ్డి, సిఐలు ముష్కరాజు, మురళి, సాగర్, సంజీవ్, డివిజన్ ఎస్సైలు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by CH.RAM REDDYPublished from CRR publications, D.No.1-144/1, Near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Ranga Reddy Dist.Telangana State and printed atGayatri Printers, near Apple Hospital Mothinagar, Balanagar Mandal, Rangareddy Dist,Telangana state.RNI NO:APBIL/2013/50718 Editor CH.RAM REDDYEMAIL: Localguide9999@gmail.com eb:www.localguidenews.com,contact:8977761499\\\